తెలంగాణ

తెలుగు జాతీయ దినపత్రిక

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం








సంపుటి :02, సంచిక : 311 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, మంగళవారం ఫిబ్రవరి 18, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur




☛ఎన్నికల కోడ్ అమల్లో లేని జిల్లాల్లో సత్వర చర్యలు☛అధికారులతో సమీక్షించిన సిఎం రేవంత్

## కొత్త రేషన్ కార్డుల జారీకి
# సిఎం ఆదేశం

**హైదరాబాద్,17(తెలుగు వెలుగు):** ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లోలేని జిల్లాలో వెంటనే కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలని అధికారులను సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. సోమవారం బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్లో పౌరసరఫరాల శాఖపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. రేషన్ కార్డులపై సన్న బియ్యం పంపిణీ, కొత్త కార్డుల జారీపై అధికారులతో చర్చించారు. అలాగే.. ప్రభుత్వం జారీ చేయనున్న కొత్త రేషన్ కార్డులకు సంబంధించి పలు డిజైన్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. అర్హులందరికి రేషన్ కార్డులు ఇవ్వాల్సిందేనని స్పష్టం చేశారు. అలాగే.. వచ్చే ఉగాది నుంచి రేషన్ కార్డులపై సన్న బియ్యం పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఒకసారి రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారు మళ్లీమళ్లీ దరఖాస్తు చేసుకోవద్దని.. ఈ మేరకు ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. జనవరి 26న కొత్త రేషన్ కార్డుల జారీ పక్రియను తెలంగాణ ప్రభుత్వం లాంఛనంగా ప్రారంభించిన విషయం

వివరాలు 2లో

# ఢిల్లీ పరిసరాల్లో స్వల్ప ప్రకంపనలు

●రిక్టర్ స్కేల్ పై భూకంపం తీవ్రత 4.0 గా నమోదు

●అప్రమత్తంగా ఉండాలని ప్రధాని మోడీ హెచ్చరిక



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి17(తెలుగు వెలుగు):** దేశ రాజధాని న్యూఢిల్లీతో పాటు పలు పరిసర ప్రాంతాల్లో సోమవారం భూకంపం సంభవించింది. తెల్లవారుజామున 5.30 గంటల ప్రాంతంలో ప్రకంపనలు చోటుచేసుకోవడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. తెల్లవారుజాము కొద్ది సెకన్ల పాటు భూమి కంపించింది. దీంతో భయాందోళనలకు గురైన ప్రజలు భయంతో రోడ్లపైకి పరుగులు తీశారు. రిక్టర్ స్కేల్ పై భూకంపం తీవ్రత 4.0 గా నమోదు అయింది. ఢిల్లీతోపాటు నోయిడా, గురుగాం ప్రాంతాల్లో భూప్రకంపనలు సంభవించాయి.దేశ రాజధాని ఢిల్లీలో స్వల్ప భూప్రంకపనలు వచ్చాయని నేషనల్ సెంటర్ ఫర్ సీస్మోలజీ

వివరాలు 2లో



## ఓ పెళ్లి మంటపంలో
# అరుదైన దృశ్యం

☛దండలు మార్చుకున్న కెసిఆర్ దంపతులు

**గజ్వేల్,17(తెలుగు వెలుగు):** గజ్వేల్‌లో అరుదైన దృశ్యం ఆవిష్కృతమైంది. ఓ పెళ్లికి హాజరైన కెసిఆర్ దంపతులకు అక్కడ అనుకోని ఘటన ఎదురయ్యింది. సోమవారం కెసిఆర్ బర్త్‌డే కావడంతో నిర్వాహకులు దండలు తెచ్చి ఇవ్వడంతో కెసిఆర్ దంపతులు పరస్పరం మార్చుకున్నారు. ఇకపోతే కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా ఎర్రవెల్లిలోని తన ఫామ్ హౌస్ కు అభిమానులు, పార్టీ కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డితో పాలు పలువురు కీలక

వివరాలు 2లో

# కారణజన్ముడు కేసీఆర్ కొడుకుగా పుట్టడం నా అదృష్టం : కేటీఆర్



**హైదరాబాద్,ఫిబ్రవరి17(తెలుగు వెలుగు):** కారణజ న్ముడు కేసీఆర్ కొడుకుగా పుట్టడం తన పూర్వ జన్మ సుకృతమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కేసీఆర్ కేవలం తనకు మాత్రమే కాదు యావత్ తెలంగాణ జాతికి హీరో అని పేర్కొన్నారు. ఉద్యమం కోసం నడుం బిగించిన నాడు మీడియా లేదు, మద్దతు లేద గుర్తుచేశారు. మీడియా, మనీ, మజిల్ పవర్ లేకుండా తెలంగాణను సాధించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని చెప్పారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా ఉద్యమాన్ని నడిపారు. చావు నోట్లో తలపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారన్నారు. కేసీఆర్ 71వ జన్మదినం సందర్భంగా హైదరాబాద్

వివరాలు 2లో



# కులగణన కొరివితో తలగోక్కున్న కాంగ్రెస్

● ముస్లింలను తొలగిస్తేనే బిజెపి ఆమోదిస్తుది

● కేంద్రమంత్రి బండి సంజయ్ స్పష్టీకరణ

**హైదరాబాద్,ఫిబ్రవరి17(తెలుగు వెలుగు):** కులగణనతో కాంగ్రెస్ కొరివితో తలగొక్కోంటోందని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. బీసీ జాబితాలో ముస్లింలను చేర్చి బిల్లు పంపతా మంటే ఆమోదించడానికి మేమేమైనా ఎడ్డోళ్లమా? అని ఆయన వ్యాఖ్యానించారు. ముస్లింలను బీసీ జాబితా నుండి తొలగించకుంటే కేంద్రం ఆమోదించే ప్రసక్తే లేదని, ముస్లింలను తొలగించి బీసీ జాబితా పంపితే

వివరాలు 2లో

## కుల సంఘాలకు
# హైకోర్టు షాక్

☛ఆయా భూముల్లో నిర్మాణాలకు బ్రేక్

☛మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన ధర్మాసనం





# కులగణన సర్వేను ఉపయోగించుకోండి

☛మరోమారు కోరిన మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్,ఫిబ్రవరి17(తెలుగు వెలుగు):** కుల గణన వివరాల నమోదుకు తెలంగాణ ప్రభు త్వం మరో అవకాశం ప్రజలకు ఇచ్చిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. సోమవారం ఆయన సోషల్ మీడియా ఖాతాలో పోస్టు చేశారు. కుల సర్వే లో పాల్గొనని వారు సమాచారం ఇవ్వని వారు ఈ అవకాశాన్ని ఉపయోగించు కోవాలని సూచించారు. తెలంగాణ జనాభా లెక్కల్లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చెప్పినట్టు ఎవరెంతో వారికంత న్యాయం జరగాలన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ అమలు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. 42 శాతం రిజర్వేషన్లకు రాజకీయ విద్య ఉద్యోగ అవకాశాల్లో చట్ట బద్దత చేయడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని పొన్నం స్పష్టం చేశారు. కులగణనలో పాల్గొనని

వివరాలు 2లో

## కొత్త సిఇసి ఎంపికపై ప్రధాని
# అధ్యక్షతన కమిటీ భేటీ

☛రాష్ట్రపతికి పేరును సిఫారసు చేసిన ప్రభుత్వం

☛సమావేశం వాయిదాకు కాంగ్రెస్ పట్టు




**న్యూఢిల్లీ,ఫిబ్రవరి17(తెలుగు వెలుగు):** కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ గా జ్ఞానేశ్వర్ నియామకం ఖరారైనట్లు సమాచారం. ప్రస్తుత సిఇసి రాజీవ్ కుమార్ పదవి కాలం మంగళ వారంతో ముగియనుంది. ఈ నేపథ్యంలో కొత్త సీఈసీని ఎంపిక చేసేందుకు కేంద్రం చర్యలు చేపట్టింది.కొత్త సీఈసీగా జ్ఞానేష్ కుమార్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ పదవి కోసం కేంద్రం ఓ జాబితాను సిద్దం చేయగా.. అందులో జ్ఞానేష్ కుమార్ పేరు ముందు ఉన్నట్లు తెలుస్తోంది. 1988 బ్యాచ్‌కి చెందిన కేరళ కేడర్ ఐఏఎస్ అధికారి అయిన ఈ జ్ఞానేష్ కుమార్ వయస్సు 61 సంవత్సరాలు. సిఇసి ఎంపికపై ప్రధాని మోదీ నేతృత్వంలో న్నత స్థాయి కమిటీ భేటీ నిర్వహించారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, విపక్ష నేత రాహుల్ గాంధీలు పాల్గొన్న ఈ సమావేశంలో తదుపరి సీఈసీ పేరును ఎంపిక చేసి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మకు సిఫార్సు చేసినట్లు సమాచారం. రాష్ట్రపతి ఆమోదం తరవాత కొత్త సీఈసీకి సంబంధించి ఓ ప్రకటన వెలువడే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. ప్రస్తుత సీఈసీ రాజీవ్ కుమార్ పదవీకాలం ఫిబ్రవరి 18తో

వివరాలు 2లో



## ఆర్టీసీ ప్రయాణికులకు
# మరో గుడ్‌న్యూస్

☛తెలంగాణ టు బెంగళూరు వెళ్లే ప్రయాణికులకు 10శాతం రాయితీ

**హైదరాబాద్,ఫిబ్రవరి17(తెలుగు వెలుగు):** తెలంగాణ ఆర్టీసీ ప్రయాణికులకు కాంగ్రెస్ ప్రభుత్వం మరోగుడ్‌న్యూస్ చెప్పింది. ఇప్పటికే తెలంగాణలో మహాలక్ష్మీ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా ఆధార్ కార్డ్ ఉన్న ప్రతి మహిళకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్న విషయం తెలిసిందే. ప్రయాణ ఛార్జీలో ఏకంగా 10 శాతం రాయితీని ప్రకటించింది. అయితే ఇది అన్ని రూట్లలో కాదు. తెలంగాణ నుంచి బెంగళూరుకు ప్రయాణించే వారికి టిక్కెట్ ధరలో పది శాతం రాయితీ కల్పిస్తున్న ప్రకటించింది. బెంగళూరు రూట్‌లో

వివరాలు 2లో

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



## ఓ పెళ్లి మంటపంలో అరుదైన దృశ్యం

(మొదటి పేజీ తరువాయి)

నేతలు కేసీఆర్ ను కలవడానికి వచ్చారు. కేసీఆర్ ను కలిసి బర్త్ డే విషెస్ చెప్పారు. భారీగా తరలివచ్చిన అభిమానులకు కేసీఆర్ ఫామ్ హౌస్ బాల్కనీ నుంచి అభివాదం తెలిపారు. కేసీఆర్ ఇవాళ ఫిబ్రవరి 17న 71వ పుట్టిన రోజు జరుపుకుంటున్న సంగతి తెలిసిందే.. కేసీఆర్ కు సీఎం రేవంత్ రెడ్డి స్పెషల్ గా బర్త్ డే విషెస్ చెప్పారు. నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్ర అభివృద్ధికి పాటుపడాలని కోరారు. మంత్రి పొన్నం, ఏపీ డిప్యూటీ సీఎం పవన్, ఏపీ మాజీ ముఖ్యమంత్రి జగన్, మంత్రి నారా లోకేష్ కేసీఆర్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లో కూడా కేసీఆర్ బర్త్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు బీఆర్ఎస్ నేతలు. మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు,కార్యకర్తలు పాల్గొన్నారు. హరీశ్ రావు, కేటీఆర్,తలసాని పలువురు నేతలు 71 కిలోల కేక్ కట్ చేశారు.

## కులగణన కొరివితో తలగోక్కున్న కాంగ్రెస్

(మొదటి పేజీ తరువాయి)

కేంద్రాన్ని ఒప్పించే బాధ్యత మాదే అని బండి సంజయ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందో ఊడుతుందో.. తెలియదని, ఐఏఎస్ లను తప్పు చేయాలని ముఖ్యమంత్రే అంటారా అని బండి సంజయ్ అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్ర కేబినెట్ మంత్రుల్లో, కాంగ్రెస్ ఎమ్మెల్యేల మధ్య చీలిక వచ్చిందని, కొందరు మంత్రులు ప్రతి పనికి 15 శాతం కమిషన్ దండుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ అంటేనే బాకీల సర్కార్.. మేధావులారా?. బాకీల సర్కార్ ను బండకేసి బాదండి.. 3 ఎమ్మెల్సీ స్థానాల్లో బీజేపీ గెలవబోతోందని ఆయన అన్నారు. అంతేకాకుండా..'ఇకపై ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషించేది బీజేపీనే.. ఓట్లు అడిగే బీజేపీకే ఉంది.. ఉద్యోగులు, నిరుద్యోగుల పక్షాన నిరంతరం కొట్లాడి జైలుకు వెళ్లింది బీజేపీ కార్యకర్తలే.. ఏనాడైనా టీచర్లు, నిరుద్యోగుల పక్షాన కాంగ్రెస్ కొట్లాడిందా అని అన్నారు. ..బీఆర్ఎస్ పనైపోయింది. అందుకే అభ్యర్థిని కూడా నిలబెట్టలేకపోయింది.. కాంగ్రెస్ తో కుమ్మక్కై బీజేపీని ఓడించాలని బీఆర్ఎస్ చూస్తోంది,.. క్రైస్తవుల్లో చాలా మంది ఎస్సీ సర్టిఫికెట్లు తీసుకుంటూ ఎస్సీలను మోసం చేస్తున్నారు.. ఇంత జరుగుతుంటే సంఘాలు ఎందుకు స్పందించడం లేదన్నారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి కొమ్ముకాయడమే కుల సంఘాల పనా?.. మేధావులారా?. కాంగ్రెస్‌ను ఓడించండి? బీజేపిని గెలిపించండి' అని బండి అన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

**హైదరాబాద్,17(తెలుగు వెలుగు):** ద్విచక్ర వాహనాన్ని ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో ఇద్దరు మృతి చెందిన సంఘటన సంగారెడ్డి జిల్లా కోహీర్‌లో సోమవారం చోటుచేసుకుంది... పోలీసుల వివరాల ప్రకారం... మండలంలోని గొట్టిగార్పల్లి సమీపంలో ఎదురుగా వస్తున్న బైకును ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. దీంతో మోటారు సైకిల్‌పై వెళ్తున్న ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం సంగారెడ్డి జిల్లా దవాఖానకు తరలించారు. మృతులను జహీరాబాద్ మండలం అర్జునాయక్ తాండాకు చెందిన రాథోడ్ శంకర్, పవన్‌గా గుర్తించారు. జహీరాబాద్ నుంచి సిద్ధాపూర్ తాండాలోని తమ బంధువుల ఇంటికి వెళ్తుండగా ప్రమాదం జరిగిందని తెలిపారు. కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## కొత్త సిఇసి ఎంపికపై ప్రధాని అధ్యక్షతన కమిటీ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

ముగియనుండడంతో ఎంపిక కమిటీ సమావేశమైంది. అయితే కొత్త సీఈసీ ఎంపికను వాయిదా వేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. సీఈసీ ఎంపిక పక్రియను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను ఫిబ్రవరి 19న సుప్రీం కోర్టు విచారించనున్నందున దీన్ని వాయిదా వేయాలని కాంగ్రెస్ నేత అభిషేక్ మనుసింఘ్వీ కోరారు. సీఈసీ సెలక్షన్ కమిటీ మార్గదర్శకాల్లో కొన్ని సవరణలతో ప్రభుత్వం నియంత్రణ కోరుకుంటున్న విషయం అర్థమవుతోందన్నారు. అయితే, ఈ భేటీకి రాహుల్ గాంధీ హాజరయ్యారని చెప్పినప్పటికీ.. అందులో ఏం మాట్లాడారనే విషయాన్ని మాత్రం సింఘ్వీ వెల్లడించలేదు.

## ఆర్టీసీ ప్రయాణికులకు మరో గుడ్‌న్యూస్

(మొదటి పేజీ తరువాయి)

నడిచే అన్ని సర్వీసుల్లోనూ రానుపోనూ ఈ రాయితీ వర్తించనుంది. ఈ రాయితీ వల్ల ఒక్కొక్కరికి రూ.100 నుంచి రూ.160 వరకూ ఆదా అవుతుందని ఆర్టీసీ అధికారులు తెలిపారు. ఈ రూట్ లో టికెట్ల ముందస్తు రిజర్వేషన్ కోసం వెబ్ సైట్‌ని సంప్రదించాల్సింది సూచించారు. అయితే తెలంగాణ నుంచి చాలా మంది బెంగళూరు సిటీకి వెళ్తుంటారు. వ్యాపార పనులపై, అలాగే ఉద్యోగ రిత్యా అక్కడ పనిచేసే వారు కూడా తరచూ బెంగళూరుకు రాకపోకలు సాగిస్తూ ఉంటారు. ఇలాంటి వారికి ఇప్పుడు టీజీఎస్ ఆర్టీస్ ప్రకటించిన ఈ రాయితీ ఎంతో మేలు కూరుతుంది.



## ఢిల్లీ పరిసరాల్లో స్వల్ప ప్రకంపనలు

(మొదటి పేజీ తరువాయి)

ఎక్స్ వేదికగా తెలిపింది. భూకంప కేంద్రం లోతు కేవలం 5 కిలోమీటర్లు మాత్రమేనని స్పష్టం చేసింది. కొన్ని సెకన్ల పాటు మాత్రమే భూమి కంపించడంతో భయాందోళనలకు గురైన జనం ఇళ్లలోంచి బయటకు పరుగులు తీశారు. మంచం నుండి కిటికీ వరకు ప్రతిదీ కదలడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. దిల్లీ, నోయిడా, గురుగ్రామ్ ప్రాంతాల్లో కొన్ని సెకన్ల పాటు భూమి కంపించింది. రిక్టర్ స్కేల్‌పై దీని తీవ్రత 4.0గా నమోదైంది. ధౌలా కాన్‌లోని దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ కాలేజీ సమీపంలో 5 కిలోమీటర్ల భూకంప కేంద్రం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ప్రకంపనలు సంభవించిన సమయంలో భారీ శబ్దం వినిపించడంతో ప్రజలు భయభ్రాంతులకు లోనయ్యారు. ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. ఇప్పటివరకు ఎలాంటి ఆస్తి, ప్రాణనష్టం సంభవించలేదని అధికారులు తెలిపారు. ఢిల్లీలో సంభవించిన భూకంపంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందించారు. మళ్లీ భూప్రకంపనలు వచ్చే అవకాశం ఉందని... అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఢిల్లీ పరిసర ప్రాంతాల్లో ప్రకంపనలు చోటుచేసుకున్నాయని, ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. భద్రతా చర్యలు పాటించాలని, పరిస్థితులను అధికారులు సునిశితంగా పరిశీలిస్తున్నారని ప్రధాని మోదీ సోషల్ మీడియాలో పోస్టు చేశారు. 'దిల్లీ, పరిసర ప్రాంతాల్లో ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలి. భద్రతా చర్యలు పాటించాలి. మళ్లీ ప్రకంపనలు వచ్చే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలి. పరిస్థితులను అధికారులు సునిశితంగా పరిశీలిస్తున్నారని ప్రధాని మోదీ వెల్లడించారు.

## కుల సంఘాలకు హైకోర్టు షాక్

- ఆయా భూముల్లో నిర్మాణాలకు బ్రేక్
- మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన ధర్మాసనం



**హైదరాబాద్,ఫిబ్రవరి17(తెలుగు వెలుగు):** కెసిఆర్ హయాంలో వివిధ కులసంఘాలకు కేటాయించిన భూముల్లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీచేసింది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లిలో కమ్మ, వెలమ, విశ్వబలిజ కాపు సంఘాలకు కేటాయించిన భూముల్లో ఇకపై ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఒకవేళ ఇప్పటికే నిర్మాణాలు చేపట్టి ఉన్నట్లయితే అవి తుది తీర్పునకు లోబడి ఉంటాయని గతంలోనే ఉత్తర్వులున్నాయనీ.. వీటితోపాటు ఇకపై ఎలాంటి నిర్మాణాలు, చేపట్టరాదని వెలమ, కమ్మ, విశ్వబలిజ కాపు సంఘాలకు ఆదేశాలు జారీ చేసింది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం ఖానామెట్‌లో కమ్మ, వెలమ సంఘాల కమ్యూనిటీ భవనాలకు ఐదెకరాలు, విశ్వ బలిజ కాపు సంఘం కమ్యూనిటీ భవనానికి ఆరెకరాలకు పైగా భూమిని కేటాయిస్తూ ప్రభుత్వం వేర్వేరు జీవోలు జారీ చేసింది. ఈ జీవోలపై రిటైర్డ్ ప్రొఫెసర్ వినాయక్ రెడ్డి, న్యాయవాది సుంకర నరేష్ వేర్వేరుగా ప్రజాప్రయోజన వ్యాజ్యాలు దాఖలు చేశారు. దీనిపై తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్, జస్టిస్ రేణుక యారాలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ ప్రభుత్వం కుల సంఘాలకు నామమాత్రపు ధరకే భూమిని కేటాయించిందన్నారు. ఇందులో నిర్మాణాలు జరగకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని, ఆ జీవోలను కొట్టివేయాలని కోరారు. వాదనలను విన్న ధర్మాసనం ప్రభుత్వ వివరణ కోరుతూ విచారణను మార్చి 7కు వాయిదా వేసింది.

## మోదీ బీసీ అయితే మాకేంది? ఓసీ అయితే మాకేంది?: కవిత

- బీసీల జనాభాను కరెక్ట్‌గా లెక్కించాలనేదే తమ డిమాండ్ కవిత
- కాంగ్రెస్, బీజేపీలు ప్రజలను పట్టించుకునే పరిస్థితి లేదని మండిపాటు
- ప్రతిరోజు రాష్ట్రంలో కేసీఆర్‌ను తలుచుకోని గుండె లేదని వ్యాఖ్య



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి హైదరాబాద్:**ఒక్క సంవత్సరంలోనే తెలంగాణ ప్రజలు టిఆర్ఎస్ ప్రభుత్వం వైపు ప్రజలు మొగ్గు చెబుతున్నారని ఎమ్మెల్సీ కవిత అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రజలలో విశ్వాసం కోల్పోయారని సమస్త గత ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ప్రజలు బుద్ధి చెప్పేందుకు వీళ్ళు ఊరుతున్నారని ఆమె ఈ సందర్భంగా కొన్ని యాడారు. మోడీ ఓసి అయితే మాకేమిటి బీసీ అయితే మాకె ఏమిటి...? ఈ రెండు ప్రభుత్వాలు బీసీ కులగణన అంశం నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు కాంగ్రెస్, బీజేపీలు నాటకాలు ఆడుతున్నాయని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. తెలంగాణ కుల సర్వేలో బీసీల తప్పుడు లెక్కలపై జరుగుతున్న చర్చను పక్కదోవ పట్టించడానికి... మోదీ బీసీనా? కాదా? అనే చర్చకు సీఎం రేవంత్ రెడ్డి తెరలేపారని విమర్శించారు. రాహుల్ గాంధీది ఏ మతమంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆ చర్చను కొనసాగించే ప్రయత్నం చేశారని దుయ్యబట్టారు. కాంగ్రెస్, బీజేపీలు ప్రజలను పట్టించుకునే పరిస్థితి లేదని అన్నారు. మోదీ బీసీ అయితే మాకేంది? ఓసీ అయితే మాకేంది? అని కవిత అన్నారు. బీసీల జనాభాను కరెక్ట్ గా లెక్కించాలనేదే తమ డిమాండ్ అని చెప్పారు. పక్కా లెక్కలతో అసెంబ్లీలో కాంగ్రెస్ బిల్లు పెట్టాలని... దాన్ని కేంద్రంలో బీజేపీ ఆమోదించాలని అన్నారు. ఇది చేయకుండా మోదీ కులం గురించి, రాహుల్ మతం గురించి మాట్లాడుకుంటున్నారని మండిపడ్డారు. బీసీ బిడ్డలను మోసం చేయవద్దని హెచ్చరించారు. వంకర టింకర మాటలు మాట్లాడుతూ ప్రజలను రేవంత్ రెడ్డి ఆగం చేస్తున్నారని దుయ్యబట్టారు. 14 నెలల పాలనలో ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం నరకం చూపిస్తోందని అన్నారు. ప్రాణాన్ని పణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ధీరుడు కేసీఆర్ అని చెప్పారు. రాష్ట్రంలో కేసీఆర్ ను తలుచుకోని గుండె లేదని అన్నారు. ప్రజల హక్కుల కోసం పోరాటం చేశారు కాబట్టే... కేసీఆర్ ను ప్రజలు ఆదరిస్తున్నారని చెప్పారు. అందరి ఆశీర్వాదంతో, తన శక్తియుక్తులతో రాష్ట్రాన్ని కేసీఆర్ ముందుకు తీసుకెళతారని అన్నారు.

## కులగణన సర్వేను ఉపయోగించుకోండి

(మొదటి పేజీ తరువాయి)

వారు ఈనెల 28 వరకు నమోదు చేసుకోవచ్చని, దీని కోసం టోల్ ఫ్రీ నం. 040-211 11111ను ఏర్పాటు చేయడం జరిగిందని, తాము కుల సర్వేలో పాల్గొనలేదని ఫోన్ చేసిన వారి ఇంటికి వెళ్లి ఎన్యుమరేటర్లు వెళ్లి వివరాలు నమోదు చేయాలన్నారు. ఎంపిడిఓ కార్యాలయం, వార్డు ఆఫీసులకు వెళ్లి కూడా వివరాలు నమోదు చేసుకోవచ్చని పొన్నం సూచించారు. ఆ÷-లనైన్ లో నమోదు చేసుకునే వారు కులగణన కోసం ఇక్కడ క్లిక్ చేయాలని సూచించారు, కులగణన సర్వేలో 3,56,323 కుటుంబాలు పాల్గొనలేదన్నారు. సర్వేలో పాల్గొని అందుతున్న పథకాలు అర్హులుగా ఉండాలన్నారు. ఎక్కడెక్కడ కుల సర్వేలో పాల్గొనలేదో అక్కడ కుల సంఘాల నేతలు, మేధావులు ప్రొఫెసర్లు వారికి అవగాహన కల్పించాలని, వారిని భాగస్వామ్యం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

## కొత్త రేషన్ కార్డుల జారీకి సిఎం ఆదేశం

(మొదటి పేజీ తరువాయి)

తెలిసిందే. అయితే, ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో కొత్త రేషన్ కార్డుల జారీ పక్రియ ఆగిపోయింది. కొందరికి రేషన్ కార్డులు జారీ చేసి.. మరికొందరికి ఇవ్వకపోవడంతో దరఖాస్తుదారుల్లో అయోమయం నెలకొంది. దీంతో అప్రమత్తమైన సీఎం రేవంత్.. రేషన్ కార్డుల జారీపై కీలక ఆదేశాలు జారీ చేశారు. ఎమెల్సీ కోడ్ అమల్లో లేని జిల్లాలో వెంటనే రేషన్ కార్డులు జారీ చేయాలని ఆదేశించారు. ఉమ్మడి జిల్లాల వారీగా చూస్తే.. ఖమ్మం, నల్లగొండ, వరంగల్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్ జిల్లాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉంది. హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాలో మాత్రం ఎన్నికల కోడ్ అమల్లో లేదు. సీఎం ఆదేశాలతో ఈ మూడు జిల్లాల్లో రేషన్ కార్డుల జారీ పక్రియ షురూ కానుంది. తెలంగాణ రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల జారీకి సంబంధించి కమిషనర్ శాసనాలు ఇవ్వడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. రేషన్ కార్డుల జారీ పక్రియ అర్హులందరికీ అందుబాటులోకి రానివ్వాలని, ఈ పక్రియ త్వరగా ప్రారంభించమని ఆయన్ని కోరారు. ఈ సమీక్షలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి , ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉన్న జిల్లా కేంద్రాలు మినహాయించి మహబూబ్ నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ వంటి జిల్లాల్లో కొత్త రేషన్ కార్డుల జారీ పక్రియను ప్రారంభించనున్నారు. రేషన్ కార్డుల తొలగింపు విధానంలో ఎన్నికల కోడ్ ఉనికి చాలా సమయానికి మలచేందుకు గమనించి, మొదటి సారి ఎంపిక చేయడానికి ప్రత్యుత్తరంగా జారీ లో తిరుగుబాటు పనిలో దీర్ఘ కార్యక్రమాలు ఉండాయి.

## కారణజన్ముడు కేసీఆర్ కొడుకుగా పుట్టడం నా అదృష్టం : కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ భవన్‌లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలిలో విపక్ష నేత మధుసూధనా చారి, ఎమ్మెల్యే హరీశ్ రావు, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి భారీ కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణను స్వప్నించి సాకారం చేసిన మహోన్నతుడు కేసీఆర్ అని చెప్పారు. రాష్ట్రంలో ఎవరిని కదిపినా మళ్లీ కేసీఆర్ రావాలంటున్నారని వెల్లడించారు. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలనే లక్ష్యంతో అందరం కలిసి పనిచేద్దామన్నారు. కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ జాతిది వీరోచితమైన చరిత్ర అని మండలిలో విపక్ష నేత మధుసూదనా చారి అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ఎంతో నష్టపోయిందని చెప్పారు. ఈ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాన్ని చూసి కేసీఆర్ చలించిపోయారని తెలిపారు. తెలంగాణ ఏర్పాటును అడ్డుకునేందుకు ఎన్నో కుట్రలు జరిగాయని వెల్లడించారు. స్వరాష్ట్ర ఏర్పాటు తర్వాత కేవలం ఏడాదిలో దేశం మొత్తం మనవైపు చూసేలా తయారు చేశారని చెప్పారు. తెలంగాణను ఆకాశమంత ఎత్తుకు తీసుకెళ్లిన నాయకుడు కేసీఆర్ అని చెప్పారు. కేసీఆర్ సత్తా ఏంటో చంద్రబాబు, వైస్సార్‌కు తెలుసని వెల్లడించారు.**కేసీఆర్ అంటే నాలుగుకోట్ల మంది ప్రజల భావోద్వేగం : హరీశ్‌రావు..** కేసీఆర్ అంటే నాలుగు కోట్ల మంది ప్రజల భావోద్వేగమని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. కేసీఆర్‌కు తెలంగాణకు ఉన్న బంధం పేగు బంధమని చెప్పారు. కేసీఆర్ ది తెలంగాణ ప్రజలది తల్లీబిడ్డల బంధమని తెలిపారు. 1969 మలిదశ ఉద్యమ సమయంలో కేసీఆర్ వయసు 15 ఏండ్లని, అప్పుడే జై తెలంగాణ అని నినదించిన నాయకుడని చెప్పారు. వేల గంటల మేధోమథనం తర్వాత కేసీఆర్ తెలంగాణ ఉద్యమానికి శ్రీకారం చుట్టారన్నారు. తెలంగాణ కోసం అన్ని పదవులు త్యాగం చేసిన నాయకుడని తెలిపారు. ప్రొఫెసర్ జయశంకర్ లాంటి ఎంతో మంది మేధావులు కేసీఆర్ వెంట నడిచారన్నారు. ఉద్యమ సమయంలో కేసీఆర్ను ఎన్నో రకాలుగా వేధించారని చెప్పారు. తెలంగాణ వచ్చిందంటే కేసీఆర్ మొండి పట్టుదలే కారణమని తెలిపారు.

## కులగణను పక్కదారి పట్టించే యత్నాలు

- రాహుల్ కులం పేరుతో బిజెపి వ్యర్ధ రాజకీయం
- బండి వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి సీతక్క

**హైదరాబాద్,ఫిబ్రవరి17(తెలుగు వెలుగు):** లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యల పట్ల మంత్రి సీతక్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా కులగణన చేపట్టి జనాభా ప్రాతిపదికన సంక్షేమ ఫలాలు, రిజర్వేషన్లు కల్పించాలన్నదే రాహుల్ గాంధీ అభిమతమని స్పష్టం చేశారు. బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని సరిదిద్ది న్యాయం చేయాలని రాహుల్ గాంధీ కులగణన కోసం డిమాండ్ చేస్తున్నారని తెలిపారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ..రాహుల్ గాంధీ దేశ వ్యాప్తంగా బీసీ కులగణన కోసం పట్టుబడుతున్నారన్నారు. కులగణన అంశాన్ని పక్కదారి పట్టించేందుకు రాహుల్ గాంధీని బీజేపీ నేతలు టార్గెట్ చేస్తున్నారని మండిపడ్డారు. త్యాగాల కుటుంబం నుంచి వచ్చిన రాహుల్ విజన్ ఉన్న నాయకుడని తెలిపారు. 30 సంవత్సరాలుగా ఎలాంటి మంత్రి పదవుల్లో లేకుండా దేశం కోసం పనిచేస్తున్నారని చెప్పుకొచ్చారు. అందుకే గ్రామ స్థాయి నుంచి ప్రధాని వరకు రాహుల్ గాంధీని టా÷-గ్గ÷ట్ చేస్తూ కించపరిచే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. విద్వేష, విధ్వంసమే బీజేపీ విధానమని వ్యాఖ్యలు చేశారు. ప్రేమ, శాంతి, సమానత్వం కోసం రాహుల్ గాంధీ పనిచేస్తున్నారని చెప్పారు. బీజేపీ విద్వేష విధ్వంసాలు కావాలో.. కాంగ్రెస్ శాంతి, సమానత్వం, అభివృద్ధి కావాలో ప్రజలు తేల్చుకోవాలన్నారు. కుల గణన అంశాన్ని డైవర్ట్ చేయడం కోసమే రాహుల్ మతంపై చర్చ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లుగా దేశం కోసం, పేద ప్రజల సంక్షేమం కోసం బీజేపీ చేసింది ఏమీ లేదన్నారు. విభజన రాజకీయాలతో పదవులు పొందటం బీజేపీ నేతల నైజమని వ్యాఖ్యలు చేశారు. రాహుల్ పదవుల కోసం పాకులాడే మనిషి కాదన్నారు. త్యాగాల వారసత్వంతో సమాజ అభివృద్ధి కోసం, సమసమాజ లక్ష్యం కోసం రాహుల్ పోరాటం చేస్తున్నారని వెల్లడించారు. ఆదాని ఆస్తుల పెంపకం కోసం రాహుల్ పనిచేయటం లేదని తెలిపారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతి, అంతరాలు లేని సమాజమే రాహుల్ గాంధీ లక్ష్యమని స్పష్టం చేశారు. బీజేపీ విద్వేష రాజకీయాలతో సమాజం వెనుకబాటుకు లోనవుతోంద న్నారు. తొలి ప్రధాని నెహ్రూ నుంచి మన్మోహన్ సింగ్ వరకు చేపట్టిన సంస్కరణలే దేశాన్ని నిలబెడుతున్నాయని తెలిపారు. రాజ్యాంగ మీద ప్రమాణం చేసి కేంద్ర మంత్రి అయిన బండి సంజయ్ నిర్దేశ ప్రసంగాలు చేస్తూ రాజ్యాంగాన్ని అవమానిస్తున్నారన్నారు. అణగారిన వర్గాలు, పేద ప్రజలంటే బీజేపీకి పట్టదని.. ప్రజలంతా బీజేపీ నైజాన్ని గ్రహించాలని మంత్రి సీతక్క పేర్కొన్నారు.



## శివకేశవ విగ్రహ ప్రతిష్టాపనలో అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి



**తెలుగు, వెలుగు, తూ గో జిల్లా బ్యూరో (అనపర్తి):** శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి, శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర సమేత జ్యోతి లింగేశ్వర స్వామి సహిత ఆలయం నందు కోటి లింగేశ్వర సహిత వెంకటేశ్వర స్వామి వార్ల విగ్రహ ప్రతిష్ట సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.సోమవారం కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం ఇర్రిపాకలో జగ్గంపేట ఎమ్మెల్యే, టిటిడి పాలకమండలి సభ్యులు, శివకేశవుల ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నెహ్రూ, జెడ్పీ మాజీ చైర్మన్,కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్ట జరిగింది.

## ఆంధ్రా షిర్డీ సాయిబాబాను దర్శించిన సత్తి దంపతులు



**తెలుగు – వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** ఆంధ్రా షిర్డీ గా పేరుగాంచిన బిక్కవోలు మండలం బలభద్రపురం సాయిబాబా ఆలయ 20వ వార్షికోత్సవం సందర్భంగా సాయిబాబాను అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులను సన్మానించారు.వీరితో పాటు కమిటీ చైర్మన్ ఎస్ వి కె పురుషోత్తం రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు కొవ్వూరి వెంకటరెడ్డి, పడాల వెంకటరెడ్డి(మిఠాయి), సత్తి శ్రీనివాసరెడ్డి(ఎల్ఐసి), కోనాల రామకృష్ణారెడ్డి, నల్లమిల్లి వెంకటకృష్ణారెడ్డి, గుడిమెట్ల విశ్వనాథ్, కర్రి దుర్గారెడ్డి,కర్రి అచ్చిరెడ్డి ఇంకా పలువురు వైఎస్ఆర్సిపి నేతలు పాల్గొన్నారు.

## శివనామా గాన స్వరాభిషేకం పోస్టర్ ఆవిష్కరణ



**తెలుగు వెలుగు జగిత్యాల ఆర్సి:** మహాశివరాత్రి సందర్భున్ని పురస్కరించుకొని జగిత్యాలలో ఈనెల 26 న ధృడ నిశ్చల మహాసంకల్పశివనామ గాన 24 గంటల స్వరాభిషేకం కార్యక్రమం డాక్టర్.నక్క రాజు చే నిర్వహించనున్నారు. మహాశివరాత్రి సందర్భంగా బుగ్గారం కు చెందిన శ్రీ గ్లోబల్ హైస్కూల్ కరస్పాండెంట్ నక్క రాజు జగిత్యాలలోని వాణినగర్ శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవాలయంలో ఏడవసారి ఏకాదటిగా 24 గంటలపాటు స్వరాభిషేకం నిర్వహిస్తున్న శుభ సందర్భున్ని పురస్కరించుకొని సోమవారం పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్బంగా డాక్టర్. నక్క రాజునూ పలువురు అభినందించారు.కార్యక్రమంలో నీలం దశరథరెడ్డి, మార కైలాసం,సిరిసిల్ల శ్రీనివాస్,జగిత్యాల ప్రేస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, ఆయిల్నేని శ్రీనివాస్ రావు, చుక్క గంగారెడ్డి, గాయకులు గడ్డం రమేష్, దూడ జీవన్, నక్క గంగారాం, ఫీల్డ్ అసిస్టెంట్ గడ్డం రమేష్,కాసర్ల భీమయ్య, ఆనందం,రఘు, రాజేశం, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## అడ్వకేట్‌ను సన్మానించిన ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్

**తెలుగు వెలుగు ప్రతినిధి జగిత్యాల జిల్లా :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని సీనియర్ జర్నలిస్ట్ అల్లె రాము బార్ అసోసియేషన్‌లో సభ్యత్వం పొంది కోర్టులో ప్రాక్టీస్ ప్రారంభించారు. ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ లో సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అడ్వకేట్ అల్లె రాము ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దారిశెట్టి రాజేష్, చీటి వెంకట్రావు, ఫహీం,పీర్ల సత్యం,బట్టు సునీల్, ముజాఫర్ అహ్మద్ (సజ్జు), వనతడుపుల అంజయ్య,మోసిన్, అతిక్, చిత్తరి ఆనంద్, ప్రభు, సీనియర్ జర్నలిస్ట్ టైగర్ అలీ నవాబ్ పాల్గొన్నారు.



## ఘనంగా కెసిఆర్ జన్మదినోత్సవం







**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** సోమవారం సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్ ఆదేశాల మేరకు సదాశివపేట మండల పార్టీ తరపున తెలంగాణ సాధించిన ఉద్యమనేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహం వద్ద టపాసులు కాల్చి పట్టణంలోని పార్టీ కార్యాలయ ఆవరణలో కేక్ కట్ చేయడం జరిగింది మరియు ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ చేయడం జరిగింది కెసిఆర్ గారి నాయకత్వం వర్ధిల్లాలి చింత ప్రభాకర్ నాయకత్వం వర్ధిల్లాలి అని పలువురు మండల కార్యకర్తలు నినాదాలు చేస్తూ నృత్యాలు చేస్తూ ఆనందం వ్యక్తం చేశారు మండల పార్టీ అధ్యక్షుడు మాట్లాడుతూ తెలంగాణ ప్రదాత ఉద్యమ నేత పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించినటువంటి ఘనత కేసిఆర్ గారికి దక్కుతుందన్నారు తొలి ముఖ్యమంత్రిగా పదేళ్లు రైతులకు తెలంగాణ ప్రజలకు అన్ని వర్గాల వారికి ఎనలేని సేవలను అందించిన గౌరవ కెసిఆర్ గారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆ భగవంతున్ని వేడుకున్నారు అలాగే మళ్లీ ప్రజల మధ్యకు వచ్చి సుస్థిరమైన పాలనను అందించాలని ఆకాంక్షించారు తెలంగాణ ప్రజలు కూడా మళ్లీ కేసీఆరే కావాలని కోరుకుంటున్నారన్నారు పి ఎస్ ఎస్ చైర్మన్ రత్నాకర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు పెద్దగోల్ల ఆంజనేయులు మాజీ ఎంపీపీ తొంట యాదమ్మ కృష్ణయ్య తాజా మాజీ ఎంపీటీసీలు మాధవరెడ్డి సుధాకర్ అల్లం లలిత సంతోష్గౌడ్ రాములు అహ్మద్ తాజా మాజీ సర్పంచులు పబ్బతి లక్ష్మారెడ్డి నరేష్ గౌడ్ నల్లల్ల కుమార్ అశోక్ సళావుద్దీన్ రాములు, శ్రీనివాస్ సిద్దన్న శేఖర్ పిఎసిఎస్ వైస్ చైర్మన్ పాండు నాయక్ డైరెక్టర్ విఠల్ రెడ్డి అదిపద్దీన్ నాయకులు యాద గౌడ్ అక్షయ్ కుమార్ శివకుమార్ ప్రసాద్ గౌడ్ నాగేష్ కురుమ శంభు ప్రసాద్ మనోహర్ రమేష్ అంజన్న రాచన్నస్వామి చంద్రయ్య మానేయ అశోక్ నర్సింలు చోటు మియా నబీసాబ్ వీరయ్య తొంటరాజు శ్రీరాములు గౌడ్ శ్రీశైలం నరసింహులు రవి గౌడ్ పాల్గొన్నారు

## మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసిన శంకర్పల్లి మండల నాయకులు



**తెలుగు వెలుగు శంకర్పల్లి ఫిబ్రవరి 17:** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన సందర్భంగా మండల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు గండిచేర్ల గోవర్ధన్ రెడ్డి శంకర్పల్లి సొసైటీ చైర్మన్ బద్దం శశిధర్ రెడ్డి, శంకర్పల్లి మాజీ మార్కెట్ చైర్మన్ రాజు నాయక్ ల ఆధ్వర్యంలో కెసిఆర్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో మండల బి ఆర్ ఎస్ ఉపాధ్యక్షులు లింగ ముదిరాజ్,మండల బి ఆర్ ఎస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఫారిద్, మండల యూత్ అధ్యక్షులు ఇంద్రశేనా రెడ్డి, నాయకులు కైలాష్, నయీమ్, తదితరులు పాల్గొన్నారు

## ప్రజావాణికి 43 దరఖాస్తులు





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** జిల్లాలో ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దరఖాస్తురులు 43 దరఖాస్తులను అందజేశారని తెలిపారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి అర్జీని పరిశీలించి తక్షణ చర్యలు తీసుకుని సమస్యల పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజల ప్రధాన సమస్యలపై అధికారులు పూర్తి దృష్టి పెట్టి, పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. కాగా రెవెన్యూ శాఖ 15 ,సర్వే ల్యాండ్ 2, పంచాయతీ %ఢ% పి టి విభాగం 3, పంచాయతీరాజ్ 4, డి ఆర్ డి ఓ 1, మున్సిపల్ 2, వెల్ఫేర్ డిపార్ట్మెంట్ 4, విద్యాశాఖ 2, వ్యవసాయ శాఖ 6, వైద్య %ఢ% ఆరోగ్యశాఖ 3, ఎక్సైజ్ శాఖ 1, దరఖాస్తులుఅందాయని తెలిపారు . ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పద్మజ రాణి, జడ్పీసీఈఓ జానకిరెడ్డి ,డి పి ఓ సాయిబాబా, వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు , ప్రజలు ,తదితరులు సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి ఎమ్మెల్సీల గెలుపుతోనే గ్రాడ్యుయేట్, టీచర్ సమస్యల పరిష్కారం..

- పెద్ద శంకరంపేట బిజెపి మండల అధ్యక్షుడు కోణం విఠల్..



**తెలుగు వెలుగు న్యూస్ పెద్ద శంకరంపేట్ ఫిబ్రవరి 17:** ఈనెల 27 తేదీన జరుగనున్న గ్రాడ్యుయేట్ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్కా కొమరయ్యలను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బిజెపి పెద్ద శంకరంపేట మండల అధ్యక్షుడు కోణం విట్టల్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.. ప్రచారంలో భాగంగా పెద్ద శంకరంపేట మండల కేంద్రంలో పట్టభద్రులు, ఉపాధ్యాయ ఓటర్ల ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందించారు.. ఈ సందర్భంగా కోణం విఠల్ మాట్లాడుతూ డిగ్రీలు పూర్తిచేసుకుని ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న గ్రాడ్యుయేట్స్ సమస్యల పరిష్కారం కావాలంటే అంజిరెడ్డిని గెలిపించుకోవాలని కోరారు.. ఉపాధ్యాయుల సమస్యల్లో ఉన్నారని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమరయ్యను గెలిపిస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తారని తెలిపారు.. దేశంలో మోడీ నాయకత్వాన్ని బలపరచడానికి బిజెపిని గెలిపించాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షుడు బొగడాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు..

## తెలంగాణ సాధకుడు, బంగారు తెలంగాణ స్వాప్నికుడు కేసీఆర్ చేసిన అభివృద్ధిని ప్రజలందరూ అంక్షిస్తున్నారని సంగారెడ్డి బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చింతా ప్రభాకర్





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలు సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలసి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారు భారీ కేక్ కట్ చేసి కేసీఆర్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు...క్యాంపు కార్యాలయ ఆవరణలో టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు.ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ....కేసీఆర్ చేసిన అభివృద్ధిని ప్రజలందరూ కోరుకుంటున్నారు...తెలంగాణ రూపురేఖలు మార్చిన ఘనంత కేసీఆర్ గారిది...మళ్ళీ కేసీఆర్ పాలన కావాలని ప్రజలందరు, కోరుతున్నారు... కేసీఆర్ పాలనలో తెలంగా ణను దేశానికే ఆదర్శంగా నిలిచింది. కేసీఆర్ చేపట్టిన కార్యక్రమాలు చిరస్థాయిగా నిలుస్తాయి... సంగారెడ్డి జిల్లా, నియోజకవర్గ బిఆర్ఎస్ కుటుంబ సభ్యుల తరుపున కేసీఆర్ గారికి జన్మదిన శుభాకాంక్షలు... కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ చైర్మన్ బిక్షపతి, మాజీ రాష్ట్ర అధ్యక్షుడు మామిళ్ళ రాజేందర్, డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, బాలయ్య, శివరాజ్ పాటిల్, చింత గోపాల్, మందుల వరలక్ష్మి, మండల అధ్యక్షులు చక్రపాణి, మధుసూదన్ రెడ్డి, విఠల్, మాజీ జడ్పీటీసీ మనోహర్ గౌడ్, డా. శ్రీహరి,విజేందర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## బంగారు తెలంగాణ నిర్మాత బాపు కెసిఆర్ మళ్ళీ రావాలని కోరుకుంటున్న ప్రజలు

- బంట్వారం మండల కేంద్రంలో ఘనంగా తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు
- అనంతరం ప్రయాణికులకు పండ్లు పంపిణీ.మండల ప్రధాన కార్యదర్శి అల్లాపూరం శ్రీనివాస్



**వికారాబాద్ జిల్లా బంట్వారం మండలం తెలుగు వెలుగు ప్రతినిధి ఫిబ్రవరి :17 బంట్వారం:** బంట్వారం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది, అనంతరం బస్టాండ్ లోని ప్రయాణికులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి అల్లాపూరం శ్రీనివాస్ మాట్లాడుతూ పేద ప్రజల పెద్ద కొడుకు లాంటి కేసీఆర్ కాదనుకొని తప్పు చేశామని ప్రజలు బాధపడుతున్నారని, కష్టం తెలియకుండా రైతులకు అన్ని తానే చూసుకున్న కెసిఆర్ లేకపోవడంతొ రైతాంగం తో పాటు అన్ని రంగాలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, మళ్లీ కెసిఆర్ తిరిగి రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు, వికారాబాద్ నియోజకవర్గంలో వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ నాయకత్వంలో మళ్లీ పూర్వ వైభవం రాబోతుందని, ప్రజా సమస్యల పైన గొంతెత్తి గర్జిస్తూ... ప్రజల పక్షాన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నిలబడతారన్నారు. ప్రధాన కార్యదర్శులు మబ్బు రాజు, శ్రీనివాస్, మాజీ సర్పంచులు రవి, వీరయ్య, మాజీ వార్డు మెంబెర్ అశోక్, యువనాయకులు చంద్రశేఖర్ రెడ్డి, అశోక్, శాంత్ కుమార్, లాజర్, షబ్బీర్, భీమ్ కుమార్, నర్సిములు, అశోక్, రాంచెంద్రీ, నరేష్, నగేష్, ప్రకాష్, అంజి, బల్వంత్, ప్రవీణ్, ప్రభు కుమార్, ఏలీయా, రాంరెడ్డి, రియాజోద్దిన్, ఖదీర్ పాషా, సయ్యద్ బాబా, మౌలానా, సుదర్శన్, నాగయ్య, మల్లేష్, వెంకటేశం, నజీర్, డప్పు రాజు, ప్రేమ్, ప్రదీప్, సునీల్, చేంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిబాయ్ పూలే పాఠశాలలో ఘనంగా నిర్వహించిన అన్యువల్ డే సెలబ్రేషన్స్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** సంగారెడ్డి జిల్లా కొత్లాపూర్ గ్రామంలో శ్రీ మహాత్మ జ్యోతిబాయ్ పూలే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ మరియు కాలేజ్ గురుకుల పాఠశాల యందు బాల బాలికల అన్యువల్ డే సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ కె. స్రవంతి జ్యోతి ప్రజ్వలన వెలిగించి ఇట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పిల్లలు ఆటపాటలతో సాంస్కృతిక కార్యక్రమాలను, దేశభక్తి గేయాలను ఆలపించారు. చిన్నారులు చేసిన నృత్యాలు పలువురిని ఆకర్షించాయి. తదుపరి ఉపాధ్యాయులు పిల్లలను ఉద్దేశించి తమ తమ సందేశాలను విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ కె. స్రవంతి, వైస్ ప్రిన్సిపాల్ జి.మహేశ్వరి, ATP హిమబిందు, మునియమ్మ, మునేశ్వరి అధ్యాపక బృందంతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ సీఎం జన్మదిన వేడుకలు



**తెలుగు వెలుగు న్యూస్ పెద్ద శంకరంపేట్ ఫిబ్రవరి 17:** పెద్ద శంకరంపేట మండల కేంద్రంలోని మజి సీఎం జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి తన జీవితాన్ని అంకితం చేసిన మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు మాజీ ఎంపీపీ స్వగృహంలో ఘనంగా నిర్వహించారు అనంతరం పచ్చదనం పరిశుభ్రత తో మొక్కలు నాటారు మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ మాట్లాడుతూ కెసిఆర్ ఇలాంటి పుట్టినరోజులు ఇంకా ఎన్నో జరుపుకోవాలని కోరుకుంటూ రాబోయే కాలంలో తెలంగాణకు మళ్లీ సీఎం అయి సుభిక్షంగా పరిపాలిస్తాడని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ పట్టణ పార్టీ అధ్యక్షులు జంగం రాఘవులు, పార్టీ సీనియర్ నాయకులు మాణిక్ రెడ్డి, భూతుకూరి సుభాష్, వెంకట్ రెడ్డి, మాజీ కోఆప్షన్ యాదుల్, మాజీ సర్పంచులు, గజవాడ నరసింహులు, శంకర్ గౌడ్, ప్రకాష్, విట్టల్ గౌడ్, మాజీ ఎంపిటిసి యాకూబ్, పార్టీ శ్రేణులు నీల కంటి విట్టల్, భూమిరెడ్డి, విట్టల్ నాయక్, ఆగమయ్య, దుర్గేష్, ర్యాఖల శ్రీనివాస్, అంబటి వెంకట్, చిమ్మ రాములు, మహేష్, అశ్విన్ పండు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖ గౌరవాన్ని పెంచే విధంగా పనిచేయాలి

**- జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**



**తెలుగు వెలుగు జగిత్యాల ఆర్సి:** పోలీస్ శాఖ గౌరవాన్ని పెంచే విధంగా ప్రతి పోలీస్ పనిచేయాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. జిల్లా ఆర్మ్ రిజర్వు విభాగంలో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న సయ్యద్ తకి ఉద్దీన్ కి హెడ్ కానిస్టేబుల్‌ను ఎస్సై గా పదోన్నతి పొందిన సందర్భంగా సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ అశోక్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ ఆయనకు పదోన్నతి చిహ్నం స్టార్ ను అలంకరించి శుభాకాంక్షలు తెలిపారు. పోలీస్ శాఖలో పదోన్నతులు మరింత బాధ్యతను పెంచుతాయని అన్నారు. పదోన్నతులు పొందిన మీరు రెట్టింపు ఉత్సాహంతో ప్రజలకు సేవలు అందించాలని ఎస్పీ కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి భీమ్ రావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

# కెసిఆర్ పుట్టిన రోజు సందర్భంగా రక్త దాన శిబిరం





**తెలుగు వెలుగు ప్రతినిధి జగిత్యాల జిల్లా:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో రక్త దాన శిబిరం ఘనంగ నిర్వహించారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ కోరుట్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ గారితో పాటు నియోజకవర్గంలోని దాదాపు 110 యువకులు రక్తదానం చేసి... కేసీఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఎంఎల్ఏ కల్వకుంట్ల సంజయ్ కుమార్, మరియు పార్టీ ముఖ్య నేతలు, మాజీ సర్పంచ్ లు.,ఎంపిటిసి లు , యువకులు,తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక చేయూత

**తెలుగు వెలుగు ప్రతినిధి రాయికల్ రూరల్ ఫిబ్రవరి 17:** రాయికల్ పట్టణానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన గాజుల మనోజ్ ఇటీవలే ఆత్మహత్య చేసుకుని మరణించడం జరిగింది. ఉన్న ఒక్క కొడుకు మరణించడంతో తల్లిదండ్రులు పెద్దదిక్కు కోల్పోవడంతో రాయికల్ పట్టణా శ్రీ నవదుర్గ సేవాసమితి మార్కండేయ నగర్ సేవాసమితి భవాని దీక్షా సభ్యుడు కావడం తో భవాని మాల సభ్యులు మరియు కమిటీ సభ్యులతరఫున 31600/- రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ నవదుర్గ సేవాసమితి అధ్యక్షులు గంట్యాల ప్రవీణ్, ఉపాధ్యక్షులు జోపువారు మధు, శ్రీరాముల సాయి , ప్రధాన కార్యదర్శి మోర చైతన్య, కోశాధికారి సంఘ రాము, గౌరవ అధ్యక్షులు ముంజ సుజిత్, సేవాసమితి సభ్యులు మ్యాకల భాను, బూర్ల గోపి, అనుమల్ల సాయి , బొమ్మకంటి నవీన్ , సుంటిగికర్ భరత్ తదితరులు పాల్గొన్నారు.



# మహా కుంభమేళాలో మంత్రి లోకేష్ దంపతుల పుణ్యస్నానాలు





**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి హైదరాబాద్:** మహా కుంభమేళాలో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ దంపతులు పుణ్యస్నానాలు చేశారు. త్రివేణి సంగమం షాహి స్నానఘట్టం లో సాంప్రదాయబద్ధంగా స్నానాన్ని ఆచరించి గంగాదేవికి పూజలు చేసి, హారతులు ఇచ్చారు. పితృదేవతలను స్మరించుకుంటూ బ్రాహ్మణులకు వస్త్రదానం చేశారు. పూర్వీకులకు మోక్షమార్గాన్ని ప్రసాదించాలంటూ గంగాదేవిని ప్రార్థించారు. కుంభమేళా ప్రాంగణంలో ప్రతిధ్వనించే కీర్తనలు, నదీ సంగమం వద్ద పవిత్ర పూజల మధ్య ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో లోకేష్ దంపతులు మమేకమయ్యారు. మహా కుంభమేళా ఆధ్యాత్మిక కార్యక్రమం మాత్రమే కాదు.. ఇది భారతదేశ సాంస్కృతిక, ఆధ్యాత్మిక వారసత్వం. నమ్మకం, ఆచారాలు, ఆధ్యాత్మిక జ్ఞానంతో ముడిపడి ఉన్న శక్తిమంతమైన వేడుక. మానవత్వం, ఆధ్యాత్మికత మధ్య సంబంధాన్ని, లోతుగా నాటుకుపోయిన భారతజాతి విలువలను ప్రతిబింబిస్తుంది. పవిత్ర నదుల్లో ఆచరించే స్నానం, దానం, హృదయ పూర్వకమైన భక్తి మోక్ష మార్గాన్ని చూపిస్తాయని కోట్లాదిమంది నమ్మకం. కుంభమేళాలో స్నానాలు, పూజాధికాల అనంతరం లోకేష్ దంపతులు కాశీ విశ్వేశ్వరుని ఆలయాన్ని సందర్శించేందుకు వారణాసి బయలుదేరి వెళ్లారు.

# ఎన్సీఎఫ్ఈ వారి సహకారంతో విడ్స్ మేడిపల్లి సీఎఫ్ఎల్ ఆధ్వర్యంలో బ్యాంకు లావాదేవీలపై అవగాహన సదస్సు






**తెలుగు వెలుగు ప్రతినిధి జగిత్యాల జిల్లా:** ఆర్బిఐ వారి సహకారంతో విడ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి మేడిపల్లి సీఎఫ్ ఎల్ సెంటర్ వారిచే జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో గల కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో ఎన్ సీ ఎఫ్ ఈ (నేషనల్ సెంటర్ ఫర్ ఫైనాన్సియల్ ఎడ్యుకేషన్ )వారి సహకారంతో ఆర్థిక అక్షరాస్యత పై కృష్ణవేణి టాలెంట్ స్కూల్ పిల్లలకి అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా మేడిపల్లి విడ్స్ సీఎఫ్ ఎల్ కౌన్సిలర్ నవీన్ విద్యార్థులకు ఎడ్యుకేషన్ లోన్, విద్యాలక్ష్మి పోర్టల్,సైబర్ మోసాలు,డిజిటల్ అరెస్ట్,సుకన్య సమృద్ధి యోజన, అటల్ పెన్షన్ యోజన, ఎన్పి ఎస్ వాత్సల్య, ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన, ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమా యోజన, పీఎంఈజిపి తదితర అంశాల పట్ల వీడియోల రూపంలో చూపించి వివరించినందుకు గాను కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ విడ్స్ మేడిపల్లి సీఎఫ్ ఎల్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమం లో మేడిపల్లి సీఎఫ్ఎల్ కౌన్సిలర్లు నాగేంద్రప్రసాద్,నవీన్, మహేష్, పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బంగారు తెలంగాణ నిర్మాత బాపు కెసిఆర్ మళ్ళీ రావాలని కోరుకుంటున్న ప్రజలు

- బంట్వారం మండల కేంద్రంలో ఘనంగా తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు
- అనంతరం ప్రయాణికులకు పండ్లు పంపిణి
- మండల ప్రధాన కార్యదర్శి అల్లాపూరం శ్రీనివాస్





**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 17 తెలుగు వెలుగు :** బంట్వారం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది, అనంతరం బస్టాండ్ లోని ప్రయాణికులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి అల్లాపూరం శ్రీనివాస్ మాట్లాడుతూ పేద ప్రజల పెద్ద కొడుకు లాంటి కేసీఆర్ కాదనుకొని తప్పు చేశామని ప్రజలు బాధపడుతున్నారని, కష్టం తెలియకుండా రైతులకు అన్ని తానే చూసుకున్న కెసిఆర్ లేకపోవడంతొ రైతాంగం తో పాటు అన్ని రంగాలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, మళ్లీ కెసిఆర్ తిరిగి రావాలని ప్రజలు కోరుకు ంటున్నారన్నారు, వికారాబాద్ నియోజకవర్గంలో వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ నాయకత్వంలో మళ్లీ పూర్వ వైభవం రాబోతుందని, ప్రజా సమస్యల పైన గొంతెత్తి గర్జిస్తూ ప్రజల పక్షాన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నిలబడతారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు మబ్బు రాజు, శ్రీనివాస్, మాజీ సర్పంచులు రవి, వీరయ్య, మాజీ వార్డు మెంబెర్ అశోక్, యువనాయకులు చంద్రశేఖర్ రెడ్డి, అశోక్, శాంత్ కుమార్, లాజర్, షబ్బీర్, భీమ్ కుమార్, నర్సిములు, అశోక్, రాంచెంద్రీ, నరేష్, నగేష్, ప్రకాష్, అంజి, బల్వంత్, ప్రవీణ్, ప్రభు కుమార్, ఏలీయా, రాంరెడ్డి, రియాజోద్దీన్, ఖదీర్ పాషా, సయ్యద్ బాబా, మౌలానా, సుదర్శన్, నాగయ్య, మల్లేష్, వెంకటేశం, నజీర్, డప్పు రాజు, ప్రేమ్, ప్రదీప్, సునీల్, చేద్రయ్య పాల్గొన్నారు.

# నదీ జలాలను ఏపీ తన్నుకుపోతుంటే రేవంత్ సర్కారులో చలనం లేదు: కేటీఆర్

- ఏపీ రోజుకు 10 వేల క్యూసెక్కుల నీటిని తీసుకుపోతోందన్న కేటీఆర్
- మూడు నెలలుగా తరలించుకుపోతోందని ఆరోపణ
- కాంగ్రెస్ సర్కారు అడ్డుకోవడంలేదని ఆగ్రహం





**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి హైదరాబాద్:** తెలంగాణకు దక్కాల్సిన నదీ జలాలను ఏపీ తన్నుకుపోతుంటే రేవంత్ రెడ్డి సర్కారులో చలనం లేదని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు కుడి కాలువ ద్వారా రోజుకు 10 వేల క్యూసెక్కుల నీటిని ఏపీ తరలించుకుపోతోందని ఆరోపించారు. గత మూడు నెలలుగా ఈ తంతు జరుగుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం తమాషా చూస్తోందని కేటీఆర్ విమర్శించారు. నాడు కేసీఆర్ గోదావరి, కృష్ణా జలాల్లో ప్రతి బొట్టును కూపాడుకుంటూ బీడు భూములను సస్యశ్యామలంగా మార్చారని... కానీ కాంగ్రెస్ పార్టీ ఏడాది కాలంలోనే పంట పలాలను బీడుగా మార్చేసిందని అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు ప్రాతిపదికన తెలంగాణ ఏర్పడిందని... అలాంటి రాష్ట్రంలో ఒక్కొక్కటిగా అన్నింటినీ రేవంత్ సర్కారు నాశనం చేస్తోందని కేటీఆర్ మండిపడ్డారు. ఏపీ ప్రభుత్వం ఇప్పటికే కృష్ణా జలాల నుంచి 646 టీఎంసీల నీటిని వినియోగించుకున్నా, కాంగ్రెస్ సర్కారు అడ్డుకోవడంలేదని ఆగ్రహం వెలిబుచ్చారు

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి

- ప్రభుత్వం హెల్త్ కార్డులు ఇవ్వాలి
- మహిళ జర్నలిస్టుల కోసం రవాణా సౌకర్యం కల్పించాలి
- టిడబ్ల్యూజేఎఫ్ వికారాబాద్ జిల్లా కమిటీ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి బసవపున్నయ్య





**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 17 తెలుగు వెలుగు :** సోమవారం నాడు అనంతగిరి ఫారెస్ట్ గెస్ట్ హౌస్ లో టి డబ్ల్యూ జేఎఫ్ వికారాబాద్ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు ఎం రవీందర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి బసవపునయ్య హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న సంఘం టి డబ్ల్యూ జె ఎఫ్ సంఘం మాత్రమే అని, సంఘ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించేందుకు నిరంతరం మంత్రులను అధికారులను కలిసి జర్నలిస్టుల శ్రేయస్సు కోసం కృషి చేస్తున్నామని చెప్పారు. రైల్వే పాసుల పునరుద్ధించాలని రైల్వే నిలయం ముందు ధర్నా చేశామని, అందరికీ ఇళ్లస్థలాలు ఇచ్చేందుకు పలుమార్లు మంత్రులకు మెమోరండాలు ఇచ్చామన్నారు. హెల్త్ కార్డుల కోసం కృషి చేస్తున్నామని ఆయన అన్నారు. సమస్య పరిష్కరించే విధంగా నాయకులు కృషి చేస్తేనే మనపై నమ్మకం ఏర్పడి సంఘ అభివృద్ధి కోసం అందరూ వస్తారని అన్నారు. అందరి శ్రేయస్సు కోరుకున్న వారే నాయకత్వ స్థానంలో ఉంటారని ఆయన అన్నారు. సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయాలని జిల్లా నాయకత్వానికి ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎండి షఫీ, కమిటీ సభ్యులు బి సంజీవ్, వెంకట్ రామ్ రెడ్డి, బాలరాజు, జర్నలిస్టులు మాణిక్యం, అరుణ్, కుమార్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో మహిళా కాంగ్రెస్‌ను బలోపేతం చేయాలి

- జిల్లా మహిళా కాంగ్రెస్ కు, మహిళా విభాగంద రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీతా రావు దిశా నిర్దేశం

**తెలుగు వెలుగు జగిత్యాల ఆర్సి:** జగిత్యాల జిల్లాలో మహిళా కాంగ్రెస్ ను బలోపేతం చెయ్యాలని మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీతా రావు జిల్లా మహిళా కాంగ్రెస్ నాయకత్వానికి దిశా నిర్దేశం చేశారు. హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో సోమవారం జిల్లాలోని వివిధ హోదాల మహిళా సంఘాల బాధ్యులకు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా సునీత రావు మాట్లాడుతూ జిల్లాలో సభ్యత్వం నమోదు ప్రక్రియను వేగవంతం చెయ్యాలని సూచించారు. ప్రస్తుతం సభ్యత్వం నమోదు ఆశించిన స్థాయిలో ఉందని, కానీ దేశంలోనే తెలంగాణ మహిళ కాంగ్రెస్ విభాగం ను ముందు వరుసలో నిలబెట్టేందుకు మరింత కృషి చెయ్యాల్సిన అవసరం ఉండనే భావనతో మరింత సభ్యత్వ నమోదును పెంచాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలోని వివిధ హోదాల్లో ఉన్న మహిళా కాంగ్రెస్ బాధ్యులు తమ తమ టార్గెట్ ను పూర్తి చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమం లో కరీంనగర్, జగిత్యాల ఇంచార్జి సుగుణ, పట్టణ మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు పిప్పరి అనిత తో పాటు కోరుట్ల, మెట్ పెల్లి మహిళా కాంగ్రెస్ బాధ్యులు కవిత , హరిత, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు సోగ్రాభి పెగడపెల్లి మండల అధ్యక్షురాలు విజయలక్ష్మి పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి కరాటే పోటీలలో బంగారు పతకం సాధించిన విజ్ డమ్ విద్యార్థులు



**తెలుగు వెలుగు ప్రతినిధి రాయికల్ రూరల్ ఫిబ్రవరి 17:** రాయికల్: రాజన్నసిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలో ఆదివారం జరిగిన స్పార్క్ కుంగ్ ఫు అకాడమీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఫస్ట్ లెవెల్ ఆల్ స్టైల్ కుంగ్ ఫు కరాటే ఛాంపియన్ షిప్ లో స్పార్కింగ్ విభాగంలో పట్టణానికి చెందిన విస్డమ్ హై స్కూల్ విద్యార్థులు పడకంటి జాహ్నవి, కండ్లపల్లి శశాంక్, కండ్లపల్లి సుశాంత్ లు అత్యంత ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించారు. వీరితోపాటు దినేష్ సాహిత్య గోల్డ్ మెడల్ లాస్య ప్రియ సిల్వర్ మెడలో సాధించారు. ఈ సందర్భంగా వీరిని పాఠశాల కరస్పాండెంట్ ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి కరాటే మాస్టర్ కనుక ప్రభాకర్ ప్రవీణ్ లు అభినందించారు. భవిష్యత్తులో జాతీయస్థాయిలో గెలుపొందాలని ఆకాంక్షించారు.

## జాబితాపూర్ అట్టహాసంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

**- మాజీ ఎంపీటీసీ చిత్తరి స్వప్న శ్రీనివాస్**



**తెలుగు వెలుగు జగిత్యాల ఆర్సి:** జగిత్యాల రూరల్ మండల పరిధిలోని జాబితాపూర్ గ్రామంలో మాజీ ఎంపిటిసి చిత్తరి స్వప్న శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం బిఆర్ఎస్ అధినేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా గ్రామ కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి అభిమాన నేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కేసీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. గ్రామ శాఖ బిఆర్ఎస్ కార్యకర్తలు తాండ్ర జలంధర్, కందుల శేఖర్ గౌడ్ ,చిత్తరి సురేష్, కస్తూరి వినయ్, మారిశెట్టి రాజు, జాగిరి శ్రీను, బొమ్మ కంటి రంజిత్, ప్రసాద్, పెంట గోపి,చిత్తరి రాజిరెడ్డి, మారిశెట్టి రమేష్, అభిమాన కార్యకర్తలు పాల్గొన్నారు.

## యూనియన్ రాష్ట్ర కమిటీ తీసుకున్న నిర్ణయాన్ని ధిక్కరిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవు...

**● టియుడబ్ల్యూ జే 143 రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్కే దయాసాగర్**



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** యూనియన్ రాష్ట్ర కమిటీ తీసుకున్న నిర్ణయాన్ని ధిక్కరిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవనీ తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్కే దయాసాగర్ హెచ్చరించారు. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ 143 సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు అల్లం నారాయణ సారథ్యంలో టి జెఎఫ్ ఉద్యమ సంఘంగా ,తదనంతరం టి యు డబ్ల్యూ జే గా రూపాంతరం చెంది క్రమ శిక్షణ గల సంఘం గా ముందుకు సాగుతున్న విషయం సభ్యులందరికీ తెలిసిందే. యూనియన్ కూకట్పల్లి కార్యవర్గం రద్దయిన నేపథ్యంలో నూతన కార్యవర్గం నియామక ప్రకటన తాజాగా రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ గారు ,ప్రధాన కార్యదర్శి అస్కాని మారుతీ సాగర్ ల చేతులమీదుగా వెలువడింది. గత కమిటీ పనితీరు సరిగా లేనందున, ఇతర వ్యవహారాలను దృష్టిలో పెట్టుకొని పని చేసే బాధ్యులకు ఇక్కడ బాధ్యతలు అప్పగించాలని రాష్ట్ర కమిటీ గత కొంతకాలం క్రితమే నిర్ణయం తీసుకుంది.ఈ విషయం సభ్యులందరికీ తెలుసు .టీజేఎఫ్ ఆవిర్భావం నుంచి క్రియాశీలకంగా పనిచేస్తున్న సీనియర్ జర్నలిస్టులకు అవకాశం ఇస్తే బాగుంటుందని రాష్ట్ర కమిటీ ఒక నిర్ణయానికి వచ్చిన నేపథ్యంలో కమిటీ ప్రకట కూకట్పల్లి చెందిన యూనియన్ సీనియర్ నాయకులు రాష్ట్ర కమిటీ దృష్టికి తీసుకెళ్ళి వారికి బాధ్యతలు ఇప్పించడం జరిగింది. త్వరలో యూనియన్ మొదటి నుంచి పని చేస్తున్న క్రియాశీలక సభ్యులందరితో చర్చించి మిగతా పూర్తిస్థాయి కార్యవర్గాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాం. అయితే ఇక్కడి సంఘంలో సభ్యులుగా ఉన్న ఒకరిద్దరు ..సభ్యులు కానీ మరి కొందరిని తీసుకెళ్ళి రాష్ట్ర అధ్యక్షుల గారిని కలిసి తప్పుడు సమాచారాన్ని పోస్ట్ చేయడం జరిగింది. ఇలాంటి చర్యలు యూనియన్ నియమావళికి విరుద్ధంగా, క్రమశిక్షణ రహితంగా ఇష్టానుసారంగా అనని మాటలను అన్నట్లు ప్రచారం చేసి మానసిక ఆనందం పొందుతున్న వారిని ఎట్టి పరిస్థితిలో ఉపేక్షించేది లేదని రాష్ట్ర కమిటీ తెలియజేస్తుంది. యూనియన్ అంతర్గత వ్యవహారాలను అంతర్గతంగా చర్చించుకోవాలి తప్ప బహిర్గత పర్చి క్రమశిక్షణ ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అంతేకాకుండా యూనియన్ నియమావళికి విరుద్ధంగా సోషల్ మీడియాలో సంఘ ప్రతిష్ట దెబ్బతీసే విధంగా పోస్టులు చేస్తూ నూతన కమిటీ రద్దయినట్లు ప్రకటన చేయటం ఆక్షే పనీయం. యూనియన్ తీసుకునే నిర్ణయా నికి కట్టుబడి ఉండని వారు యూనియన్ లో స్థానం ఉండదనే విషయాన్ని తెలుసుకుంటే మంచిది. సంఘ నియమావళిని ఇదే రకంగా ఉల్లంఘించిన ఎడల వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకొని సభ్యత్వాన్ని రద్దు చేయడం జరుగుతుందననే విషయాన్ని వెల్లడిస్తూ, త్వరలోనే టీయూడబ్ల్యూజే సభ్యులుగా ఉన్న అందరం కలిసి పూర్తిస్థాయి కమిటీని నిర్మించుకుందామని ఈ ప్రాంతం నుంచి రాష్ట్ర బాధ్యులుగా కొనసాగుతున్న మేము వెల్లడిస్తున్నాము. ఈ ప్రకటన వెలువడిన తర్వాత సైతం ఎవరైనా సోషల్ మీడియా వేదిక ద్వారా తప్పుడు ప్రచారం చేస్తే తప్పనిసరిగా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరిస్తున్నాము.

## బిఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు



**తెలుగు వెలుగు ప్రతినిధి రాయికల్ రూరల్ ఫిబ్రవరి 17:** రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ ముద్దుబిడ్డ కల్వకుంట్ల చంద్రశేఖర రావు 71వ జన్మదిన సందర్భంగా సాయిబాబా దేవాలయంలో పండితులు శివశంకర శర్మ ప్రత్యేక పూజలు అర్చనలు చేశారు.. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ స్వీట్ పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షులు ప్రతాపరెడ్డి మాట్లాడుతూ మన తెలంగాణకే తొలి ముఖ్యమంత్రిగా ఎన్నికై 10 సంవత్సరాలు ప్రజలకు అనేక సేవలు చేసి ఎన్నో సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు చేసి గొప్ప ఖ్యాతిని పొందారని ఆయన అన్నారు.. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అడ్డాల వద్ద ఇసుక సప్లై చేసే వారి సమస్యలను పరిష్కరించండి...

**● ఎమ్మెల్యే గాంధీకి వినతి పత్రం సమర్పించిన బిల్డింగ్ మెటీరియల్ సప్లై అసోసియేషన్ సభ్యులు..**



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి సర్కిల్ పరిధిలో అడ్డాల వద్ద ఇసుక బిల్డింగ్ మెటీరియల్ సప్లై చేస్తున్న వారిపై పోలీసులు అక్రమ కేసులు బనాయిస్తున్నారని నిర్వాహకులు ఆందోళన వ్యక్తం చేశారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీని కలిసి వినతిపత్రం అందజేశారు. నిరుపేద వారమైన తాము గత కొంతకాలంగా అడ్డాల వద్ద ఇసుకను పోసుకొని బిల్డింగ్ మెటీరియల్ సప్లై చేస్తూ జీవనోపాధి పొందుతున్నామని చెప్పారు. ఇసుకను బిల్డింగ్ మెటీరియల్ను ట్రాక్టర్ల ద్వారా చిన్నచిన్న ఇంటి నిర్మాణాలకు సప్లై చేస్తుండగా గత రెండు మూడు రోజులుగా ఎస్ఒటి పోలీసులు మా అడ్డాలపై దాడి చేసి ట్రాక్టర్లను పట్టుకొని కేసులు పెడుతున్నారని వాపోయారు. మా కుటుంబం బాలు ఈ వ్యాపారం పై ఆధారపడి ఉన్నాయని మాకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## ఆల్విన్ కాలనీలో ఘనంగా మాజీ ముఖ్యమంత్రి బిఆర్ఎస్ వ్యవస్థాపకులు కేసీఆర్ జన్మదిన వేడుకలు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** ఆల్విన్ కాలనీ డివిజన్ యల్లమ్మ బండ లోని గోదా కృష్ణ ఫంక్షన్ హాల్ లో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు ఆధ్వర్యంలో రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో ముఖ్య అతిథులుగా కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు, కార్పొరేటర్ రోజా దేవి పాల్గొని పురోహిత బృందం, పాస్టర్ బృందం, ఇమామ్ బృందాలవారు కెసిఆర్ కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం కేక్ కట్ చేసి జి హెచ్ ఎం సి మహిళా కార్మికులకు చీరల పంపిణీ చేసి 50 మంది కార్యకర్తలతో రక్తదానం చేయించారు. హరిత హారంలో భాగంగా మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు స్వరూపా రాణి, త్రివేణి, సాయి గౌడ్, సురభి రమేష్, సిల్వర్ మునిష్, జగదీష్, రామ స్వామి, సమ్మద్,రాజు, నరేష్, లక్ష్మి గార్లు తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్నామైల్ అంజిరెడ్డిని గెలిపించాలని బిజెపి నాయకుల ప్రచారం

**తెలుగు వెలుగు ప్రతినిధి రాయికల్ రూరల్ ఫిబ్రవరి 17:** ఉమ్మడి కరీంనగర్ అదిలాబాద్ మెదక్ నిజామాబాద్ బిజెపి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి చిన్నమైల్ ని మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని రాయికల్ పట్టణ కేంద్రంలోని గ్రాడ్యుయేట్ ఓటర్లను 5 వ వార్డు లో వారి వద్దకు వెళ్లి ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి బొడుగం శ్రీకాంత్ రెడ్డి, పట్టణ కన్వీనర్ సామల సతీష్, రాష్ట్ర కార్యదర్శి కురుమ మల్లారెడ్డి, ప్రభారి కూనరపు భూమేశ్, బూత్ అధ్యక్షుడు శేఖర్, దాసరి రాజు శ్రీను తదితరులు పాల్గొన్నారు



## బీడీ కార్మికుల ఆధ్వర్యంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు



**తెలుగు వెలుగు ప్రతినిధి జగిత్యాల జిల్లా :** జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం పైడిమడుగు గ్రామంలో బీడీ కార్మికులు వినూత్నంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు.దేశంలో మొట్టమొదటి సారి తెలంగాణ రాష్ట్రంలో బీడీ కార్మికులకు పెన్షన్ ఇచ్చిన కేసీఆర్ కి ధన్యవాదాలు తెలిపి..మల్ల సారె కావాలి - కేసీఆర్ సారె రావాలి అని నినాదించారు. ఇట్టి కార్యక్రమంలో మహిళలూ, బీడీ కార్మికులు, తది తరులు పాల్గొన్నారు.

## డీఎస్సీ 2008 అభ్యర్థులకు ఎట్టకేలకు ఉద్యోగాలు..

**- ఫలించిన 16 ఏళ్ల కల..**



**తెలుగు వెలుగు న్యూస్ పెద్ద శంకరంపేట్ ఫిబ్రవరి 17:** న్యాయస్థానం ఆదేశాలతో ఎట్టకేలకు 2008లో ఉద్యోగాలు కోల్పోయిన డీఎస్సీ అభ్యర్థులు కాంట్రాక్ట్ పద్ధతిన ఉద్యోగాలను పొందారు.అభ్యర్థుల పదహారేళ్ల కల నిరీక్షణకు నేటితో మోక్షం లభించింది.. పెద్ద శంకరంపేట మండల విద్యాధికారి డి వెంకటేశం ముగ్గురికి నియామక పత్రాలు అందజేశారు. మండ ల పరిధిలోని మల్కాపూర్ గ్రామానికి నందయ్య సచిన్ కుమార్.. మచ్చుడ్ పల్లి శ్రీవాణి.. జుక్కల్‌కు కనకధారను విధుల్లో చేరడానికి నియామక పత్రాలను సోమవారం అందించారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**తెలుగు వెలుగు ప్రతినిధి రాయికల్ రూరల్ ఫిబ్రవరి 17:** స్నేహితులు కేవలం సుఖాల్లోనే కాదు కష్టాల్లో కూడా తోడుంటామని నిరూపించారు రాయికల్ మండలం రామాజీపేట గ్రామానికి చెందిన మైస ప్రశాంత్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగ అతని తో చదువుకున్న పదవ తరగతి బ్యాచ్ ఆ కుటుంబానికి తమ వంతు సహాయంగా మృతునికి కుటుంబానికి 20000 రూపాయలు ఆర్థిక సహాయం చేసే ఆదర్శంగా నిలిచారు ఈ కార్యక్రమంలో ఎనుగంటి రాజు ఆర్మూరు రవి మట్టిమల్ల శ్రీనివాస్ తిరుమల నరేష్ రాజశేఖర్ కంటే నవీన్ వేములవాడ సతీష్ తదితరులు పాల్గొన్నారు

## అనారోగ్యంతో మృతి చెందిన యువకుని కుటుంబానికి ఆర్థిక చేయూత

**తెలుగు వెలుగు ప్రతినిధి రాయికల్ రూరల్ ఫిబ్రవరి 17:** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన గుర్రం గంగారాం ఇటీవల అనారోగ్యంతో అకాల మరణం చెందారు. సోమవారం రోజున గంగారాం కుటుంబ సభ్యులకు గ్రామ యువకులు, పవర్ హాండ్స్ యూత్, ప్రవాసీలు, కులస్తులు కలిసి వారికి తోచిన విధంగా ఆర్థిక సాయం చేశారు. అందరు కలిసి చేసిన ఆర్థిక సాయం మొత్తం రూ.30,000/- ముప్పది వేల రూ.లు మృతుని కుటుంబానికి నాయకులు, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆడెపు సురేష్, పాత్రికేయులు తిరుమల శంకర్, మారంపెల్లి రవి తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం





## మన దేవాలయాల చరిత్ర చాలా పురాతనమైంది: ఫడ్నవీస్

**తిరుపతి:** మన దేవాలయాల చరిత్ర చాలా పురాతనమైందని మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్ అన్నారు. తిరుపతిలో ఇంటర్నేషనల్ టెంపుల్స్ కన్వెన్షన్ అండ్ ఎక్స్ పో ప్రారంభోత్సవంలో ఫడ్నవీస్ మట్లాడుతూ.. దక్షిణ భారత్లోని ఆలయాలు చూసి విదేశీయులు ఆశ్చర్యపోతున్నారని వెల్లడించారు. వేల ఏళ్ల క్రితం ఇలాంటి ఆలయాలు ఎలా కట్టారని విదేశీయులు అడుగుతున్నారని పేర్కొన్నారు. దేవాలయాల ప్రాంగణాల్లో ఆనాడు విద్యార్థులకు బోధన జరిగేదని గుర్తు చేశారు.

## ఫతేనగర్ డివిజన్ ప్రభాకర్ రెడ్డి నగర్‌లో ఘనంగా ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన...

**- ప్రత్యేక పూజలు చేసిన వడ్డేపల్లి రాజేశ్వరరావు**





**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని ఫతేనగర్ డివిజన్ లోని ప్రభాకర్ రెడ్డి నగర్ శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయ పునరుద్ధరణ, ఆంజనేయ స్వామి విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని రామదూత అతులిత బలధామ అంజనీపుత్ర శ్రీ వీర హనుమాన్ దివ్య దర్శనాన్ని గావించారు. వారి ఆహ్వానాన్ని మన్నించి ఆలయ పునరుద్ధరణ కార్యక్రమానికి విచ్చేసినందుకు, ఆలయ చైర్మన్ సాగర్ రాష్ట్ర ఓబీసీ మోర్చా నాయకులు బూరుగుపల్లి రామ్మోహన్ ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావుని ఘనంగా సన్మానించారు. భారతదేశం ప్రపంచంలో కర్మభూమిగా హిందూ ధర్మాన్ని కాపాడే ఏకైక దేశంగా ప్రసిద్ధి చెందిందని తెలియజేస్తూ, అదేవిధంగా ధార్మిక కార్యక్రమాలతో మనసుకు ప్రశాంతత లభిస్తుందని, ధైర్యానికి , వీరత్వానికి, పరక్రమానికి ప్రతీక మన వీర హనుమాన్ అని తెలియజేస్తూ, వారు చూపించినటువంటి మార్గంలో భక్తి భావనతో, ధైర్యసాహసాలతో సమాజంలో జీవిస్తే ఎంతటి సమస్య అయినా ఎదుర్కోవచ్చుని వడ్డేపల్లి రాజేశ్వరరావు తెలియజేశారు. ఆలయ అధ్యక్షులు కపిల్, ప్రభాకర్ రెడ్డి నగర్ అధ్యక్షులు అబ్దుల్ బాకీ, ప్రధాన కార్యదర్శి దత్తు, కూకట్ పల్లీ అసెంబ్లీ ఓబీసీ మోర్చా కన్వీనర్ సతీష్ గౌడ్, డివిజన్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి నగేష్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రాహిల్స్ నూతన అధ్యక్షుడిగా వెంకట్ నాయక్ ఎన్నిక

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** ఆల్విన్ కాలనీ డివిజన్ లోని ఇంద్ర హిల్స్ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా వెంకట నాయక్ ఎన్నికయ్యారు. శ్యామ్ రావు విజిల్ గుర్తుతో వెంకట్ నాయక్ పులి గుర్తులతో పోటీలో నిలబడగా ఆదివారం కాలనీ వార్డు కార్యాలయం లో ఉత?ండ భరితంగా జరిగిన ఎన్నికల్లో 445 ఓట్లు పోల్ అవగా చెల్లని 3 ఓట్లు తీసేయగా 147 ఓట్లు విజిల్ గుర్తుకు రాగ 296 ఓట్లు పులి గుర్తుకు రావడంతో వెంకట్ నాయక్ 149 ఓట్ల అధిక్యం తో గెలుపొందారు. అయన మాట్లాడుతూ తనపై నమ్మకం తో కాలనీ ప్రజలు ఎన్నికల్లో ఓట్లు గెలిపించినందుకు, తన గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. భాధ్యత యుతంగాకాలనీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు.



# నకిలీ విత్తనాలను పట్టుకున్నా జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు

**● ఎస్పీ కె.నారాయణ రెడ్డి**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 17 తెలుగు వెలుగు** :నమ్మదగిన సమాచారం మేరకు తేది 16.02.2025 రోజున జిల్లా టాస్క్ ఫోర్స్ ఎస్ఐ ఎం.ప్రశాంత్ వర్ధన్,టాస్క్ ఫోర్స్ టీమ్, పెద్దేముల్ పోలీస్ అధికారులు,పెద్దేముల్ వ్యవసాయాధికారి పి.పవన్ ప్రీతం లు పెద్దేముల్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఒక వ్యక్తి నాలుగు ప్లాస్టిక్ సంచులతో అనుమానాస్పదంగా కనిపించగా అతనితో పాటుగా ఉన్న సంచులను పరిశీలించగ వాటిలో ఎలాంటి లేబుల్స్ కాని, లాట్ నెంబర్, బ్యాచ్ నెంబర్స్ , తయారుచేసిన తేది,గడువు తేది ఎలాంటి సమాచారం లేకుండా పత్తి విత్తనాల ప్యాకెట్లు ఉన్నాయి ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా పత్తి విత్తనాలు ఉన్నాయి. ఇట్టి విత్తనాలను వ్యవసాయాధికారి పరిశీలించి నకిలీ పత్తి విత్తనాలు అని తెలిపినారు. ఇట్టి వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించగ అతని పేరు ఉప్పలపాటి వసంత్ రావు ఆర్ /ఓ కోనంకి గ్రామం, మర్టూర్ మండలం , బాపట్ల జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ రాష్టం అయితే అతను గత 15 సంరత్సరాల నుండి గాజుర్ కోట్ గ్రామం, గుర్మిట్కల్ తాలూకా , యాద్గీర్ జిల్లా , కర్ణాటక లో నివాసం ఉంటున్నాడు అని తెలిపినాడు. ఇట్టి సంచులలోని నకిలీ విత్తనాలను గుర్మిట్కల్ నుండి తీసుకొని వచ్చి రైతులకు అమ్మడానికి పెద్దేముల్ వచ్చానని తెలపడం జరిగింది. పంటల కాలం లో అంటే జూన్ నెలలో ఈ నకిలీ పత్తి విత్తనాలు తెచ్చే అమ్మితే పోలీస్, వ్యవసాయ అధికారుల నిఘా ఎక్కువగా ఉంటుంది అని,అందుకే ప్రభుత్వ అధికారులకు అనుమానం రాకుండా ఎక్కువ లాభాల గురించి ముందుగానే ఇట్టి నకిలీ పత్తి విత్తనాలను తీసుకొని వచ్చి అమాయక రైతులకు



ఎక్కువ ధరలకు అమ్ముతు మోసపూరితంగా లాభాలు ఆర్జిస్తాము తెలియజేయడం జరిగింది. మొత్తం 4 నాలుగు సంచులలో సుమారు 2,70,000 రూపాయల విలువ కల్గిన , 150 కేజిల నకిలీ పత్తి విత్తనాలు పంచుల సమక్షం లో పంచనామా నిర్వహించఆర్ స్వాధీనం చేసుకోవడం జరిగింది. అనంతరం టాస్క్ ఫోర్స్ అధికారులు పెద్దేముల్ పోలీస్ అధికారులు నిందితుని ప్రస్తుత నివాసం అయిన గాజుర్ కోట్ గ్రామం, గుర్మిట్కల్ తాలూకా , యాద్గీర్ జిల్లా , కర్ణాటక రాష్టం వెళ్ళి సోదాలు నిర్వహించగా అక్కడ సుమారు 7,20,000 లక్షల రూపాయల విలువ కల్గిన 4 క్వింటల్లా నకిలీ పత్తి విత్తనాలు స్వాధీనం చేసుకోవడం జరిగింది. అతని దగ్గర ఎలాంటి ప్రభుత్వ పత్రాలు కూడా లేవు.ఇట్టి వ్యక్తి పైన పెద్దేముల్ పోలీస్ స్టేషన్ పరిధిలో కేసు నమోదు చేసి అరెస్టు చేయడం జరుగుతుంది. నకిలీ పత్తి విత్తనాల వ్యాపారం చేస్తుండగా ఇతనిపైన గతంలో బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో కూడా కేసు నమోదు చేయడం జరిగింది.జిల్లా పరిధిలో నకిలీ విత్తనాలను విక్రయిస్తున్నట్లుగా సమాచారం అందింతే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని ,రైతులు నకిలీ విత్తనాల బారీన పడకుండా ముందస్తు జాగ్రత



చర్యలు తీసుకోవాలని, ఎవరైన వ్యాపారస్థులు, సంస్థలు, వ్యక్తులు నకిలీ విత్తనాలను విక్రయిస్తున్నట్లుగా సమాచారం అందితే తక్షణమే స్థానిక పోలీసులకు లేదా టాస్క్ ఫోర్స్ అధికారులకు డైల్ 100 కు సమాచారం అందించాలని. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుంది. సీజ్ చేసిన పత్తి విత్తనాల వివరాలు నాలుగు ప్లాస్టిక్ సంచులలో సుమారు 2,70,000 రూపాయల విలువ కల్గిన 150 కేజిల నకిలీ విత్తనాలు. నిందితుని నివాసం లో సుమారు 7,20,000 రపాయల విలువ కల్గిన 400 కేజి ల నకిలీ పత్తి విత్తనాలు.మొత్తం 9,90,000/- రూపాయల విలువ కల్గిన 550 కేజి ల నకిలీ పత్తి విత్తనాలు స్వాధీనం చేసుకోవడం జరిగింది.నేరస్థుని వివరాలు పర్మినేట్ అడ్రెస్ ఉప్పలపాటి వసంత్ రావు ఆర్ /ఓ కోనంకి గ్రామం, మర్టూర్ మండలం , బాపట్ల జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ రాష్టం.ప్రసెంట్ అడ్రెస్ గాజుర్ కోట్ గ్రామం, గుర్మిట్కల్ తాలూకా , యాద్గీర్ జిల్లా , కర్ణాటక రాష్టం ముందస్తు సమాచారం తో నకిలీ విత్తనాలను పట్టుకున్నా కరణ్ కోట్ ఇన్స్పెక్టర్ నగేష్,పెద్దేముల్ ఎస్ఐ శ్రీధర్ రెడ్డి,టాస్క్ ఫోర్స్ ఎస్ఐ ప్రశాంత్ వర్ధన్ సిబ్బందిని అభినందించడం జరుగుతుంద.

# ఎస్సీ వర్గీకరణ అమలు ద్వారా మాదిగ, మాదిగ అనుబంధ కులాలలో విద్యా, ఉద్యోగ రంగాల్లో అవకాశాలు పెరుగుతాయి.

**● ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అమలుకు రాష్టంలో శ్రీకారం చుట్టిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి దక్కుతుంది.**

**● సీఎం రేవంత్ రెడ్డి కి మాదిగ సమాజం తరుపున కృతజ్ఞతలు తెలిపిన మంత్రి దామోదర్ రాజనర్సింహ**

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి హైదరాబాద్:** ఎస్సీ వర్గీకరణ పై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించేందుకు క్షేత్రస్థాయి రిజర్వేషన్ల ప్రక్రియను ప్రజలకు వివరించాలి.ఎస్సీ వర్గీకరణ వల్ల ఏ కులానికి అన్యాయం జరగదు. అణగారిన కులాల్లో అసమానతలు రూపుమాపడానికే ఎస్సీ రిజర్వేషన్లను వర్గీకరిస్తున్నాం.దేశంలోనే ఎస్సీ వర్గీకరణను అమలుకు శ్రీకారం చుట్టిన తొలి రాష్ట్రంగా తెలంగాణ నిలవనుందన్నారు.ఎస్సీ వర్గీకరణ పై మాదిగ సామాజిక వర్గానికి చెందిన శాసనసభ్యులు, మాదిగ, మాదిగ అనుబంధ కులాల సంఘాల ప్రతినిధులతో జరిగిన సమావేశంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ వెల్లడి.ఎస్సీ వర్గీకరణ పై మాదిగ, మాదిగ అనుబంధ కులాల



శాసనసభ్యులు, సంఘాల ముఖ్య నాయకులతో రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హైదరాబాదు - బేగం పేట లోని టూరిజం ప్లాజా హోటల్లో నిర్వహించిన సమావేశం లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎస్సీ రిజర్వేషన్ల కోసం జరిగిన పోరాటంలో అమరులైన మాదిగ సోదరుల కుటుంబ సభ్యులను మంత్రి దామోదర్ రాజనర్సింహ ఘనంగా సన్మానించారు. ఈ సంధర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ ఎస్సీ క్లాసిఫికేషన్ పై పవర్ పాయింట్ ప్రజంటేషన్ చేసి రిజర్వేషన్ ప్రక్రియపై వివరించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు వేముల వీరేశం, తోట లక్ష్మీ కాంతారావు, డా. కవ్వంపల్లి సత్యనారాయణ, మాజీ మంత్రులు మోత్కుపల్లి నరసింహులు, చంద్రశేఖర్, మాజీ పార్లమెంట్ సభ్యులు పసునూరు దయాకర్, ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య, ప్రొఫెసర్ మల్లేశం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముంజగల విజయ్ కుమార్, మాదిగ మాదిగ ఉపకులాల ఐక్యవేదిక చైర్మన్ మేడి పాపయ్య, ప్రజా సంఘాల జేఏసీ నేత గజ్జలకాంతం, ప్రజా గాయకులు ఏపూరి సోమన్న, కృపాకర్ మాదిగ, మేరీ మాదిగ, తెలంగాణ స్టూడెంట్ పొలిటికల్ జేఏసీ చైర్మన్ చంద్రశేఖర్, కాంగ్రెస్ నాయకులు గోపి, బుల్లెట్ రాజు తదితర ముఖ్య నాయకులతో పాటు 33 జిల్లాల మాదిగ, మాదిగ అనుబంధ కులాల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# వంశీపై పీటీ వారెంట్లు !

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి హైదరాబాద్:**వల్లభనేని వంశీకి ఒక్క చిన్న చాన్స్ కూడా ఇవ్వకుండా పోలీసులు ముందుకెళ్తున్నారు. ఆయనపై కస్టడీ పిటిషన్ దాఖలు చేశారు. కోర్టు ఎన్ని రోజులు కస్టడీకి ఇస్తుందో కానీ ఆ తర్వాత అయినా ఆయన బయటకు రాకుండా పోలీసులు పీటీ వారెంట్లు రెడీ చేస్తున్నారు. ఇందు కోసం పాత కేసులన్నీ వెలికి తీస్తున్నారు. వంశీ నిందితుడిగా ఉన్న ఇతర కేసులపై కృష్ణా జిల్లా పోలీసులు దృష్టి పెట్టి వివరాలు బయటకు తీస్తున్నారు.గతంలో గన్నవరం ఎలైట్ హెూటల్ దగ్గర జరిగిన దాడి కేసు, హనుమాన్ జంక్షన్?లో షాపుల కూల్చివేత కేసుల్లో నిందితుడుగా ఉన్న వంశీని అదుపులోకి తీసుకునేందుకు పీటీ వారెంట్లు జారీ చేయనున్నారు. ఎన్నికల సమయంలో జరిగిన పలు గొడవల్లోన వంశీని నిందితుడుగా చేర్చే అవకాశం ఉంది. వంశీ నిందితుడుగా ఉన్న కేసుల్లో పీటీ వారెంట్లు సిద్ధం చేస్తున్న పోలీసులు.. నూజివీడు, గన్నవరం కోర్టుల్లో రేపు లేదా ఎల్లుండి పీటీ దాఖలు చేయనున్నారు.ఒక కేసు తరవాత ఒక కేసులో పీటీ వారెంట్లతో వంశీని కనీసం ఆరు నెలలు జైల్లో పెట్టే చాన్స్ ఉంది. అయితే ఇప్పుడు సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులోనే అసుల బెయిల రాకుండా చేయాలని అనుకుంటున్నారు. నేరుగా ఫిర్యాదు దారుడ్ని బెదిరించిన కేసు కాబట్టి..ఆయనకు బెయిల్ వచ్చే అవకాశం లేదు. అందుకే సత్యవర్ధన్ తో న్యాయమూర్తి ముందు మరోసారి వాంగ్మూలం ఇప్పించారు. మెజిస్ట్రేట్ ఎదుట సత్య వర్ధన్ 164 స్టేట్ మెంట్ రికార్డు చేయించారు. కేసు వెనక్కి తీసుకోవాలని వంశీ సత్య వర్ధన్ ను బెదిరించారని నమోదైన కేసులో తాజాగా మెజిస్ట్రేట్ ఎదుట సత్య వర్ధన్ చెప్పారు. దీంతో వంశీపై కేసు మరింత క్లిష్టంగా మారనుంది.






# బీజేపీ, కాంగ్రెస్ మధ్య కుల, మతాల పంచాయతీ!

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి హైదరాబాద్:**తెలంగాణలో మరే సమస్యలు లేనట్లుగా కాంగ్రెస్, బీజేపీలు తమ అగ్రనేతల కులాలు, మతాలపై చర్చించుకుంటున్నాయి. కులగణన చేపట్టిన తర్వాత బీఆర్ఎస్ పార్టీ బీసీ జనాభా తక్కువగా ఉందని ఆందోళనలు నిర్వహించింది. దీంతో కులగణనలో పాల్గొనని వారి కోసం రీ సర్వే చేయాలని నిర్ణయించారు. ఈ రీ సర్వే వ్యవహారం ఇప్పుడు ఎవరూ చర్చించడం లేదు. మోదీ కులం ఏమిటి.. రాహుల్ గాంధీ, కుల మతాలు ఏమిటి అన్నదానిపై మాత్రం విస్తృతంగా చర్చిస్తున్నారు.ఓ సమావేశంలో మోదీ లీగల్లీ కన్వర్టెడ్ బీసీ అని చేసిన ఆరోపణలు హైలెట్ అయ్యాయి. దీంతో బీజేపీ నేతలు ఇక తమకు ఏ పని లేదన్నట్లుగా రాహుల్ కులమతాల గురించి చర్చించడం ప్రారంభించారు. రాహుల్ మతం, కులం ఏమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. రాహుల్ ముస్లిం అని బండి సంజయ్ అంటారు. రాహుల్ గాంధీ కన్వెర్టెడ్ గాంధీ అని మరో నేత అంటారు. ఇలా రాహుల్ కుల మతాలను హాట్ టాపిక్ చేసి మాట్లాడుతున్నారు.కాంగ్రెస్ పార్టీ వీరికి కౌంటర్ ఇస్తోంది. కాంగ్రెస్ లోని కొంత మంది నేతలు దేశవ్యాప్తంగా కులగణన చేసి.. ఆ ఫాంతో రాహుల్ ఇంటికి వెళ్తే చెబుతారని బీజేపీ నేతలకు సలహాలిచ్చారు. అయితే జగ్గారెడ్డి మాత్రం రాహుల్ గాంధీ బ్రహ్మిణ్, హిందూ అని సర్టిఫికెట్ ఇచ్చేశారు. ఇలా వీరి మధ్య జరుగుతున్న చర్చలు ఇతర అంశాలను హైలెట్ కాకుండా చేస్తున్నాయి. ఈ క్రమంలో బీఆర్ఎస్ అసహనానికి గురవుతోంది. రెండు పార్టీలు డ్రామాలుడున్నాయని.. రాహుల్ గాంధీది ఏ కులం, ఏ మతం అయితే ఏంటని కవిత ప్రశ్నిస్తున్నారు.

# దేశానికి సరైన సమయంలో సరైన నేత ప్రధానిగా ఉన్నారు: తిరుపతిలో సీఎం చంద్రబాబు

- తిరుపతిలో ఇంటర్నేషనల్ టెంపుల్స్ కన్వెన్షన్ అండ్ ఎక్స్ పో
- ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో మనం చాలా ముందున్నామని వ్యాఖ్యలు




**తిరుపతి:** తిరుపతిలో అంతర్జాతీయ దేవాలయాల సదస్సు (ఇంటర్నేషనల్ టెంపుల్స్ కన్వెన్షన్ అండ్ ఎక్స్ పో)ను ప్రారంభించిన అనంతరం సీఎం చంద్రబాబు ప్రసంగించారు. దేశానికి సరైన సమయంలో సరైన నాయకుడు ప్రధానమంత్రిగా ఉన్నారని చంద్రబాబు కొనియాడారు. టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో మనం చాలా ముందున్నామని, దేశంలో యువత ఎక్కువగా ఉండడం మనకు మరో అదృష్టమని అన్నారు. 2047 నాటికి భారత్ ప్రపంచంలో ఒకటి లేదా రెండో స్థానానికి ఎదగాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. టెక్నాలజీ సాయంతో ఆలయాల్లో కార్యక్రమాలు సులభతరం అవుతున్నాయని అన్నారు. దేవుడి పేరిట సమాజానికి సేవ చేసేందుకు ఎంతో మంది ముందుకు వస్తున్నారని తెలిపారు. దేవుడికి సేవ చేయడం అన్నిటి కంటే ఎంతో గొప్పది అని పేర్కొన్నారు. తిరుమల బాలాజీ అంటే కోట్ల మంది భక్తులకు నమ్మకం, ప్రగాఢ విశ్వాసం అని వివరించారు. ఏపీలోని దేవాలయాల్లో మౌలిక వసతులు పెంచామని వెల్లడించారు. ఏడు నెలల్లోనే దేవాలయాలకు రూ. 134 కోట్లు ఖర్చు చేశామని చెప్పారు. రాష్ట్రంలోని అర్చకులకు వేతనాలు, వేద పాఠశాలలకు నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. ప్రముఖ ఆలయాలకు కమిటీలు ఏర్పాటు చేసి కార్యక్రమాల నిర్వహణ చేపడుతున్నామని వివరించారు. దేవాలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలే కాదు... ప్రధాన ఆదాయ వనరులు కూడా అని అభిప్రాయపడ్డారు. దేశాభివృద్ధిలో టెంపుల్ టూరిజం ప్రధాన పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రస్తుతం కాలంలో అందరూ ఆధ్యాత్మికత వైపు అడుగులు వేస్తున్నారని పేర్కొన్నారు. ఎందరో భక్తులు రూ.కోట్లలో విరాళాలు ఇస్తున్నారని వెల్లడించారు. విరాళాలను విద్య, వైద్యం, ఇతర సేవా కార్యక్రమాలకు వినియోగిస్తున్నామని తెలిపారు. ఏపీలోని దేవాలయాలకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని, దేవాలయాల్లో పచ్చదనం పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. తిరుమలలో 75 శాతం పచ్చదనం ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. మన సంస్కృతి, వారసత్వ పరిరక్షణలో ఆలయాలది ప్రధాన పాత్ర అని తెలిపారు. నాడు ఎన్టీఆర్ ఏపీ దేవాలయాల్లో అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారని చంద్రబాబు గుర్తుచేశారు. ఇవాళ నిత్యం లక్షల మంది అన్న ప్రసాదం స్వీకరిస్తున్నారని వివరించారు. దేశ విదేశాల్లో వెంకటేశ్వరస్వామి ఆలయాలు పెరుగుతున్నాయని, ఇంకా పెరగాలని ఆకాంక్షించారు. ఏపీలో దేవాలయాల సర్క్యూట్ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే 50,000 పైగా ప్రభుత్వ ఉద్యోగాలు

- ఫోర్త్ సిటీతో హైదరాబాద్ ఖ్యాతి మరింత పెరుగుతుంది
- సీఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనతో ఎన్నో కంపెనీల రాక
- కంపెనీల ఏర్పాటుతో యువతకు ఉపాధి అవకాశాలు
- కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో యువత చేరిక



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతోనే 50 వేల ఉద్యోగాలు నోటిఫికేషన్ వేసి నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర యువత ఉందని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై సోమవారం ఎస్ఎస్ఆర్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి శేరి సతీష్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి దావోస్ కు వెళ్లి లక్షలాది కోట్ల రూపాయల పెట్టుబడులు తీసుకువచ్చారన్నారు. విదేశీ కంపెనీలు రాష్ట్రంలో ఏర్పాటు చేయడం వల్ల యువతకు ఉపాధి రంగాల్లో అవకాశాలు కాంగ్రెస్ పార్టీలో చేరిన యువతకు సముచిత స్థానం లభిస్తుందని ఈ సందర్భంగా శేరి సతీష్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శేరి భువన్ రెడ్డి,పీటర్ వీరా, నాయక్, సాయి, గణేష్,లోకేష్, అరవింద్, అశోక్, వెంకీ, దినేష్,సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 17 తెలుగు వెలుగు :** సోమవారం కల్లెక్టరేట్ సమావేశము హాలు నందు ఏర్పాటు చేసిన ప్రజా వాణి సందర్భంగా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు 98 పిర్యాదులు సమర్పించారని, వాటిలో ధరణి కి సంబంధించిన భూ సమస్యలు, ఆసరా పెన్షన్లు , ఇరిగేషన్ , భూ సర్వే ఇతర సమస్యలకు సంబంధించి దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. మండలాలకు సంబంధించిన పలు గ్రామాల ప్రజలు ఇచ్చిన భూ సమస్యలపై పిర్యాదులను పరిశీలించారు. ఆన్లైన్ రికార్డు చెక్ చేసి, ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేసి రిపోర్ట్ పంపించాలని అధికారులకు ఆదేశించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన పిర్యాదులను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలనీ ఆదేశించారు. భూ సమస్యలకు సంబంధించిన పిర్యాదులను సంబంధిత అధికారులకు పంపి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని పిర్యాదు దారులకు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్తానిక సమస్తలు సుదీర్, ఆర్ డి ఓ వాసు చంద్ర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్బీ నగర్ డీసీపీపై కాంగ్రెస్ నేత మధుయాష్కీ తీవ్ర ఆగ్రహం

- డీసీపీ తీరును ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళతానన్న మధుయాష్కీ
- డీసీపీ శాంతిభద్రతలపై పార్ట్ టైమ్‌గా పని చేస్తున్నారని ఎద్దేవా
- డీసీపీ ఇప్పటికైనా తీరు మార్చుకుంటే మంచిదని హితవు



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి హైదరాబాద్:** హైదరాబాద్‌లోని ఎల్బీ నగర్ డీసీపీ వ్యవహారశైలిపై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మధుయాష్కీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళతానని ఆయన తెలిపారు. ఎల్బీనగర్ డీసీపీ పూర్తి సమయం ల్యాండ్ సెటిల్మెంట్లలో నిమగ్నమయ్యారని విమర్శించారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం మాత్రం పార్ట్ టైమ్‌గా పని చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఎల్బీనగర్ డీసీపీ ఇప్పటికైనా తన ప్రవర్తనను మార్చుకోవాలని మధుయాష్కీ సూచించారు. ఒకవేళ డీసీపీ తన తీరును మార్చుకోకపోతే ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటారని ఆయన హెచ్చరించారు. మధుయాష్కీ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎల్బీ నగర్ నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన విషయం తెలిసిందే

## తెలంగాణలో ముఖ్యమంత్రి మార్పుపై కాంగ్రెస్ ఓబీసీ నేత కీలక వ్యాఖ్యలు

- నాలుగేళ్లూ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉంటారని స్పష్టీకరణ
- భవిష్యత్తులో కాంగ్రెస్ నుండి బీసీ నాయకుడు ముఖ్యమంత్రి అవుతారని వెల్లడి
- స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 46 శాతం రిజర్వేషన్ ఇస్తామని హామీ

**తెలుగు వెలుగు ప్రతినిధి హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం ముఖ్యమంత్రి పదవిలో ఎలాంటి మార్పు ఉండదని, కానీ భవిష్యత్తులో తమ పార్టీ నుండి బీసీ నాయకుడు ముఖ్యమంత్రి అవుతారని ఏఐసీసీ ఓబీసీ విభాగం అధ్యక్షుడు అజయ్ సింగ్ యాదవ్ అన్నారు. రాబోయే నాలుగేళు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా కొనసాగుతారని స్పష్టం చేశారు. ఈరోజు ఆయన ఢిల్లీలో మాట్లాడుతూ, తెలంగాణకు మున్ముందు బీసీ నాయకుడు ముఖ్యమంత్రి అవుతారని అన్నారు. భవిష్యత్తు అంతా బీసీలదే అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన కులగణన దేశంలోని అన్ని రాష్ట్రాలకు కనువిప్పు కలిగిస్తుందని ఆయన అన్నారు. బీసీలకు ఇదొక గేమ్ ఛేంజర్ అని వ్యాఖ్యానించారు. దేశంలోని అన్ని ప్రభుత్వ ఉన్నత స్థానాల్లో ఓబీసీలు లేరని, అన్ని పోస్టులలో కూడా అగ్ర కులాల వారే ఉన్నారని అన్నారు. దేశంలో 1 శాతం ఉన్న అగ్రకులాల చేతుల్లో 40 శాతం దేశ సంపద ఉందని ఆయన విమర్శించారు. అన్నింటా అన్ని కులాలకు సమ ప్రాధాన్యం దక్కాలని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం త్వరలో తీసుకురానున్న బీసీ రిజర్వేషన్ బిల్లును 9వ షెడ్యూల్‌లో చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 46 శాతం, మైనార్టీలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ బలహీనుల వైపు నిలబడుతుందని ఆయన అన్నారు. తాము ఎప్పుడూ ఓబీసీలకు వ్యతిరేకం కాదని ఆయన అన్నారు.






## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**తెలుగు-వెలుగు పెబ్బేరు:** బారాస అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలు కొత్త సుగర్ లో ఘనంగా నిర్వహించారు.కొత్త సుగుర్ గ్రామంలో మాజీ సర్పంచ్ జూదం వెంకటేష్ ఆధ్వర్యంలో కేక్ కోశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ సాధించడంతోపాటు తెలంగాణ రూపురేఖలను మార్చేసిన ఘనత కేసిఆర్ కే దక్కుతుందన్నారు. తెలంగాణకు మార్గదర్శి, జాతిపిత కెసిఆర్ అని ఆయన అభివర్ణించారు. తెలంగాణ ఉన్నంతకాలం ఆయన చేపట్టిన కార్యక్రమాలు చిరస్థాయిగా నిలుస్తాయని కొనియాడారు. సమాజంలోని అన్ని వర్గాలు కెసిఆర్ ప్రభుత్వం హయాంలోని లబ్ధి పొందాయన్నారు. బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు,రాంబాబు,బి ఆర్ఎస్ నాయకులు జయ్యాన్న, ఆంజనేయులు, బిసన్న ,హనుమాన్న, మహేష్,భాస్కర్, రాజేష్,కురుమూర్తి, ధర్మరాజు,నరేష్, మహేందర్,మహేష్,గ్రామ యువకులు ప్రజలు పాల్గొన్నారు.

## శివశక్తి ట్రేడర్స్ ప్రారంభించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 17 తెలుగు వెలుగు:** వికారాబాద్ మున్సిపల్ పరిధి కొత్తగాడి సమీపంలో సోమవారం నాడు శివశక్తి ట్రేడర్స్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన తెలంగాణ శాసనసభాపతి, వికారాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ ఒక ఇల్లు కట్టాలంటే సిమెంటు,సీకు, డస్ట్ , కంకర,కావాలి ఈ మెటీరియల్ అన్ని ఒకే చోట ఉండడం, హెూల్ సేల్ ధరకే అందరికీ అందుబాటులో ఉండేటట్లు పెట్టారు. లంకల శ్రీనివాస్ రెడ్డి శివశక్తి ట్రేడర్స్ ముందు రోజుల్లో మంచిగా పై స్థాయికి ఎదగాలని కోరుకుంటున్నాను. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు అర్ధ సుధాకర్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు రామచంద్రయ్య, సర్పరాజ్, లంకల శ్రీనివాస్ రెడ్డి, వైద్యనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ ఘనంగా జన్మదిన వేడుకలు

- మోమినికలన్ గ్రామ అధ్యక్షుడు ఎండి ఆమేర్



**వికారాబాద్ జిల్లా ఫిబ్రవరి 17 తెలుగు వెలుగు:** దారుర్ మండలంలోని మోమినికలన్ గ్రామంలో కెసిఆర్ పుట్టినరోజు ఘనంగా నిర్వహించారు, గ్రామంలో ఉన్నటువంటి పాఠశాల విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు, గ్రామ సమక్షంలో బి ఆర్ఎస్ నాయకులు గ్రామంలో కేక్ కట్ చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలను లెక్కచేయకుండా ఢిల్లీతో పొట్లాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించాలని అన్నారు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి గా బాధ్యతలు స్వీకరించి కెసిఆర్ గడిచిన 10 సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలో ప్రథమ స్థానంలో నిలబెట్టారని అన్నారు,గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎండీ ఆమెర్ ,రాజు గుప్తా రవీందర్ రెడ్డిమునిరోద్దిన్,మాణిక్యం,ప్రభు గుప్తా, అలిసాహెబ్ ముజ్జు కలీమొద్దీన్, లింగారెడ్డి, దామోదర్రెడ్డి, సాయిరెడ్డి,నర్సింహా శ్రీనివాస్,వినయ్,ప్రభాకర్,రాజేష్ మోసిన్, అంజిలయ్య,ఖాజాపాష, రవీందర్ రెడ్డి, తదిరులు పాల్గొన్నారు.





## శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారికి నిత్యకళ్యాణం

**మఠంపల్లి:** సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మట్టపల్లి మహాక్షేత్రం నందు సోమవారం శ్రీ స్వామి వారికి నిత్య కళ్యాణం దేవాలయ అర్చకులు అద్దేపల్లి లక్ష్మణాచార్యులు, ఫణిభూషణ మంగాచార్యులు, పద్మనాభా చార్యులు, లక్ష్మీనరసింహ మూర్తి వార్లచే శాస్త్రోతముగా నిర్వహించ బడినది. ఈ కల్యాణంలో పాల్గొన్న దంపతులు నోముల వెంకట సుబ్బారావు నాగేశ్వరి దంపతులు అను వారలు పాల్గొన్నారు.

## శ్రీరామ సేన జాతీయ అధ్యక్షుడు ప్రమోద్ ముర్తలిక్‌కు రమణారావు శుభాకాంక్షలు



**హైదరాబాద్, ఫిబ్రవరి 17 :** ఇటీవల కర్ణాటక రాష్ట్రంలోని బెల్గోవ్‌లోని బెల్గాం క్లబ్‌లో అన్నా సాహెబ్ పాటిల్ కుమారుడు శివం గౌడ వివాహం కోమల్‌తో జరిగిన సందర్భంగా శ్రీరామ సేన జాతీయ అధ్యక్షుడు ప్రమోద్ ముర్తలిక్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు సీనియర్ జర్నలిస్ట్ లయన్ డాక్టర్ కేవీ రమణారావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తనతో పాటు ఉదయ్ కుమార్, శంకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, లింగం, రవి, జయ తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించినట్లు లయన్ డాక్టర్ కేవీ రమణారావు పేర్కొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి పుట్టినరోజు వేడుక

### - పాల్గొన్న మాజీ మేయర్ అజయ్ యాదవ్, కొత్త కిషోర్ గౌడ్, భూక్య సుమన్





**మేడ్చల్ మల్కాజ్గిరి, ఘట్కేసర్, ఫిబ్రవరి 17:** మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి జన్మదినం పురస్కరిం చుకొని వారి నివాసంలో జరిగిన జన్మదిన వేడుకల్లో బోడుప్పల్ నగరపాలక సంస్థ ప్రముఖులు తోటకూర అజయ్ యాదవ్, పోగుల నరసింహారెడ్డి, కొత్త కిషోర్ గౌడ్, భూక్య సుమన్, కొత్త చందర్ గౌడ్, చీరాల నరసింహ, రంగ బ్రహ్మన్న గౌడ్, జక్కా రాములు, రాపోలు ఉపేందర్, సునీల్, తదితరులు పాల్గొని శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## కొన్నేలో అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన కోడూరు శివకుమార్ గౌడ్

**బచ్చన్నపేట పిబ్రవరి 17 :**-మండలంలోని కొన్నే గ్రామానికి చెందిన బడకోలు రమేష్ రెడ్డి అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని ఆ గ్రామానికి చెందిన సామాజిక సేవకుడు కోడూరు శివకుమార్ గౌడ్ పరామర్శించి వారికి మనోధైర్యం చెప్పి అత్యక్రియల గాను ఐదువేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఆర్థిక సాయం అందించినందుకు కోడూరు శివకుమార్ గౌడ్ ను గ్రామస్తులు అభినందించారు ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు ఉమ్మెంతల అనంతరెడ్డి, వంచ కిష్టారెడ్డి, పంచ లింగారెడ్డి, బడకోలు లింగారెడ్డి, ఉప్పల్ రెడ్డి, లింగాల శ్యాంసుందర్ రెడ్డి, మల్లారెడ్డి, మైపాల్ రెడ్డి, క్రాంతి రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



## టేక్మాల్ మండల్‌లో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు...





**తెలుగు వెలుగు ప్రతినిధి టెక్మాల్ మండల్ ఫిబ్రవరి 17:** తెలంగాణ రాష్ట్ర ప్రదాత జన హృదయ నేత,తెలంగాణ జాతిపిత, తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన సందర్భంగ కేక్ కట్ చేసి ఈ కార్యక్రమంలో టేక్మాల్ మండల్ బి ఆర్ ఎస్ నాయకులు మండల ప్రెసిడెంట్ భక్తుల వీరప్ప కోపరేట్ చైర్మన్ యశ్వంత్ రెడ్డి మాట్లాడుతూ చావు నోట్లో తలపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి ప్రగతి పథంలో ముందుకు దూసుకెళ్తూ దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రంగా నిలిపిన కల్వకుంట్ల చంద్రశేఖర రావుకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మళ్లీ ముఖ్యమంత్రి పదవి చేపట్టి ప్రజలకు అండగా ఉండాలని కోరారు. కెసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ శ్రేణులు అందరూ ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటారని కూడా తెలియజేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పెన్షన్లు రైతు బంధు సంక్షేమ పథకాలు పథకాలు అందక ప్రజలు ఆఫీసులో చుట్టూ తిరుగుతూ ఎంతో ఇబ్బంది పడుతున్నారని ప్రజలు కాంగ్రెస్కు ఎందుకు ఓటు వేశామని బాధపడుతూ మల్లి కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉండాలని కోరుకుంటున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో నాకోటి భాస్కర్ సిద్దన్న రాములు రమేష్ నాయక్ మోహన్ నాయక్ సలీం మతిన్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు ప్రవేట్ స్థలంలో... నిర్మాణం ప్రభుత్వం భూమిలో... ఇది ఎలా సాధ్యం...

### ● రాష్ట్ర బిజెపి ఓబీసీ లీగల్ సెల్ కన్వీనర్ చేదురుమళ్ళ శ్రీనివాస్ గౌడ్



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** అనుమతులు సర్వే నెంబర్ 32 చూపిస్తూ నిర్మాణము సర్వే నెంబర్ 57 శంషుగూడ కూకట్పల్లిలో చేయడంపై జిహెచ్ఎంసి అధికారులకు మరియు అడిషనల్ కలెక్టర్ కు రాష్ట్ర బిజెపి ఓబీసీ లీగల్ సెల్ కన్వీనర్ చేదురుమల్లి శ్రీనివాస్ గౌడ్ ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ సర్వే నెంబర్ 32, షంషిగూడ గ్రామం, కూకట్పల్లి సర్కిల్ పరిధిలోని అల్లుని కాలనీ డివిజన్లో గల ఎల్లమ్మబండలో సదరు ఓ మహిళ 737 చదరపు గజాలలో ఐదంతస్తుల రెసిడెన్షియల్ నిర్మాణం కోసం జిహెచ్ఎంసీ నుంచి అనుమతులు (006663/%+ఎవీజ/3186/ఖూా%2/2024) తీసుకోవడం జరిగిందన్నారు. కానీ ప్రస్తుతం నాలుగంతస్తుల భవన్ నిర్మాణం జరుగుతున్న ప్రాంతం మాత్రం రికార్డుల ప్రకారం ప్రభుత్వ భూమి అని చూపించడం చర్చనీయాంశంగా మారిందన్నారు. అనుమతులు మాత్రం ప్రైవేటు సర్వేనెంబర్32 తీసుకొని నిర్మాణం మాత్రం ప్రభుత్వ భూమి సర్వే నెంబర57/పి జరుగుతున్న కూడా రెవెన్యూ అధికారులు కానీ మున్సిపల్ అధికారులు కానీ ఎలాంటి చర్యలు తీసుకోకుండా సహకరించడం పలు సందేహాలకి అనుమానాలకు తావిస్తోందని ఆరోపించారు. ముఖ్యమైన విషయం ఏమనగా అనుమతులు ప్రవేట్ సర్వేనెంబర్ 32 లో చూపిస్తూ, జిహెచ్ఎంసి నుంచి నిర్మాణ అనుమతులు పొందడం కాకుండా ప్రభుత్వ సర్వే నెంబర్లు 57/పి నిర్మాణం గత ఆరు నెలలుగా జరుగుతుందనీ అంటే రెవెన్యూ అధికారులు వారికి అనుకూలంగా రెవెన్యూ స్కెచ్ ప్లాన్ అయిన ఇచ్చి ఉండాలి? లేదంటే అనుమతులు ప్రైవేట్ భూముల్లో తీసుకొని ప్రభుత్వ భూములు నిర్మాణం జరుగుతుందంటే మున్సిపల్ రెవెన్యూ అధికారులు సహకరించడం వల్లనే ఇది సాధ్యమవుతుంద నీ ఆరోపించారు. కావున నిర్మాణం జరుగుతున్న ప్రాంతం ప్రభుత్వ సర్వేనెంబర్ 57లో వస్తుంది కాబట్టి తక్షణమే రెవెన్యూ మున్సిపల్ అధికారులు నిర్మాణం జరుగుతున్న ప్రదేశాన్ని పరిశీలించి అవసరమైతే జాయింట్ సర్వే చేసి ప్రభుత్వ భూమిని గుర్తించి అక్రమ నిర్మాణ అనుమతులు రద్దు చేయడం కాకుండా ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాన్ని కూల్చివేసి మరియు ప్రభుత్వ భూమి అక్రమించుకుని అక్రమా అనుమతులు పొందడమే కాకుండా నిర్మాణము చేస్తున్న వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని మరియు ప్రభుత్వ భూమిని కాపాడి ప్రజా ప్రయోజనాల కోసం వినియోగించాలని చేదురుమల్లి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు.

## ఉద్యమకారుల సంక్షేమానికి కృషి చేయాలని మంత్రికి వినతి పత్రం

**పెద్దపల్లి,17(తెలుగు వెలుగు):** పెద్దపెల్లి జిల్లా కేంద్రానికి విచ్చేసిన రాష్ట్ర ఐటీ , పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దూదిళ్ళ శ్రీధర్ బాబుని శాసనసభ్యులు విజయ రమణ రావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ , అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ బానుప్రసాద్ , ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి బొకే అందజేసి తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమానికి కృషి చేయాలని వినతి పత్రం అందజేసిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ మరియు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం గల్లీ నుండి ఢిల్లీ రాక తొలి , మలిదశ ఉద్యమంలో పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారులు అందరికీ ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం తగిన న్యాయం చేయాలని ఎన్నికల్లో ఇచ్చిన హామీ 250 గజాల ఇంటి స్థలాన్ని అందరికీ వర్తింపచేయాలనికేవలం ఎఫ్ఐఆర్ ఉన్న వాళ్ళకి కాకుండా ఉద్యమాన్ని ఉవ్వెత్తిన లేపి నష్టపోయిన ఉద్యమకారులను కూడా గుర్తించి అందరికీ న్యాయం చేయాలని కోరారు తెలంగాణ రాష్ట్రం వస్తేనే మన నీళ్లు , నిధులు , నియామకాలు మనకు వస్తాయని తమ జీవితాలను త్యాగం చేసి ఉద్యమంలో 13 ఏళ్లు అన్ని పక్కన పెట్టి కేవలం తెలంగాణ రాష్ట్రం కోసమే పని చేశామని అన్ని రకాలుగా నష్టపోయి జీవితాలే భారంగా ఉద్యమకారులు అందరు బతుకుతున్నారని వారి బ్రతుకులు చూసిన ఎఐసిసి అగ్ర నాయకురాలు తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ మేనిఫెస్టోలో ఉద్యమకారుల గురించి ఆలోచించి వారికి భూమి, పెన్షన్ ఇస్తామని చెప్పడం హర్షణీయమని చెప్పారు ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం ,సీఎం రేవంత్ రెడ్డి మీదనే ఉద్యమకారులు అందరూ ఆశలు పెట్టుకున్నారని వెంటనే ప్రభుత్వం ఉద్యమకారుల గురించి ఆలోచించి వారికి న్యాయం చేయాలని కోరారుఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం , ఉత్తర తెలంగాణ కన్వీనర్ బత్తుల శంకర్ , రాష్ట్ర కార్యదర్శి కందుల సదాశివ్ , కాసరపు ఐలయ్య గౌడ్ , బోగె సురేష్ , జనగామ రవి , గోగుల రాజిరెడ్డి , దబ్బట చంద్రకళ , అట్టి పెల్లి రాజు , గాజుల శివ శంకర్ , జంగెం కొమురయ్య , కొడూరి రాజవీర్ గౌడ్ ,జిన్క సంతోష్ , తొట్లా రాములు , అమ్ముల మల్లయ్య , పత్తి తిరుపతి రెడ్డి ,ఓదెల రాజు , రౌతు సందీప్ , కంకటి శ్రీనివాస్, పెంచాల మల్లయ్య , దామ సది తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద నగర్‌లో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** తెలంగాణ రాష్ట్ర ప్రదాత జన హృదయ నేత,తెలంగాణ జాతిపిత, తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన సందర్భంగా వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు ఎమ్మెల్సీ నవీన్ తో కలిసి చిత్తరమ్మ దేవాలయం నందు పూజలు చేసి మొక్కలు నాటి కేక్ కట్ చేసి అనంతరం రిక్షా పుల్లర్స్ ప్రభుత్వ పాఠశాలలో నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మాట్లాడుతూ చావు నోట్లో తలపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి ప్రగతి పథంలో ముందుకు దూసుకెళ్తూ దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రంగా నిలిపిన కల్వకుంట్ల చంద్రశేఖర రావుకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మళ్లీ ముఖ్యమంత్రి పదవి చేపట్టి ప్రజలకు అండగా ఉండాలని కోరారు. కెసిఆర్ నాయకత్వంలో టిఆర్ఎస్ శ్రేణులు అందరూ ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటారని కూడా తెలియజేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పెన్షన్లు రైతు బంధు సంక్షేమ పథకాలు పథకాలు అందక ప్రజలు ఆఫీసులో చుట్టూ తిరుగుతూ ఎంతో ఇబ్బంది పడుతున్నారని ప్రజలు కాంగ్రెస్కు ఎందుకు ఓటు వేశామని బాధపడుతూ మల్లి కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉండాలని కోరుకుంటున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గొట్టుముక్క పెద్ద భాస్కరరావు, మాచర్ల భద్రయ్య, వేముల ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## నేటి కూటమి విజయానికి ఆనాడు అనపర్తి టిడిపి శ్రేణులు చూపిన చొరవే: ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి



**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** అనపర్తిలో చంద్రబాబు చేసిన హిస్టారికల్ రోడ్ షో కి నేటి(సోమవారం)తో రెండేళ్లు పూర్తయిన సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఇది అనపర్తి నియోజకవర్గం లోని కాక యావత్ ఆంధ్ర ప్రదేశ్ చరిత్రలోనే ఇది చారిత్రాత్మకమైన రోజని అన్నారు. నాడు పోలీసులు దుర్మార్గంగా వ్యవహరించి సాక్షాత్ జెడ్ ప్లస్ కేటగిరి కలిగిన చంద్రబాబును అడ్డగించడమే కాకుండా ఏడు కిలోమీటర్లు నడిపించడం జరిగిందని ఎమ్మెల్యే నల్లమిల్లి తెలిపారు.చరిత్రలో ఎప్పుడు లేని విధంగా ఏకంగా పోలీసులే ధర్నాకు కూర్చోవడం విశేషమని ఎమ్మెల్యే నల్లమిల్లి అన్నారు. ఆ రోజున ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమానికి చంద్రబాబు నాయుడు నియోజకవర్గానికి రావడం దానిని అడ్డుకునేందుకు అప్పటి ఎమ్మెల్యే ఒత్తిడి, వైసీపీ నాయకుల ప్రోద్బలంతో అడ్డుకునేందుకు పోలీసులు విశ్వప్రయత్నం చేయడం టిడిపి శ్రేణులు పోలీసుల దౌర్జన్యాలను ఎదిరించి సభని విజయవంతం చేయడం జరిగిందని ఎమ్మెల్యే నల్లమిల్లి చెప్పారు. అప్పటికి టిడిపి లో కొంత స్తబ్దత, పోలీసుల దౌర్జన్యాల పట్ల కొంతమందికి భయం ఉన్నప్పటికీ నియోజకవర్గ టిడిపి శ్రేణులు సూపిన తెగువతో ఏపీ టీడీపీ శ్రేణుల్లో ఉత్సాహం మొదలైందని ఎమ్మెల్యే తెలిపారు. ఇటువంటి సందర్భంలో నాటి సంఘటనను ఒకసారి విజ్ఞప్తికి తెచ్చుకుని నాడు టిడిపి శ్రేణులు చూపించిన చొరవ గుర్తు చేసుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే చెప్పారు. సత్య ప్రమాణం, నా అరెస్ట్, చంద్రబాబును నడిపించడం ఇలా అనేక సంఘటనలు నియోజకవర్గ చరిత్రలో నిలిచిపోయే ముఖ్య ఘటనలని ఈ విధంగా మేము అధికారంలోకి రావడానికి ఇటువంటి చర్యలతో తన వంతు కృషి చేసిన సూర్యనారాయణ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాంటూ నాటి సంఘటనలో ఎదురొడ్డి పోరాడిన ప్రతి ప్రతి టిడిపి కార్యకర్తకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని ఎమ్మెల్యే నల్లమిల్లి అన్నారు. టిడిపి మండల అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను), కర్రి వెంకటరామారెడ్డి, సర్పంచ్ గొల్లు హేమ తులసి, మామిడి శెట్టి శ్రీను తదితరులు ఉన్నారు.

## పసుపు క్వింటాలుకు రూ.15 వేలు గిట్టుబాటు ధరను కల్పించాలి

### ● తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి డిమాండ్

**కోరుట్ల, ఫిబ్రవరి 17(తెలుగు వెలుగు):** రైతులు ఆరుగాలం కష్టపడి పం డించిన పసుపు పంటకు క్వింటాలు కు రూ.15వేల గిట్టుబాటు ధరను కల్పించి ఆదుకోవాలని తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి డిమాండ్ చేశారు. మెట్ పల్లిలో సోమవారంనాడు వి లేకరులతో మాట్లాడుతూ ఆరు గాలం కష్టపడి చెమటోడ్చి పండిం చిన పసుపు పంటకు గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతులు కన్నీరు మున్నీరవుతున్నారని పేర్కొన్నా రు. ఇప్పటికే అకాల వర్షాలుప్రకృతి వైపరీత్యాల కారణంగా పసుపు ది గుబడి తగ్గి తీవ్ర నష్టం వాటిల్లిందని రైతులు మానసిక ఆవేదనకు గుర వుతుండగా దానికి తోడు ప్రస్తుత మార్కెట్లో క్వింటాలుకు సగటు ధర రూ.7వేల నుండి 10,800 రుపా యల వరకు దాటని పరిస్థితి ఎదు రైందని ఆవేదన వ్యక్తం చేశారు. చె మటోడ్చి పండించిన పసుపు పంట కు మార్కెట్లో ఆశించిన ధర అంద ని ద్రాక్షగానే మిగిలిపోయిందనీ పె ట్టుబడి కూడా రాని దయనీయ ప రిస్థితులతో రైతులు కొట్టుమిట్టా డుతున్నందున ప్రభుత్వం మద్దతు ధర కల్పించి రైతులను ఆదుకోవా లని అన్నారు. పంట సాగుకు పె ట్టిన పెట్టుబడులు రాకపోగా అప్పు లే మిగులుతున్నందున పసుపు పంట సాగు నుండి రైతులు తప్పు కునే దుర్భర పరిస్థితులు ఏర్పడ్డా యని ఆవేదన వ్యక్తం చేశారు.రైతు దేశానికి వెన్నుముక అయినందున అలాంటి రైతు కష్టాలపాలు అయి తే దేశం కన్నీరు పెట్టుకోవాల్సిన ప రిస్థితి ఏర్పడుతుందన్నారు. రైతు సమస్యలను పరిష్కరించాల్సిన ప్ర భుత్వాలు పట్టిపట్టనట్లుగా వ్యవ హరిస్తూ కనీస గిట్టుబాటు ధర ఇ వ్వకుండా రైతులతో చెలగాట మాడుతోందని ధ్వజమెత్తారు. ప సుపు రైతులు ఒకవైపు దిగుబడి రాక గిట్టుబాటు ధర లేక సతమ తమవుతుంటే కొందరు దళారులు నిట్టనిలువునా దోచుకుంటున్నారని తెలిపారు. పసుపు పంటకు గిట్టు బాటు ధర లేక ప్రతి ఏడాది ఏడా దికి సాగు విస్తీర్ణం క్రమేణా తగ్గుతోం దన్నారు. ప్రభుత్వ యంత్రాంగం మే లుకొని పసుపు పంటకు రూ.15 వే ల గిట్టుబాటు ధరను కల్పించేలా చ ర్యలు తీసుకోని పసుపు రైతులను ఆదుకోని న్యాయం చేయాలని తె లంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అ ధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రైతు ఐక్యవేదిక నా యకులు కొండ రవీందర్ రాధారపు దేవదాస్ తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
మంగళవారం, 18 ఫిబ్రవరి 2025



# అంగన్వాడీలకు వేతనాలు పెంచాలి

● అంగన్వాడి వర్కర్లకు గ్రాడ్యుటి అమలు చేయాలి



**పులివెందుల రూరల్ ఫిబ్రవరి 17(తెలుగు వెలుగు):** రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న అంగన్వాడి సమస్యల సమ్మెలో భాగంగా సోమవారం పులివెందుల పట్టణంలో మినీ సెక్రెటరీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని గ్రాడ్యుటి అమలు చేయాలని మినీ అంగన్వాడి సెంటర్లను మెయిన్ సెంట్రల్ గా మారుస్తూ జీవో విడుదల చేయాలని పులివెందుల ఆర్డీవో చిన్నయ్యకు,సిడిపిఓ శ్రీలతకు పులివెందుల సిఐటియు అనుబంధం అంగన్వాడి నాయకురాలు ధర్నా నిర్వహించి అనంతరం వారికి వినతి పత్రం ఇవ్వడం జరిగినది.అనంతరం వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పేదగర్భిణీలు,బాలింతలు,చిన్నపిల్లలకు అంగన్వాడీవర్కర్లు,హెల్పర్లు, మినీవర్కర్లు, అనేక సేవలు అందిస్తున్నామని,అంగన్వాడీ సెంటర్ల నిర్వహణకు రకరకాల పెట్టుబడులు పెట్టి సెంటర్లు నిర్వహిస్తున్నామని,పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 2019 సంవత్సరం నుండి అంగన్వాడీలకు వేతనాలు పెరగలేదు.అంగన్వాడీలకి వేతనాల పెంపు తదితర సమస్యల పరిష్కారం కొరకు 42రోజుల పాటు చారిత్రాత్మక సమ్మె నిర్వహించాము అప్పుడు సమ్మె ముగింపు సందర్భంగా అంగన్వాడీలకు 2024సంవత్సరం జూలై లో వేతనాలు పెంచుతాము సమ్మెను నిర్మించాలని తెలిపారు.ఇతర సమస్యలు పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు.అయినా నేటి వరకు సమస్యలు పరిష్కారం చేయలేదని కావున ఈ క్రింది సమస్యలు పరిష్కారంచేయాలని కోరుతున్నామని అన్నారు.అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26000/-లు ఇవ్వాలని,గ్రాట్యూటీ అమలుచెయ్యాలని,రాష్ట్రంలో ఉన్న మొత్తం మినీ అంగన్వాడి సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్పు చేస్తూ వెంటనే జీవో ఇవ్వాలని,హెల్పర్ల ప్రమోషన్లకు నిర్దిష్టమైన గైడ్లెన్స్ రూపొందించి అమలుచేయాలని,సంక్షేమ పథకాలు అంగన్వాడీలకు అమలు చేయాలని,సాధికారత సర్వేలో ప్రభుత్వ ఉద్యోగులు అనే పదాన్ని తొలిగించాలని,సర్వీసులో ఉండి చనిపోయిన వారికి దహన సంస్కార ఖర్చులకు 20వేలు,వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని,సమ్మెకాలంలో చనిపోయిన వారికి కూడా అమలుచేయాలని,పెండింగ్లో ఉన్న సెంటర్ అద్దెలు,టిఎ బిల్లులు వెంటనే ఇవ్వాలని,అన్నియాప్ల కలిపి ఒకేయాప్ మార్పుచేయాలని, పెండింగ్లో ఉన్న164సూపర్వైజర్ పోస్టులు వెంటనే భర్తీచేయాలని,మెనూచార్జీలు పెంచాలని,ఉచితంగా గ్యాస్ సరఫరా చేయాలని,వేతనంతో కూడిన మెడికల్ లీవ్ కనీసం 3నెలలు ఇవ్వాలని,ప్రీ స్కూల్ బలోపేతం చేయాలని,ప్రీ స్కూల్ పిల్లలకు తల్లికి వందనం పథకాన్ని అమలు చేయాలని,సంవవత్సరాల్లోపు పిల్లలందరూ అంగన్వాడీ సెంటర్లో ఉండాలని జీవో ఇవ్వాలని,ప్రీస్కూల్ పిల్లలకు సాయంత్రం స్నాక్స్ ఇప్పించేలా చూడాలని వారు అధికారులు కోరారు.ఆర్డిఓ,సిడిపిఓ స్పందిస్తూ మీ సమస్యలను జిల్లా అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అనుబంధం అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ పులివెందుల యూనియన్ నాయకులు సలీమా,సుధా, స్వప్న,మమత, శ్రీలత,స్రవంతి, వెంగమ్మ,అపర్ణ,లావణ్య,సుజాత,భారతి,దుర్గ,కళ,మాధవి,రిబిక,శాంతి,పుష్పమని,రామంజనమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలు వద్దు - ఆరోగ్యమే ముద్దు: డివైఎఫ్ఐ




**ప్రొద్దుటూరు రూరల్ ఫిబ్రవరి 17(తెలుగు వెలుగు):** మాదక ద్రవ్యాలు నిర్మూలనకు అందరూ ముందుకు రావాలని ముఖ్యంగా యువత కలసి రావాలని చెడు వ్యసనాలకు బానిసై ఉజ్వల భవిష్యత్తు ను నాశనం చేసుకోవద్దని ప్రొద్దుటూరు డీఎస్పీ భావన తెలిపారు. డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో కడప జిల్లా కమిటీ ముద్రించిన డ్రగ్స్ వద్దు - ఆరోగ్యమే ముద్దు పోస్టర్ ను ప్రొద్దుటూరు డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ భావన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా డీఎస్పీ భావన మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో యువత మత్తు పదార్థాలకు బానిసై తమ బంగారు భవిష్యత్ ను నాశనం చేసుకుంటున్నారని అన్నారు.యువత దేశ భవిష్యత్ కు బాటలు అన్నారు.మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రభుత్వం,పోలీసు యంత్రాంగం కృషి చేస్తుందని ఎవరైనా మత్తు పదార్థాలు వాడినా,అమ్మిన వారిపై కఠిన చర్యలు తప్పవని అన్నారు.ఇటువంటి చైతన్య కరమైన కార్యక్రమాలు నిర్వహిస్తున్న డివైఎఫ్ఐ సంఘం వారికి అభినందనలు తెలిపారు.అనంతరం సీఐటీయూ కార్యదర్శి సత్యనారాయణ, డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు,కార్యదర్శి మేరి కుమార్, విశ్వనాథ్ లు మాట్లాడుతూ యువతను చైతన్య పరిచే కార్యక్రమాలను డివైఎఫ్ఐ ముందు నుండి చేస్తుందని అన్నారు.పోరాటాలు,ఆందోళనలు కాకుండా సేవా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తుందని అన్నారు.డ్రగ్స్ నిర్మూలనకు ప్రభుత్వం,పోలీసు యంత్రాంగం గట్టి చర్యలు చేపట్టాలని యువత కూడా వాటి వైపు వెళ్లకుండా వుండాలని భవిష్యత్ లో విద్యా సంస్థల లో అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహిస్తామని అన్నారు.కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు విజయ్ కుమార్,రాఘవ,ఆటో వర్కర్స్ యునియన్ నాయకులు శేఖర్, డివైఎఫ్ఐ నాయకులు శ్రీను,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యంతో దుమ్ము ధూళి, ట్రాఫిక్‌తో ఇబ్బందులు

**మైదుకూరు ఫిబ్రవరి 17(తెలుగు వెలుగు):** మైదుకూరు పట్టణం గ్రామపంచాయతీ నుండి మున్సిపాలిటీగా మారినప్పటి నుండి ప్రభుత్వ శాఖలైన మున్సిపల్, ఆర్ అండ్ బి, పోలీస్ శాఖ వారి సమన్వయ లోపం, నిర్లక్ష్యంతో మైదుకూరు పట్టణంలోని కడప రోడ్డు లో ప్రజలు, విద్యార్థులు, ప్రయాణికులు దుమ్ము,ధూళి, ట్రాఫిక్ తో చాలా ,ఇబ్బందులు భయాందోళనతో ప్రయాణిస్తున్నారు వెంటనే సమస్య పరిష్కారానికి చర్యలుచేపట్టాలని రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షుడు ఏవీ.రమణ మైదుకూరు మున్సిపల్ అధికారులను కోరారు. ఈ సందర్భంగా రైతు సేవాసమితి నాయకులతో కలిసి రమణ మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యం కారణంగా మైదుకూరు పట్టణంలో ప్రధాన రోడ్డు అయినటువంటి కడప రోడ్లో తారు రోడ్డు నుండి డ్రైనేజ్ వరకు ఉన్నటువంటి ఆర్ అండ్ బి మట్టితో కూడినటువంటి పది నుండి ముప్పై అడుగుల వరకు స్థలాన్ని వ్యాపారులు డ్రైనేజ్ పైనే శాశ్వత కట్టడాలు ఏర్పాటు చేసి తారురోడ్డుపైనే వ్యాపార బోర్డులతో ఆక్రమించడంతో పాటు, తోపుడు బండి వ్యాపారులు కూడా తారు రోడ్డుపైనే వ్యాపారాలు నిర్వహిస్తుండడంతో ఎదురెదురుగా వాహనాలు వచ్చినప్పుడు ఆ రోడ్డులో ప్రయాణిస్తున్నటువంటి పాదచారులు, టూ విలర్స్ వాహనదారులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు మైదుకూరు మున్సిపల్ అధికారులు మిగతా రెండు శాఖలైన ఆర్ అండ్ బి, పోలీస్ శాఖ వారిని సమన్వయం చేసుకొని పై సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని రమణ కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు చొక్కం. సంజీవరాయుడు, కే. రామ్మోహన్, పిండి మిషన్ సుబ్బరాయుడు, షామీర్ భాష తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడి సెంటర్లకు అవసరాల నిమిత్తం

● ఇచ్చిన డబ్బులు వెనక్కి తీసుకోవడం సరైనది కాదు



**కడప రూరల్ ఫిబ్రవరి 17(తెలుగు వెలుగు):** జిల్లాలో అంగన్వాడి సెంటర్ల అవసరాల నిమిత్తం ఒక్కొక్క సెంటర్ కు 3000 వేల రూపాయలు ప్రభుత్వం ఇచ్చిందని తెలిపారు .ఆ డబ్బులను ఐదు రకాల వస్తువులు ఒక శాప, ఒక మార్కరు, ఒక స్టవ్, ఒక చేరు, ఒక చిన్న బోర్డు సప్లై చేసి 3000 వెనక్కి తీసుకోవడం సరైనది కాదని ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు మనోహర్ సిఐటియు నగర అధ్యక్షులు చంద్రారెడ్డిలు ఒక సంయుక్త ప్రకటనలు తెలిపారు. వీటిపైన విచారణ చేయాలని కడప జాయింట్ కలెక్టర్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ముఖ్యంగా ఒక్కొక్క సెంటర్లో ఒక అవసరం ఉంటుందని తెలిపారు. వాటికి భిన్నంగా కామన్ గా సప్లై చేసి అంగన్వాడి వర్కర్లను ఇబ్బంది పెట్టడం సరైనది కాదని తెలిపారు. వీటి వలన అంగన్వాడి వర్కర్లు తీవ్ర ఇబ్బందులు గురి అవుతున్నారని తెలిపారు. అడిగితే బెదిరించడం, మెమోలు ఇవ్వడం, విజిట్ల పేరుతో భయభ్రాంతులకు గురి చేయడం దుర్మార్గం అని తెలిపారు .ఇప్పటికైనా ఇలాంటి అధికారుల పైన విచారణ జరిపించి బాధ్యులపై కఠినంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు .ముఖ్యంగా పీడి కోపరేటివ్ డిపార్ట్మెంట్ అని తెలిపారు. ఉదయ్, రవిలు వున్నారు.

## గీతా గోవిందం సేవా సమితి (ట్రస్ట్) పేద విద్యార్థికి అభయహస్తం

● ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు అన్ని రకాల సహాయ సహకారాలు




**తిరుపతి ఫిబ్రవరి 17(తెలుగు వెలుగు):** పట్టణంలో బీసీ కులానికి చెందిన ఆవుల మునస్వామి యాదవ్ భార్య వెంకటలక్ష్మిల కుమార్తె అయిన ఆవుల మునీశ్వరి యాదవ్ అనే అమ్మాయి ఇంటర్మీడియట్ లో మంచి మార్కులు సాధించి, జేఈఈ మెయిన్స్ లో అత్యున్నత ర్యాంకు సాధించింది. ఆ ర్యాంకుకు గాను అస్సాం రాష్ట్రంలోని ఎన్.ఐ.టిలో ట్రిపుల్.ఈ (బీటెక్) సీటు సాధించింది. అయితే ఆ కుటుంబం చాలా ఆర్థికంగా వెనకబడటంతో కాలేజీ ఫీస్ కట్టలేని పరిస్థితి నెలకొన్నదని, ఆ సమయంలో వారికి స్థానికంగా తిరుపతి పట్టణంలోని ఎస్వీ యూనివర్సిటీలో ప్రొఫెసర్ వరదరాజులు గత కొంతకాలంగా గీతా గోవిందం సేవా సమితి (ట్రస్ట్)లో సభ్యులుగా పనిచేస్తున్నారని తెలుసుకొని, ఆ విద్యార్థిని ప్రొఫెసర్ వరదరాజులును కలిసి, వారి కుటుంబ ఆర్థిక పరిస్థితిని ఆయనకి క్షుణ్ణంగా తెలపడం జరిగింది. అనంతరం ప్రొఫెసర్ వరదరాజులు గీతా గోవిందం ప్రెసిడెంట్ దామోదరం, అదేవిధంగా ట్రస్టు సభ్యులకు తెలియజేశారు. అనంతరం ఆ ట్రస్ట్ సభ్యులు ఆ విద్యార్థిని చదువుకు అయ్యే ఖర్చును సభ్యులు అందిస్తామని ఆ విద్యార్థినికి, వారి తల్లిదండ్రులకు హామీ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా గీతా గోవిందం ట్రస్ట్ ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ ఆ అమ్మాయి చదువుకు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఆ విద్యార్థిని ఇప్పుడు ఫోర్త్ ఇయర్ మరో రెండు నెలల్లో పూర్తి కావస్తుంది. అలాగే చదువుతూ ఎన్.సి.సి లో “సి” సర్టిఫికెట్ పొందింది, క్యాంపస్ సెలక్షన్ లో ఉద్యోగం కూడా పొందడం జరిగిందని గీతాగోవిందం ట్రస్ట్ సభ్యులకు తెలిపింది. తన చదువుకు సహకరించిన గీతాగోవిందం ట్రస్టుకు రుణపడి ఉంటానని, అలాగే రాబోయే రోజుల్లో తన వంతు సహాయ సహకారాలు ఆ ట్రస్టుకు అందిస్తానని తెలిపింది. తాను సాధించిన ఉద్యోగానికి ఆనందం వ్యక్తం చేస్తూ, గీతా గోవింద ట్రస్టు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపింది. అనంతరం ట్రస్టు సభ్యులు మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన వారికి పేద విద్యార్థిని, విద్యార్థులకు అన్ని రకాల సహాయ సహకారాలు అందించడానికి గీతాగోవిందం ట్రస్టు సభ్యులు ఎప్పుడూ ముందుంటామని తెలిపారు. అదేవిధంగా ఆర్థికంగా వెనుకబడిన ప్రతి విద్యార్థి చదువులో రాణించాలనే సంకల్పంతో తోడుగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గీతా గోవిందం ట్రస్ట్ సభ్యులు బాలగురప్ప, వరదరాజులు, కాకులూరు గుణశేఖర్, మధు, బడి ప్రసన్న, బట్ట భాస్కర్, రామచంద్ర, ఉమాపతి, వెంకటేష్, గంగాధర్, ఉమాదేవి, మునిరాం తదితరులు పాల్గొన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్లపై చర్యలు తీసుకోవాలి

- భారత విప్లవ కమ్యూనిస్ట్ పార్టీ ఉభయ జిల్లా కార్యదర్శి గాలి రవిరాజ్



**నంద్యాల ఫిబ్రవరి 17(తెలుగు వెలుగు):** బండిఆత్మకూరు మండలంలో ఫిల్డ్ అసిస్టెంట్లు ఇస్తాను సారంగా వ్యవహారిస్తూ కూలిలను వేదిస్తున్నారని వారికి సరైన సాకర్యాలను కల్పించడంలో పూర్తిగా విఫలమైయారని భారత విప్లవ కమ్యూనిస్ట్ పార్టీ ఉభయ జిల్లాల కార్యదర్శి గాలి రవిరాజ్ ఆరోపించారు అనంతరం బండిఆత్మకూరు గ్రామం లో ఆయన మాట్లాడతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొందరు ఫీల్డ్ అసిస్టెంట్లు నిర్లక్ష్యం కారణంగా పనిచేసే చోట కూలీలకు టెంట్లు వాటర్ ఏర్పాటు చేయాల్సిఉండగా అలాంటివి ఏర్పాటు చేయడం లో పూర్తిగా విపలమైయ్యారని వారు ఆరోపించారు ఉపాది పనికి కొత్త వారిని తీసుకోవాలనీ వారికి పనులు కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మోతుకుంటున్న వాటికి భిన్నంగా వ్యవహారిస్తూ బండిఆత్మకూరు మండలంలో వున్నా వారితో సరిపెడుతూ లేనివారి పేర్లు పెట్టి దోచుకుంటున్నారు ఇంత తెలిసిన ఉన్నాతాధికారులు మాత్రం పట్టించుకోకపోవడం చాలా విడ్డురంగా ఉందన్నారు ఇకానైనా పి డి గారు కానీ కలెక్టర్ గారు కానీ స్పందించి బండిఆత్మకూరు మండలంలో జరిగే అక్రమాలపై విచారణ జరిపి తప్పు చేసిన ఫిల్డ్ అసిస్టెంట్ లను తొలగించాలని వారు డిమాండ్ చేశారు

## ప్రజల దాహార్తిని తీర్చేందుకు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ఆర్ఓ మినరల్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటు



**కర్నూలు ఫిబ్రవరి 17(తెలుగు వెలుగు):** ఆసుపత్రికి వచ్చే ప్రజల దాహార్తిని తీర్చేందుకు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో అదనంగా రెండు ఆర్ఓ మినరల్ వాటర్ ప్లాంట్ లను ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి టి.జి.భరత్ తెలిపారు.సోమవారం స్థానిక ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని సదరం క్యాంప్, ఓపి విభాగం వద్ద సిఎస్ఆర్ నిధుల కింద 2 లక్షల 60 వేల రూపాయలతో ఏర్పాటు చేసిన రెండు మినరల్ వాటర్ ప్లాంట్ లను రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి వర్యులు టి.జి. భరత్, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రానున్న వేసవి కాలం దృష్ట్యా ఆసుపత్రికి వచ్చే రోగులకు త్రాగు నీటికి ఎలాంటి ఇబ్బంది ఉండకూడదనే ఉద్దేశ్యంతో అదనంగా రెండు మినరల్ వాటర్ ప్లాంట్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఓపి విభాగానికి ప్రతి రోజు 2 వేల మంది రోగులు వచ్చే అవకాశం ఉన్నందున ఓపి విభాగం వద్ద మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.అదే విధంగా సదరం క్యాంప్ లు,సర్జికల్ బ్లాక్, ప్లాస్టిక్ సర్జరీ, బర్న్ వార్డు లకు వచ్చే ప్రజలకు కూడా త్రాగు నీటి ఇబ్బంది లేకుండా ఆర్ఓ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు.

## సిమెంట్ రోడ్డుకు భూమి పూజ

**ప్రొద్దుటూరు ఫిబ్రవరి 17(తెలుగు వెలుగు):** మండలంలోని గోపవరం పంచాయతీ సాయి కుటీర్ రోడ్డులో సోమవారం ఎంజీఎన్ ఆర్ఈఎస్ నిధుల కింద పది లక్షల రూపాయల సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు ప్రొద్దుటూరు శాసనసభ్యులు నంద్యాల వరదరాజుల రెడ్డి భూమి పూజ చేశారు. అనంతరం మాట్లాడుతూ గత ప్రభుత్వం రోడ్లను పూర్తిగా విస్మరించిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రోడ్ల నిర్మాణంపై దృష్టి సారించిందని వివరించారు.మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవ రెడ్డి, పొట్టు లక్ష్మి రెడ్డి, ధనియాల ఈశ్వర్ రెడ్డి, బచ్చల ప్రతాప్, గోపవరం సర్పంచ్ మోసే, ఇటుకల బట్టి గురెడ్డి, మాజీ ఎంపీటీసీ గురు రెడ్డి, ఆవుల రాజారెడ్డి,లతాటి శ్రీనివాస్ యాదవ్ , మాజీ వార్డు మెంబర్ గురివిరెడ్డి, బ్లీచింగ్ పుల్లయ్య, మిట్టీ చంద్రమోహన్ రెడ్డి, హౌసింగ్ బోర్డ్ ఈశ్వర్ రెడ్డి, సుధాకర్ యాదవ్, కుళ్ళు శ్రీనివాసులు,మాజీ ఎంపీటీసీలు మాజీ వార్డ్ మెంబర్లు భారీ సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# కులగణన సర్వేతో ప్రభుత్వం అభాసుపాలు !




ప్రధాని మోడీ బిసి కాదు..ఆయన కులం తరవాత బిసిలో చేరింది...అందుకే మోడీ బిసి అయ్యారు. అందువల్ల ముందునుంచీ ప్రధాని మోడీ బిసి కాదు...ఈ విసయాన్ని ఇటీవల సిఎం రేవంత్ రెడ్డి ప్రస్తావిస్తూ.. అసలు మోడీ బిసియే కాదని సెలవిచ్చారు. ఇప్పుడు మోడీ బిసి అయినంత మాత్రన ఒరిగేదేమీ లేదు. కానందువల్ల వచ్చే నష్టం కూడా లేదు. బిసి కులగణన సందర్భంగా జరుగుతన్న విమర్శలకు సమాధానం ఇచ్చే క్రమంలో తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. నిజానికి రాజకీయాల్లో ఇలాంటి వ్యాఖ్యలే అస్థిరతకు కారణం అవుతాయి. తనకు రాజకీయల లబ్ది జరుగుతుందని భావించే సిఎం రేవం÷– ఈ వ్యాఖ్యలు చేశారు. ఇందులో సందేహం లేదు. దీనిని బిజెపి నేతలు సభజంగానే తిప్పికొట్టారు. సిఎం రేవంత్‌పైనా విరుచుకు పడ్డారు. రాహుల్ కులమేంటో చెప్పాలన్న డిమాండ్ చేశారు. ఇలాంటి వ్యాఖ్యలు ప్రజలకు మేలుచేసేవి ఎంతమాత్రం కాదు. రెచ్చొగట్టే వ్యాఖ్యలతో రాజకీయాలను కలుషితం చేయరాదు. రాజకీయ నాయకులు అసలు విషయం మరచి, పాలనను మరచి ఇలాంటి వ్యాఖ్యలతో కాలక్షేపం చేస్తూ ఉంటారు. నిజానికి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 మాసాలు అవుతోంది. ఈ కాలంలో ఎన్ని మంచి పనులు చేశామో, ఎన్ని చేయలేకపోయామో ఆత్మవిమర్శల చేసు కోవాల్సి ఉంది. అలాగే కులగణనతో జరిగే లాభం అంతకన్నా లేదు. ఎందుకంటే కులగణనతో బిసి రిజర్వేషన్లు ఇచ్చే అధికారం ప్రభుత్వానికి లేదు. అసెంబ్లీలో కులగణన సర్వే ప్రవేశ పెట్టిన ప్రభుత్వం ఓ రకంగా అభాసు పాలయ్యింది. అందుకే మరోమారు రీ సర్వేకు ఆదేశించింది. తొందరపడి సర్వే చేపట్టడం కేవలం రాహుల్‌ను సంతృప్తి పరచే రాజకీయ విన్యాసం తప్ప మరోటి కాదు. రాహుల్ ఆదేశాలను పాటించేందుకే ఉన్నానని సిఎం రేవంత్ రెడ్డి చెప్పారు..కనుక ఈ తతంగం అంతా అందుకోసమే అని వేరుగా చెప్పనక్కరలేదు. ఈ క్రమంలోనే తీవ్ర విమర్శలు రావడంతో కలుగణన రీసర్వే మొదలైంది. ఈనెల 28 వరకు కులగణనలో నమోదు చేసేందుకు ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం అవకాశం కల్పించింది. ప్రజలు మూడంచెల విధానంలో రెండోసారి సర్వే చేస్తోంది సర్కార్. మరోవైపు రీసర్వేపైనా వి విపక్షాలు మర్శలు గుప్పిస్తున్నాయి. చిత్తశుద్ధిలేని సర్వేలు ఎన్నిసార్లు చేసిన బూడిదలో పోసిన పన్నీరే అంటున్నాయి. తెలంగాణలో కులగణన తప్పుల తడక అంటూ విపక్షాలు, బీసీ , ఎస్సీ ఎస్టీ సంఘాల నుంచి విమర్శలు రావడంతో కాంగ్రెస్ ప్రభుత్వం రీ సర్వే చేపట్టింది. కులగణనలో వివరాలు నమోదు చేసుకోనివారంతా ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరుతున్నారు. రెండోసారి సర్వేకోసం మూడంచెల విధానాన్ని అధికారులు అమలు చేస్తున్నారు. ఆన్‌లైన్ తో పాటు ఆఫ్ లైన్‌లోనూ వివరాలు సేకరిస్తున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేశారు. ఈ టోల్ ఫ్రీ నెంబర్ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పని చేస్తుందని తెలిపారు. ఫోన్ చేసిన వారి ఇళ్లకి వెళ్లి ఎన్యుమరేటర్లు వివరాలు నమోదు చేసుకుంటున్నారు. కులగణనపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఏకంగా బీసీ కమిషన్ రంగంలోకి దిగింది. గతంలో నిర్వహించిన సర్వేలో మొత్తం కోటి 15లక్షల కుటుంబాలకు గాను కోటి12 లక్షల కుటుంబాలు సర్వేలో పాల్గొన్నాయని కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో వెల్లడించింది. కులగణనలో పాల్గనని 3లక్షల 56వేల మంది కోసం రెండోసారి సర్వేకు అవకాశం కల్పించింది. మొత్తంగా సర్వే అభాసు పాలయ్యింది. పరస్పర విమర్శలు మిగిలాయి. మోడీ కులంతో పాటు, రాహుల్ కులం గురించి కూడా విమర్శలు రావడం చూస్తున్నాం. ఇకపోతే పాలనా పగ్గాలు చేపట్టిన తరవాత కాంగ్రెస్ పెద్దలను ప్రసన్నం చేసుకోవడంలోనే రేవంత్ రెడ్డి కాలం గడిచి పోతోంది. ఢిల్లీ ప్రదక్షిణలకే సమయం సరిపోవడం లేదు. ఢిల్లీ నేతలు కూడా తరచూ తిప్పించుకునే పనిని మానడం లేదు. ఇకపోతే మంత్రులు ఎవరికి వారు యమునాతీరే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. సిఎం రేవంత్ రెడ్డి పరిస్థితి దినదినగండంగా ఉంది. స్పష్టమైన పనులు చేపట్టలేదు. పాలనలో దూకుడు కనిపించడం లేదు. అందుకే ప్రజల్లో ప్రభుత్వం పట్ల అసంతృప్తి మెల్లగా వ్యాపిస్తోంది. ఇందుకు అనేక కారణాలు ఉన్నాయి. ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ముద్ర పాలనపై ఇంకా పడలేదు. ఎందుకంటే కాంగ్రెస్ 15 నెలల పాలనలో ఏం జరిగిందో చెప్పడానికి పెద్దగా ఏమీ లేదు. కనీసం రేషన్ కార్డుల సంస్కరణలు జరగేలదు. కిలో బియ్యం ధరలను పెంచలేదు. ఖర్చులను తగ్గించుకోవడం లేదు. రాజకీయ విమర్శలు, ప్రతి విమర్శలతో ప్రజలను ఎంతోకాలం నమ్మించలేమని కాంగ్రెస్ నేతలు తెలుసుకుంటే మంచిది. బిసి కులగణన లాంటిది హడావిడిగా అమలు చేయడం వల్ల కాంగ్రెస్ ప్రభుత్వం అభాసుపాలవుతోంది. రైతురుణ మాఫీ వల్ల లాభం కన్నా విమర్శలే ఎక్కువగా ఉన్నాయి. దాదాపు రూ.25వేల కోట్ల మేర రుణమాఫీ చేసినా ఆశించిన రాజకీయ ప్రయోజనం నెరవేరలేదు. రైతు రుణ మాఫీ చేసి కూడా విమర్శలు ఎదుర్కొంటున్నారు. రైతులు కూడా సంతృప్తిగా లేరు. రేషన్ కార్డుల పంపిణీ వ్యవహారంలో, ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తు స్వీకరణలో కూడా సరైన కసరత్తు సక్రమంగా జరగలేదు. ఇందిరమ్మ ఇళ్లు ఎన్ని నిర్మించాలనే విషయంలో కూడా నేతల్లో స్పష్టత లేదు. దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలంటే సాధ్యమా అన్నది ఆలోచన చేయడం లేదు. పేదలకే రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు అన్న ధృడవైఖరి కొరవడింది..మొత్తం మీద రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఆశించిన మేర పనిచేయడం లేదన్న అభిప్రాయం వ్యాపిస్తోంది. ఈ వ్యతిరేక భావనను మొగ్గలోనే తొలగించని పక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వం మరింత అప్రతిష్ఠపాలవుతుంది. కేంద్రంలోని కాంగ్రెస్ అధిష్టానం కూడా స్పష్టమైన నిర్ణయాలు ప్రకటించాలి. అదేపనిగా నేతలను ఢిల్లీకి పిలించుకుని కాలక్షేపం చేసే ప్రయత్నాలు మానుకోవాలి. లేకుంటు కాంగ్రెస్ మారదన్న ధృడవైరికి ప్రజలు రాగలరు.

## హర్వర్డ్ వర్సిటీ ర్యాపిడి ఫైర్ ఇంటర్వ్యూ

**• అసక్తికరంగా సమాధానం ఇచ్చిన నీతా అంబానీ**



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి17:** రిలయన్స్ ఫౌండేషన్ ఛైర్‌పర్సన్ నీతా అంబానీ ర్యాపిడ్ ఫైర్‌లో అడిగిన ఓ ప్రశ్నకు ఆసక్తికర సమాధానం ఇచ్చారు. ఆమె ఇచ్చిన రిప్లైతో వీక్షకులు చిరునవ్వులు చిందించారు.వారాంతంలో నీతా అంబానీ హార్వర్డ్ ఇండియన్ కాన్ఫరెన్స్ 2025లో పాల్గొన్నారు. ఈసందర్భంగా జరిగిన ర్యాపిడ్ ఫైర్ ఇంటర్వ్యూలో కొన్ని ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. ప్రధాని మోద, ముకేశ్ అంబానీ వీరిలో మీకు ఎవరు గొప్ప అని అడగ్గా.. 'ప్రధాని నరేంద్రమోదీతో దేశానికి చాలా మంచి జరుగుతోంది. నా భర్త ముకేశ్ అంబానీతో మా ఇంటికి మంచి జరుగుతోంది' అని జవాబిచ్చారు. ఆమె ఇచ్చిన సమాధానంతో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నవారంతా చిరునవ్వులు చిందించారు. తెలివైన సమాధానం ఇచ్చారంటూ చప్పట్లతో అభినందించారు. అమెరికాలోని హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో ఈనెల 15, 16 తేదీల్లో నిర్వహించిన ప్రతిష్ఠాత్మక వార్షిక భారత సదస్సులో నీతా అంబానీ కీలకోపన్యాసం చేశారు. భారత వాణిజ్యం, విధానాలు, సంస్కృతి వంటి అంశాలపై మాట్లాడారు. ఆధునిక ప్రపంచంలో భారత కళలు, సంస్కృతిలోని వివిధ కోణాలు.. అవి పోషించే గణనీయమైన పాత్రపై చర్చించారు.ఈ సందర్భంగా నీతాకు అమెరికాలో అరుదైన గౌరవం లభించింది. దాతృత్వ, సామాజిక సేవా కార్యక్రమాలతో గ్లోబల్ ఛేంజ్ మేకర్‌గా నీతా అంబానీ నిలుస్తున్నారని మసాచుసెట్స్ రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది. ఇందుకు గాను బోస్టన్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రతిష్ఠాత్మకమైన గవర్నర్ ప్రశంసాపత్రాన్ని నీతా అంబానీకి ఆ రాష్ట్ర గవర్నర్ మౌరా హీలీ అందజేశారు.




## అదానీపై అమెరికా దర్యాప్తు లేనట్టే!

అదానీ గ్రూపు కంపెనీ గ్రీన్ ఎనర్జీలో అక్రమంగా 3 బిలియన్ డాలర్లకు పైగా రుణాలు, బాండ్లను సేకరించిందని గత ఏడాది నవంబరులో వచ్చిన ఆరోపణలు తీవ్ర సంచలనం కలిగించిన సంగతి తెలిసిందే. సౌర విద్యుత్ కాంట్రాక్టుల కోసం ఆంధ్రా, ఒడిశా, తమిళనాడు, చత్తీస్‌గఢ్, జమ్మూకశ్మీర్ రాష్ట్రాల అధికారులకు అదానీ గ్రీన్ ఎనర్జీ సంస్థ రూ. 2100 కోట్లు లంచాలుగా ఇచ్చిందని ఈ అక్రమాలను గత ఏడాది నవంబరులో జో బైడెన్ అధ్యక్షుడుగా ఉన్నప్పుడు అమెరికా న్యాయశాఖ గుర్తించింది. న్యూయార్క్ ఫెడరల్ ప్రాసిక్యూటర్లు ఈమేరకు అభియోగాలు మోపడంతో గౌతమ్ అదానీ, ఆయన బంధువు సాగర్ అదానీ, మరో ఏడుగురిపై కేసులు కూడా నమోదయ్యాయి.ఈ వ్యవహారంలో అమెరికాలోని ఫారెన్ కరెప్ట్ ప్రాక్టీసెస్ యాక్ట్ (ఎఫ్‌సిపిఎ) ఉల్లంఘన జరిగినట్టు అమెరికా ఏజెన్సీలు ప్రకటించాయి. ఈ ఆరోపణలు రుజువైతే అదానీ గ్రూపులోని సంబంధిత నిందితులు శిక్షను అనుభవించాల్సి ఉంటుం ది. కానీ డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టాక ఏ చట్టం కింద అదానీని ప్రాసిక్యూట్ చేయాల్సి ఉందో ఆ చట్టం అమలునే డొనాల్డ్ ట్రంప్ నిలిపివేశారు. దీని వెనుక ట్రంప్‌తో మోడీకి ఉన్న మైత్రి కారణం కావచ్చని ఆరోపణలు కూడా వస్తున్నాయి. సరిగ్గా ప్రధాని మోడీ అమెరికా పర్యటనకు బయలుదేరే ముందే ఈ పరిణామాలు చోటు చేసుకోవడం మరిన్ని అనుమానాలకు దారితీస్తోంది. ట్రంప్‌తో భేటీ సందర్భంగా అదానీ వ్యవహారం ప్రస్తావనకు వచ్చిందా? అన్న ప్రశ్నకు భారత ప్రధాని నరేంద్ర మోడీ ఇలాంటి వ్యక్తిగత స్థాయి అంశాలు చర్చించబోరని కూడా సమాధానం ఇచ్చారు. 'భారత్ ఓ ప్రజాస్వామ్య దేశం, వసుధైక కుటుంబం అనేది మా సంస్కృతి. ప్రపంచం మొత్తం మా కుటుంబం అనుకొంటాం. ప్రతి భారతీయుడిని మా వాడిగానే భావిస్తాం. ఇద్దరు దేశాధినేతలు ఎప్పుడూ వ్యక్తిగత స్థాయి అంశాలను చర్చించరు' అని అదానీ వ్యవహారంపై ఎటూ తేల్చకుండా తెలివిగా దాట వేశారు. దీనిపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్, ప్రధాని తన స్నేహితుడిని కాపాడుకుంటున్నారని ఆరోపించారు. మిత్రుడి జేబు నింపడం మోడీకి జాతి నిర్మాణం అవుతుంది.అప్పుడు లంచాలు ఇవ్వడం, జాతి సంపదను దోచుకోవడం, వ్యక్తిగత అంశాలుగా మారిపోతాయి' అని రాహుల్ ఎద్దేవా చేయడం ఈ సందర్భంగా గమనార్హం. మరోవైపు అదానీ స్కామ్ జో బైడెన్ అధికారంలో ఉన్నప్పుడు బయటపడింది కాబట్టి, జో బైడెన్ పాలనంటే ఎప్పుడూ అగ్గిమీద గుగ్గిలం అయ్యే ట్రంప్ ఈ వ్యవహారాన్ని పక్కనపెట్టే అవకాశం ఉంది. మరోవైపు అదానీపై జో బైడెన్ కార్యవర్గ వైఖరిని తప్పుపడుతూ ఆరుగురు చట్టసభ్యులు అటార్నీ జనరల్ పామ్‌బోండీకి లేఖలు రాయడం చర్చనీయాంశంగా మారింది. ఇవన్నీ గమనిస్తుంటే అదానీ గ్రూపు ఒక విధంగా దోషత్వం నుంచి పునీతులైనట్టు కనిపిస్తోంది. ఇక చట్టాల సంగతి ఎలా ఉన్నా పాలకుడు మనవాడైతే ఆ చట్టాలు చట్టుబండలుగా మారతాయనడానికి అదానీ వ్యవహారం ఒక ఉదాహరణ.దీనికి సాక్షంగా అమెరికాలో విదేశీ అవినీతి కార్యకలాపాల చట్టం (ఎఫ్‌సిపిఎ 1977) అమలును నిలిపివేయడం చెప్పుకోదగిన అంశం. ఇక భారత ప్రభుత్వం కూడా అదానీపై వల్లమాలిన అవ్యాజ ప్రేమను ఒలకబోస్తోంది. అదానీకి చెందిన సౌరవిద్యుత్ ప్రాజెక్టుకోసం సరిహద్దు భద్రతా నిబంధనలనే మార్చి వేసింది. రక్షణ శాఖ నిబంధనల ప్రకారం దేశసరిహద్దు నుంచి 10 కిలోమీటర్ల పరిధిలో భారీ ప్రాజెక్టులు, నిర్మాణాలు, రోడ్లు నిర్మించరాదు. కానీ అదానీ ప్రాజెక్టు విషయంలో ఈ నిబంధనలన్నీ అటకెక్కిపోయాయి. అదానీపై గతంలో కూడా స్టాక్ మార్కెట్‌ను మోసం చేసి, విదేశాల్లో నెలకొల్పిన డొల్లకంపెనీల ద్వారా తన డబ్బుతో తన షేర్లే కొని వాటి విలువను కృత్రిమంగా పెంచారని, ఆ విధంగా కుబేరుడయ్యారని అదానీ వ్యవహారంపై హిండెన్‌బర్గ్ బయటపెట్టింది. ఈ నివేదిక వెలువడిన వెంటనే అదానీ గ్రూపు షేర్ల విలువ రూ. 19.2 లక్షల కోట్ల నుంచి రూ. 6.8 లక్షల కోట్లకు పడిపోయింది.ఆమేరకు మదుపర్లు భారీగా నష్టపోయినా మార్కెట్ పర్యవేక్షక సంస్థ సెబి అదానీ గ్రూపు ఎలాంటి తప్పు చేయలేదని కితాబిచ్చింది.

## రాష్ట్ర కాంగ్రెస్‌లో అయోమయ పరిస్థితులు ?

**• దీపాదాస్ మున్షీ మార్పు దేనికి సంకేతం • మీనాక్షి నటరాజన్ నియామకం కలసి వచ్చేనా..?**





**హైదరాబాద్,ఫిబ్రవరి17:** తెలంగాణలో కాంగ్రెస్ శ్రేణులను ఏకతాటిపైకి తేవడం, ప్రభుత్వంతో సమన్వయం చేయడంలో కాంగ్రెస్ వ్యవహారాల రాష్ట్ర ఇన్‌ఛార్జి దీపాదాస్ మున్షీ పూర్తిగా విఫలం అయ్యారనే ఆరోపణలు ఉన్నాయి. ఆమె పెద్దగా ప్రభావం చూపలేకపోయార. అలాగే పార్టీ శ్రేణులు కలసి నడిచేలా చేయలేకపోయారన్న అపవాదు ఉంది. ఈ క్రమంలో అనూహ్యంగా అమెను మార్చారు. ఆమె స్థానంలో మీనాక్షి నటరాజన్ ను నియిమించారు. నిజానికి ఇది ఊహించని పరిణామం. ఇకపోతే బిఆర్ఎస్ ప్రభుత్వం అవినీతిలో మునిగిందంటూ విమర్శలు చేస్తున్న సిఎం రేంవత్ , మంత్రులు తమ హయాంలో జరుగుతున్న అవినీతి గురించి పట్టించుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి. అందకే అవినీతి విషయంలో కూడా ప్రభుత్వంపై విమర్శలు మొదలయ్యాయి. కొంత మంది మంత్రులు ఒంటెద్దు పోకడలతో ఉన్నారు. ఇలాంటి వారిని మందలించి దారికితేవడంలో దీపాదాస్ మున్షీ విఫలం అయ్యారు. అలాగే ప్రభుత్వంలో తమకు ప్రాధాన్యం లేకుండా పోతోందని కొందరు శాసనసభ్యులు వాపోతున్నారు. వారు ప్రత్యేకంగా గ్రూప్ మీటింగ్‌లు పెట్టుకుంటున్నారు. ఎమ్మెల్యేలలో నెలకొన్న ఈ భావన అసంతృప్తికి దారి తీయకముందే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మేల్కొనడం మంచిది. అందుకే ముందుగా దీపాదాస్‌పై వేటు పడిందన్న విమర్శా ఉంది. పార్టీ ఫండ్ కోసం తెలంగాణపై ఆధారపడుతున్న కాంగ్రెస్ అధిష్ఠానం ప్రభుత్వ పనితీరు మెరుగుకు మార్గదర్శనం చేయలేని పరిస్థితిలో ఉంది. కర్ణాటక కాంగ్రెస్ నాయకులు చేతులెత్తేయడంతో ప్రతి అవసరానికీ కాంగ్రెస్ అధిష్ఠానం తెలంగాణపై ఆధారపడుతోంది. ఈ కారణంగా ప్రభుత్వంలో అవినీతి పెరగడానికి ఆస్కారం ఏర్పడుతోంది. ఈ క్రమంలోనే పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీని మార్చడం ద్వారా కాంగ్రెస్ అధిష్ఠానం వ్యతిరేక సందేశం ఇచ్చిందని అంటున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా బాలారిష్టాలను అధిగమించలేదన్న భావన విస్తృతంగా ఉంది. ఈ కారణంగా ఎన్నికల ఫలితాల తర్వాత డీలా పడిపోయిన భారత రాష్ట్ర సమితిలో భవిష్యత్తుపై ఆశలు చిగురిస్తున్నాయి. మరోవైపు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడే ప్రమాదం పొంచి ఉండటం కూడా రేవంత్ సర్కార్‌కు సవాలు కానుంది. సుప్రీంకోర్టు ఎలాంటి తీర్పును ఇస్తుందో అన్న ఆసక్తి నెలకొంది. తమకు అనుకూలంగా తీర్పు వస్తుందన్న భరోసాలో బిఆర్ఎస్ ఉంది. సుప్రీం తీర్పు వల్ల ఉప ఎన్నికలు వస్తే ఫలితం ఎలా ఉంటుందోనన్న బెంగ పార్టీ మారిన పదిమంది ఎమ్మెల్యేలలో ఉంది. ఈ కారణంగా వారిలో కొందరు సొంతగూటికి చేరే ఆలోచన చేస్తున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. ఇదే జరిగితే రేవంత్ సర్కార్‌కు నైతికంగా దెబ్బ తినగలదు.. కేటిఆర్ పదేపదే చెబుతున్నట్లుగా ప్రజలు బిఆర్ఎస్ పాలనకోసం ఎదురుచూడడం లేదుగానీ, కాంగ్రెస్ ప్రభుత్వంపై మాత్రం పెదవి విరుస్తున్నారు. ఇకపోతే ఎదురుదాడి చేసే క్రమంలో సిఎం రేవంత్ రెడ్డి చేస్తున్న విమర్శలు లేదా వ్యాఖ్యలు లేనిపోని అనర్థాలను తీసుకుని వస్తున్నాయి.

## పెద్దగట్టు జాతరతో ట్రాఫిక్ ఆంక్షలు

**• హైదరాబాద్-విజయవాడ మధ్య దారి మళ్లింపులు**

**హైదరాబాద్,ఫిబ్రవరి17:** హైదరాబాద్ – విజయవాడ జాతీయ రహదారి మధ్య రాకపోకల సాగిస్తున్న వారు ట్రాఫిక్ హెచ్చరికలు గమనించి పోవాల్సి ఉంది. ఎందుకంటే హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.. సూర్యాపేట జిల్లా దురాజ్‌పల్లి పెద్దగట్టు జాతర సందర్భంగా హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై పోలీసులు ఆంక్షలు విధించారు. లింగమంతుల స్వామి జాతర ఐదు రోజులపాటు జరగనుంది.. ఈ జాతరకు లక్షలాదిమంది భక్తులు తరలివస్తున్నారు. తెలంగాణలో పెద్దగట్టు జాతరగా ప్రసిద్ధికెక్కిన లింగమంతుల స్వామి జాతర ప్రారంభమైంది. రాష్ట్రంలో మేడారం సమ్మక్క–సారలమ్మల జాతర తరువాత రెండవ అతిపెద్ద జాతరగా దీనికి పేరుంది.



యాదవుల ఆరాధ్య దైవం లింగమంతుల స్వామి జాతర ఆదివారం అర్థ రాత్రి కేసరం నుంచి పెద్దగట్టు దేవరపెట్టే రాకతో అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఐదు రోజులపాటు జరగనున్న జాతరకు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా లక్షలాది మంది భక్తులు తరలి వస్తారు. భక్తులు గజ్జెల లాగులు ధరించి, కత్తులు, కటర్లు, డప్పు వాయిద్యాలతో గుట్ట పైకి చేరుకొని మొక్కులు చెల్లించుకుంటున్నారు.. దీంతో జాతర జనసంద్రమైంది.. కాగా.. సూర్యాపేట జిల్లా దురాజ్‌పల్లి పెద్దగట్టు జాతర సందర్భంగా హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై పోలీసులు ఆంక్షలు విధించారు. జాతరకు వచ్చే భక్తులు ఇబ్బందులు లేకుండా ఉండేందుకు జాతీయ రహదారిపై ఆంక్షలు విధించారు. హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు వెళ్లే వాహనాలను నార్కెట్‌పల్లి, నల్లగొండ, మిర్యాలగూడ, కోదాడ మీదుగా విజయవాడకు మళ్లిస్తున్నారు. అలాగే, విజయవాడ నుంచి వచ్చే వాహనాలను కోదాడ, మిర్యాలగూడ, నల్లగొండ, నార్కట్‌పల్లి మీదుగా హైదరాబాద్‌కు మళ్లిస్తున్నారు..

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
మంగళవారం, 18 ఫిబ్రవరి 2025




# రూ. 60 కోట్లు భరణం చెల్లించనున్న చాహల్

టీమిండియా ఆటగాడు యుజ్వేంద్ర చాహల్ గత కొన్ని రోజులుగా వార్తల్లో నిలుస్తున్నాడు. చాహల్ తన భార్య ధనశ్రీ వర్మ నుంచి విడిపోనున్నాడని, పరస్పర అంగీకారంతో విడాకులు తీసుకోవాలని నిర్ణయించుకున్నట్లు తెగ ప్రచారం జరుగుతోంది. అయితే ఈ రూమర్లపై చాహల్ కానీ ధనశ్రీ వర్మ కానీ వారి కుటుంబ సభ్యులు కానీ ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు. ఈ పుకార్లు షికార్లు చేస్తుండగానే ధనశ్రీ వర్మ నుంచి విడాకులు తీసుకోవడానికి యుజ్వేంద్ర చాహల్ రూ. 60 కోట్లు భరణం చెల్లించనున్నాడన్న మరో వార్త నెట్టింట తెగ వైరల్ అవుతోంది. దీనికి సంబంధించి ఇద్దరి మధ్య ఇప్పటికే చర్చలు జరిగాయని, దీని ప్రకారం యుజ్వేంద్ర చాహల్ ధనశ్రీ వర్మకు రూ.60 కోట్లు ఆఫర్ చేసినట్లు తెలుస్తోంది. అయితే చాహల్ ఈ వార్తలను ఇంకా ధృవీకరించలేదు. భర్తతో విడాకుల పుకార్ల మధ్య ధనశ్రీ వర్మ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఒక ప్రకటనను పంచుకుంది. 'గత కొన్ని రోజులు నాకు, నా కుటుంబానికి చాలా కష్టంగా సాగుతున్నాయి. ఆధారం లేని వార్తలు, ఫేక్ పోస్టులతో నా గౌరవాన్ని చెరిపేయడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ పేరు, కీర్తి సంపాదించడానికి నేను చాలా సంవత్సరాలు కష్టపడ్డాను. నా మౌనం నా బలహీనత కాదు. అదే నా బలం. సోషల్ మీడియాలో నెగెటివిటీ స్పీడ్ గా స్ప్రెడ్ అవుతుంది. నేను నిజానికి కట్టుబడాలని ఉండాలనుకుంటున్నాను. విలువలతో ముందుకు సాగాలని అనుకుంటున్నాను. ఎటువంటి ఆధారాలు లేకపోయినా, నిజానికి విలువెక్కువ. "ఓం నమః శివాయ%ౌ%" అని రాసుకొచ్చింది ధన శ్రీ వర్మ.

# బీసీసీఐ నియమ నిబంధలను బై పాస్ చేసిన కోహ్లీ



గతేడాది భారత జట్టు ఆశించిన స్థాయిలో రాణించకపోవడంతో బీసీసీఐ కఠిన నిబంధలను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. అందులో భాగంగా, విదేశీ టూర్లకు భార్యలు, గర్ల్ ఫ్రెండ్స్ ని అనుమతించకపోవడం, అందరూ కలిసి ఒకే బస్సులో ప్రయాణించడం లాంటివి ఉన్నాయి. ప్లేయర్ ఎవరైనా అందరికీ వర్తించేలా ఈ నిర్ణయం తీసుకున్నారు. తాజాగా భారత మాజీ కెప్టెన్, విరాట్ కోహ్లీ.. బీసీసీఐ నియమ నిబంధలను బై పాస్ చేసినట్లు తెలుస్తోంది. శనివారం దుబాయ్ లో చాంపియన్ ట్రోఫీ కోసం అడుగుపెట్టిన టీమిండియా.. ఆదివారం నుంచే ప్రాక్టీస్ సెషన్ మొదలు పెట్టింది. సెషన్ పూర్తయ్యాక, టీమ్ మేనేజర్ నుంచి తనకు కావాల్సిన వంటకాలను తెప్పించుకున్నట్లు తెలుస్తోంది. వ్యక్తిగత సిబ్బంది అంటే స్టైలిస్టులు, భద్రతా సిబ్బంది, చెఫ్ లను బోర్డు అనుమంతించడం లేదు. దీంతో కోహ్లీ.. టీమ్ మేనేజర్ తో మాట్లాడి తనకు కావాల్సిన వంటకాలను తెప్పించుకున్నట్లు సమాచారం. సెషన్ ముగిశాక కొన్ని ప్యాకెట్లతో తన వద్దకు వచ్చిన మేనేజర్ తో మాట్లాడిన కోహ్లీ, ఆ ప్యాకెట్లను తన కిట్ బ్యాగులో పెట్టుకున్నాడు. కోహ్లీ తెలివి తేటలను చూసి నెటిజన్లు వివిధ రకాలుగా కామెంట్లు చేస్తున్నారు. ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీలో కాస్త కఠినమైన గ్రూపులోనే భారత్ ఆడుతోంది. ఈనెల 19న దుబాయ్ లో బంగ్లాదేశ్ తో తొలి లీగ్ మ్యాచ్ ఆడుతుంది. ఆ తర్వాత 23న చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్ తో తలపడనుంది. మార్చి 2 న్యూజిలాండ్ తో ఆఖరి లీగ్ మ్యాచ్ లో అమీతుమీ తేల్చుకోనుంది. ఇక ఈ టోర్నీని భారత్ రెండుసార్లు గెలుపొందింది. 2002లో సంయుక్తంగా శ్రీలంకతో కలిసి నెగ్గగా, 2013లో ఆతిథ్య ఇంగ్లాండ్ ను ఓడించి కప్పును కైవసం చేసుకుంది. అయితే 2017లో ఇంగ్లాండ్ లోనే జరిగిన ఈ టోర్నీలో ఫైనల్లో అనూహ్యంగా పాక్ చేతిలో ఓడి రన్నరప్ తో సరిపెట్టుకుంది. ఈ సారి ఎలాగైనా పాక్ తో లెక్క సరిచేయడంతోపాటు, ముచ్చటగా మూడో సారి టైటిల్ నెగ్గి, రికార్డులకెక్కాలని భావిస్తోంది. భారత పేస్ బౌలింగ్ లో ఈసారి స్పెషలిస్టు పేసర్లు ముగ్గురే బరిలోకి దిగుతున్నారు. మహ్మద్ షమీ తోపాటు కొత్త బంతిని పంచుకోబోయేది అర్షదీప్ సింగేనని మాజీలతోపాటు పలువురు విశ్లేషకులు భావిస్తున్నారు. అనుభవం, బంతిని రెండు వైపులా స్వింగ్ చేయగల నైపుణ్యం అతని సొంతమని పేర్కొంటు న్నారు. మరో పేసర్ హర్షిత్ రానాతో పోలిస్తే అర్షదీప్ కు అనుభవం ఎక్కువ. దీంతో అతడినే టోర్నీలో ఆడించాలని సూచిస్తున్నారు. హైబ్రీడ్ మోడల్లో జరుగుతున్న ఈ టోర్నీలో మిగతా జట్ల మ్యాచ్ లు పాక్ లోని మూడు వేదికలు రావాల్పిండి, కరాచీ, లాహోర్ లో జరుగుతుండగా, భారత్ ఆడే మ్యాచ్ లు మాత్రం దుబాయ్ లో జరుగుతున్నాయి. ఈనెల 20న తొలి లీగ్ మ్యాచ్ లో బంగ్లాదేశ్ తో భారత్ తలపడనుంది.



# అభిమానులను తీవ్ర నిరాశ

**• ఆర్‌సీబీ, ముంబై మధ్య ఒకే ఒక్క మ్యాచ్!**

భారత అభిమానులు ఆతృతగా ఎదురు చూస్తున్న ఐపీఎల్ 2025 సీజన్‌కు కౌంట్ డౌన్ మొదలైంది. మరో నెల రోజుల్లో ఈ మెగా టోర్నీకి తెరలేవనుంది. మార్చి 22 నుంచి మే 25 వరకు ఈ ధనాధన్ లీగ్ జరగనుంది. ఐపీఎల్ 2025 సీజన్‌కు సంబంధించిన షెడ్యూల్‌ను బీసీసీఐ శనివారం ప్రకటించింది. మొత్తం 65 రోజుల పాటు 74 మ్యాచ్‌లు.. అభిమానుల్ని అలరించనున్నాయి. ఐకానిక్ ఈడెన్ గార్డెన్ మైదానం వేదికగా డిఫెండింగ్ ఛాంపియన్స్ కోల్‌కతా నైట్‌రైడర్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) మధ్య జరిగే తొలి మ్యాచ్‌తో ఈ సీజన్‌కు తెరలేవనుంది. అయితే ఈ షెడ్యూల్ ప్రకారం కొన్ని జట్ల మధ్య రెండేసి మ్యాచ్‌లు జరగనుండగా.. మరికొన్ని జట్ల మధ్య ఒక్కో లీగ్ మ్యాచ్ మాత్రమే జరగనుంది. ముఖ్యంగా అత్యంత అభిమాన గణాన్ని సొంతం చేసుకున్న ముంబై ఇండియన్స్, ఆర్‌సీబీ, కేకేఆర్ మధ్య ఒక్కో మ్యాచ్ మాత్రమే జరగనుండటం అభిమానులను తీవ్ర నిరాశకు గురిచేస్తోంది. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో ఆర్‌సీబీ, సీఎస్‌కేలు కూడా ఒక్కోసారి మాత్రమే తలపడనున్నాయి. ఈ రెండు మ్యాచ్‌లు కూడా సన్‌రైజర్స్ హోమ్ గ్రౌండ్‌లో కాకుండా ప్రత్యర్థి టీమ్‌లో ఉండటం అభిమానులకు మింగుడు పడటం లేదు. తమ అభిమాన ఆటగాళ్లు అయిన ధోనీ, కోహ్లీలను చూడలేమా? అని హైదరాబాద్ ఫ్యాన్స్ ఆందోళనకు గురవుతున్నారు. అసలు ఎందుకు ఇలా కొన్ని జట్ల మధ్యే ఒక్కో మ్యాచ్.. మరికొన్ని జట్ల మధ్య రెండు మ్యాచ్‌లను షెడ్యూల్ చేశారనేది తెలుసుకుందాం. ఐపీఎల్ 2022 సీజన్‌లో కొత్తగా గుజరాత్ టైటాన్స్, లక్నో సూపర్ జెయింట్స్ వచ్చి చేరడంతో మ్యాచ్‌ల సంఖ్య పెరిగింది. ఈ 74 మ్యాచ్‌లను డబుల్ రౌండ్ రాబిన్ పద్ధతిలో బీసీసీఐ నిర్వహిస్తోంది. ఇందు కోసం 10 జట్లను బీసీసీఐ రెండు గ్రూపులుగా విభజించింది. ఐపీఎల్ టైటిళ్ల సంఖ్య, ఎన్నిసార్లు ఫైనల్‌కు చేరిందనే విషయం ఆధారంగా 10 జట్లకు సీడింగ్ ర్యాంకుల కేటాయించి రెండు గ్రూపులుగా విభజించారు. గ్రూప్-ఏలో సీఎస్‌కే, కేకేఆర్, ఆర్‌సీబీ, రాజస్థాన్ రాయల్స్, పంజాబ్ కింగ్స్ ఉండగా.. గ్రూప్-బీలో ముంబై ఇండియన్స్, గుజరాత్ టైటాన్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్, ఢిల్లీ క్యాపిటల్స్, లక్నో సూపర్ జెయింట్స్ ఉన్నాయి. తమ గ్రూప్‌లో ఉన్న ప్రత్యర్థి జట్లతో రెండేసి మ్యాచ్‌లు ఆడనుండగా.. ప్రత్యర్థి గ్రూప్‌లోని టీమ్స్‌తో ఒక్కో మ్యాచ్ ఆడనున్నాయి. ఈ క్రమంలోనే గ్రూప్-ఏలో ఉన్న ఆర్‌సీబీ, సీఎస్‌కే.. ప్రత్యర్థి గ్రూప్‌లోని ముంబై ఇండియన్స్ ఒక్కో మ్యాచ్ మాత్రమే ఆడనున్నాయి.

# హార్దిక్ పాండ్యాపై నిషేధం

**• హార్దిక్ పాండ్యా తొలి మ్యాచ్‌కు దూరం**

**• ముంబై ఇండియన్స్ కెప్టెన్‌గా రోహిత్ శర్మ!?**

ఐపీఎల్‌లో భారీ ఫ్యాన్ బేస్ ఉన్న టీమ్స్‌లో ముంబై ఇండియన్స్ కూడా ఒకటి. ముంబై తమ తొలి మ్యాచ్‌ను మార్చ్ 23న చెన్నై సూపర్ కింగ్స్‌తో చెన్నైలోని ఎంఏ చిదంబరం క్రికెట్ స్టేడియంలో ఆడనుంది. అయితే.. ఈ ఐపీఎల్ 2025 ప్రారంభం కాకముందే ముంబై ఇండియన్స్‌కు భారీ షాక్ తగిలింది. అదేంటంటే.. ఆ జట్టు కెప్టెన్ హార్దిక్ పాండ్యాపై నిషేధం విధించారు. అతన్ని ఒక మ్యాచ్ ఆడకుండా బ్యాన్ చేశారు. ఐపీఎల్ 2025లో ముంబై ఇండియన్స్ ఆడబోయే తొలి మ్యాచ్‌కు హార్దిక్ పాండ్యా దూరం కానున్నాడు. అదేంటి ఇంకా సీజన్ స్టార్ట్ కాకుండానే నిషేధం ఏంటి? అసలు పాండ్యా ఏం తప్పు చేశాడని అనుకుంటున్నారా? గతేడాది అంటే 2024 ఐపీఎల్ సీజన్ సమయంలో హార్దిక్ పాండ్యా చేసిన తప్పే ఇప్పుడు అతనిపై నిషేధానికి కారణం అయ్యింది. ఐపీఎల్ 2024 సందర్భంగా ముంబై గ్రూప్ స్టేజ్‌లోనే ఇంటి ముఖం పట్టిన విషయం తెలిసిందే. కనీసం ప్లే ఆఫ్స్ కూడా చేరలేదు. అయితే తమ చివరి గ్రూప్ స్టేజ్ మ్యాచ్‌ను లక్నో సూపర్ జెయింట్స్‌తో ఆడింది ముంబై ఇండియన్స్. ఆ మ్యాచ్‌లో ముంబై స్లో ఓవర్ రేట్‌ను నమోదు చేసింది. దీంతో ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా మ్యాచ్ ఫీజులో 30 శాతం, మిగతా ఆటగాళ్ల మ్యాచ్ ఫీజులో 12 శాతం కోత విధించారు. అయితే ఈ స్లో ఓవర్ రేట్ అనేది ఆ సీజన్‌లో ముంబై ఇండియన్స్ మూడో సారి చేయడంతో ఆ జట్టు కెప్టెన్‌పై ఒక మ్యాచ్ నిషేధం విధించారు. అయితే.. అప్పటికే ముంబై ఇండియన్స్ ఆ సీజన్‌లో అన్ని మ్యాచ్‌లు ఆడేయడంతో వచ్చే సీజన్ అంటే ఐపీఎల్ 2025 సీజన్ తొలి మ్యాచ్‌ను ఆడకుండా బ్యాన్ విధించారు ఐపీఎల్ నిర్వాహకులు. సో ఇలా హార్దిక్ పాండ్యా ఐపీఎల్ 2025 ఫస్ట్ మ్యాచ్‌కే దూరం కానున్నాడు. మరి పాండ్యా లేకుంటే ముంబై ఇండియన్స్‌కి తొలి మ్యాచ్‌లో కెప్టెన్ ఎవరు వ్యవహరిస్తారనే డౌట్ రావొచ్చు. ముంబైని ఐదు సార్లు ఛాంపియన్‌గా నిలిపిన మాజీ కెప్టెన్ రోహిత్ శర్మకే ఆ బ్యాధతలు అప్పగిస్తారనే టాక్ ఉన్నప్పటికీ.. అందుకే రోహిత్ ఒప్పుకుంటాడా? లేదా? అన్నది కీలకం. ఇక జస్ప్రీత్ బుమ్రా, సూర్యకుమార్ యాదవ్ వీరిద్దరిలో ఒకరికి ఆ ఒక్క మ్యాచ్ కోసం కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించే ఛాన్స్ ఎక్కువగా ఉంది. చూడాలి మరి ముంబై ఇండియన్స్ యాజమాన్యం ఎవరికి ఆ బాధ్యతలు అప్పగిస్తుందో.




# జియో, హాట్ స్టార్‌లలో ఛాంపియన్స్ ట్రోఫీ

**- ఉచితంగా మ్యాచ్‌లను వీక్షించే అవకాశం**

ఛాంపియన్స్ ట్రోఫీ-2025 ప్రారంభానికి కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. ఈ టోర్నమెంట్ బుధవారం (ఫిబ్రవరి 19) ప్రారంభమై మార్చి 9 వరకు కొనసాగుతుంది. ఈ టోర్నమెంట్‌లో తొలి మ్యాచ్ పాకిస్తాన్ వర్సెస్ న్యూజిలాండ్ మధ్య జరగనుంది. ఇక ఫిబ్రవరి 20 నుంచి టీమిండియా మ్యాచ్ లు ప్రారంభం కానున్నాయి. ఈ మ్యాచ్‌లో టీం ఇండియా ప్రత్యర్థి బంగ్లాదేశ్. ఈ మ్యాచ్‌కు దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం ఆతిథ్యం ఇవ్వనుంది. ఇక భారత జట్టు తన రెండో మ్యాచ్ చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్ తో ఆడనుంది. ఈ హై-వోల్టేజ్ మ్యాచ్ ఫిబ్రవరి 23న జరుగుతుంది. ఈ మ్యాచ్ కూడా దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియంలోనే జరుగుతుంది. టీం ఇండియా తన చివరి లీగ్ మ్యాచ్‌లో న్యూజిలాండ్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్ మార్చి 2న దుబాయ్‌లో జరుగుతుంది. అంటే తొలి రౌండ్‌లో టీమిండియా దుబాయ్‌లో మూడు మ్యాచ్‌లు ఆడనుంది. దీని తర్వాత, టీం ఇండియా సెమీఫైనల్స్, ఫైనల్‌కు చేరుకుంటే మరో రెండు మ్యాచ్‌లు ఆడనుంది. కాగా ఈసారి ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్‌లను ఈ సారి భారత్‌లో జియో, హాట్ స్టార్ నెట్?వర్క్ ప్రసారం చేయనున్నాయి. ఇందులో భాగంగానే టీవీల్లో స్టార్ స్పోర్ట్స్, స్పోర్ట్స్ 18 ఛానెల్స్‌లో ప్రసారం కానున్నాయి. తెలుగు, ఇంగ్లిష్, హిందీ, మరాఠీ, బెంగాలీ, భోజ్ పురి, తమిళం, కన్నడ వంటి 8 భాషల్లో ప్రసారం కానున్నాయి. స్టార్ స్పోర్ట్స్, స్పోర్ట్స్ 18 ఛానెల్‌లలో హిందీ, తమిళం, తెలుగు, కన్నడ భాషల్లో లైవ్ మ్యాచ్ లు చూడవచ్చు. ఇక డిజిటల్ స్ట్రీమింగ్ విషయానికి వస్తే.. ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచు లను జియోస్టార్‌లో వీక్షించవచ్చు. గతంలో జియో టీవీ, హాట్ స్టార్ యాప్స్ లలో ఉచితంగా మ్యాచ్‌లను వీక్షించే అవకాశం ఉండేది. అయితే ఇప్పుడు జియో, హాట్‌స్టార్ రెండూ కలిసి జియోస్టార్‌గా మారింది. ఈ నేపథ్యంలో ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచులను చూడాలంటే కచ్చితంగా సబ్‌స్క్రిప్షన్ తీసుకోవాల్సిందే. అంటే టీవీలో మాత్రమే మ్యాచ్‌లను ఉచితంగా వీక్షించవచ్చన్నమాట.

తెలుగు-వెలుగు

# రెడ్ చీరలో అదరగొడుతున్న దేత్తడి హారిక..



దేత్తడి హారిక.. ఈ చిన్నదాని గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. యూట్యూబ్ స్టార్ గా తెలుగు రాష్ట్రాల్లో మంచి క్రేజ్ సొంతం చేసుకుంది ఈ ముద్దుగుమ్మ. తెలంగాణ యాసలో మాట్లాడుతూ.. యూట్యూబ్ లో అందరికీ ఇచ్చిపడేసే వీడియోలతో నెట్టింట బాగా పాపులర్ దేత్తడి హారిక. సోషల్ మీడియా ద్వారా వచ్చిన క్రేజ్ తో ఈ చిన్నది బిగ్ బాస్ గేమ్ షోలో అవకాశం అందుకుంది. నాగార్జున హోస్ట్ గా చేసిన బిగ్ బాస్ సీజన్ 4లో కంటెస్టెంట్ గా పాల్గొంది. హౌజ్‌లో తనదైన అల్లరి పనులతో టాప్ 5లో నిలిచి అందరి దృష్టిని ఆకర్షించింది. తాజాగా తన ఇంస్టాగ్రామ్ అకౌంటులో కొన్ని ఫొటోస్ షేర్ చేసింది ఈ భామ. 9 సెప్టెంబర్ 1997న తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో ఓ హిందూ కుటుంబంలో జన్మించింది అందాల తార అలేఖ్య హారిక. ఈ బ్యూటీకి వంశీ కార్తీక్ అనే ఒక సోదరుడు కూడా ఉన్నాడు. సోషల్ మీడియాలో ఈ చిన్నదాన్ని ఫాలో అయ్యేవారి సంఖ్య ఎక్కువే.. హైదరాబాద్ లోని ఓ పాఠశాలలో స్కూలింగ్ విద్య పూర్తిచేసింది. మెహదీపట్నంలో ఉన్నసెయింట్ ఆన్స్ కళాశాల నుంచి బ్యాచలర్ అఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ నుంచి డిగ్రీ పట్టా పొందింది ఈ వయ్యారి భామ. అలేఖ్యకు చిన్నప్పటి నుంచి డ్యాన్స్‌పై మక్కువ ఎక్కువ. చిన్నప్పటి నుంచి కొరియోగ్రాఫర్ కావాలని కోరిక. 2015లో ఆమె హైదరాబాద్‌లోని అమెజాన్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో ఎగ్జిక్యూటివ్‌గా చేరారు. అలేఖ్య దాదాపు మూడు సంవత్సరాలు అక్కడ పని చేసింది. ఆతర్వాత సోషల్ మీడియాలో పాపులర్ అయ్యింది. కొన్ని సినిమాల్లోనూ నటించింది. అలాగే ప్రైవేట్ ఆల్బమ్స్ లోనూ నటించింది దేత్తడి హారిక.

# రెండో సినిమా పాన్ ఇండియా హీరోతో దూసుకెళ్తున్న ప్రీతి ముకుందన్



టాలీవుడ్ ను కొత్త అందాలు పలకరిస్తున్నాయి. అలా టాలీవుడ్‌కు పరిచయమైన భామే ప్రీతి ముకుందన్. ఈ చిన్నది ఇటీవలే టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చి మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడు పాన్ ఇండియా సినిమాలో నటిస్తుంది. ఇప్పుడు కన్నప్ప సినిమాతో మరోసారి ప్రేక్షకులను కవ్వించనుంది ప్రీతి ముకుందన్మంచు విష్ణు హీరోగా నటిస్తున్న కన్నప్ప సినిమా పాన్ ఇండియా మూవీగా ప్రేక్షకుల ముందుకు రానుంది. మొన్నామధ్య కన్నప్ప సినిమాలో నెమలి పాత్రలో ప్రీతి ముకుందన్ నటిస్తుందని అనౌన్స్ చేస్తూ ఓ అందమైన పోస్టర్ వదిలారు. ప్రీతి ముకుందన్ టీవీ షోలో నృత్య ప్రదర్శనలలో తన కెరీర్ ను ప్రారంభించింది. ప్రీతి ముకుందన్ మొదటి మ్యూజిక్ ఆల్బమ్ 'ముత్తు ము2' యూట్యూబ్ లో 4.2 మిలియన్లకు పైగా వ్యూస్ సాధించి పేరొందినది. ఆతర్వాత ఈ చిన్నదానికి సినిమా ఆఫర్స్ వచ్చాయి. శ్రీవిష్ణు సరసన 'ఓం భీమ్ బుష్' సినిమాతో హీరోయిన్ గా మారింది.'ఓం భీమ్ బుష్' చిత్రం విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఈ సినిమాలో ప్రీతి ముకుందన్ అందంతో పాటు అభినయంతోనూ ఆకట్టుకుంది. ఇక ఇప్పుడు కన్నప్ప సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా ఈ అమ్మడు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. సోషల్ మీడియాలో అందాల ఆరబోతతో కుర్రాళ్లకు నిద్రపట్టకుండా చేస్తుంది ఈ చిన్నది. తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన ఫోటోలు చుస్తే నోరెళ్లబెట్టాల్సిందే.. ఈ ఫొటోలకు కుర్రాళ్ళు రొమాంటిక్ కామెంట్స్ చేస్తున్నారు.

# ఆ హీరో తెగ ఇబ్బంది పెట్టేవాడు : శ్వేతబసు

మొదటి సినిమాతోనే కుర్రకారును హృదయాల్లో ప్రత్యేక క్రేజ్ తెచ్చుకుంది. కొన్నేళ్లుగా ఆమె తెలుగు సినిమాకు దూరంగా ఉంటోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె తన కెరీర్ గురించి మాట్లాడారు. ఒక తెలుగు సినిమా సెట్‌లో దారుణంగా అవమానించారని అన్నారు. ఆ సెట్‌లో ప్రతిఒక్కరూ శరీరాకృతి విషయంలో ఎంతగానె ఎగతాళి చేశారని చెప్పారు. ఆ మాటలు ఎంతగానో బాధించాయని ఆవేదన వ్యక్తం చేశారు. "నటిగా నేను సంతృప్తిగానే ఉన్నా. నాకు నచ్చిన సినిమాలు చేశాను. ప్రస్తుతం టెలివిజన్ ఇండస్ట్రీలో రాణిస్తున్నాను. కెరీర్ పరంగా ఇబ్బందిపడిన సందర్భాలు కొన్ని ఉన్నాయి. ముఖ్యంగా ఒక తెలుగు సినిమా సెట్‌లో చాలా ఇబ్బందిపడ్డా. హీరోతో పోలిస్తే నేను ఎత్తు తక్కువగా ఉన్నానని సెట్‌లో ఉన్న ప్రతిఒక్కరూ నన్ను ఎగతాళి చ్టేసవారు. హీరో ఆరడుగులు ఉంటే ఈవిడేమో 5 అడుగులు ఉందని కామెంట్ చేసేవారు. ఇక, హీరోతో వచ్చిన సమస్య మరో స్థాయిలో ఉండేది. అతను ప్రతి సన్నివేశాన్ని మార్చేస్తుండేవాడు. గందరగోళానికి గురి చేసేవాడు. రీటేక్స్ ఎక్కువగా తీసుకునేవాడు. నిజం చెప్పాలంటే నాక్కూడా తెలుగు సరిగ్గా రాదు. కానీ, నేను ఏదో ఒకరకంగా డైలాగ్స్ నేర్చుకొని షూట్‌లో నడిపించేదాన్ని. అతను మాత్రం అలా కాదు. మాతృభాష తెలుగే అయినప్పటికీ అతనికి భాషపై పట్టు లేదు కానీ, నన్ను మాత్రం నా కంట్రోల్‌లో లేని నా ఎత్తు గురించి కామెంట్ చేసేవాడు. ఎత్తు అనేది వారసత్వంగా వస్తుంది కదా. దానికి నేనేం చేసేది. నాకు తెలిసి నేను అంత బాధపడిన సెట్ ఏదైనా ఉందంటే అదే" అని శ్వేతా బసు అన్నారు. 11 ఏళ్ల వయసులోనే నటిగా కెరీర్ ప్రారంభించింది శ్వేతా బసు ప్రసాద్. 'మక్డీ' అనే సినిమా ఆమె నటించిన తొలి చిత్రం. 2008లో తెరకెక్కిన 'కొత్తబంగారు లోకం'తో తెలుగులోకి ఎంట్రీ ఇచ్చారు. ఆ సినిమా విజయం తర్వాత 'రైడ్', 'కాస్కో', 'కళవర్ కింగ్', 'ప్రియుడు', 'జీనియస్' వంటి చిత్రాల్లో యాక్ట్ చేశారు. 2018లో విడుదలైన 'విజేత' తర్వాత ఆమె తెలుగు సినిమాల్లో యాక్ట్ చేయలేదు. వెబ్‌సిరీస్‌లు,సీరియళ్లుచేస్తూబిజీగా ఉంది. అప్పుడప్పుడు దర్శకత్వ శాఖలోనూ పని చేస్తుంటుంది.





# ఆ రోజు కోసం ఎదురుచూస్తున్నా : సాయిపల్లవి

ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన మనసులోని కోరికను బయటపెట్టేసింది సహజనటి సాయిపల్లవి. ఆమెకు జాతీయ అవార్డు అందుకోవాలని ఎంతో ఆశగా ఉందట. దానికి బలమైన కారణం కూడా ఉందట. ఆ విషయం గురించి ఆమె మాట్లాడుతూ 'పెళ్లప్పుడు కట్టుకోమని మా మామ్మ నాకు ఓ చీర ఇచ్చింది. అప్పుడు నాకు 21ఏళ్లు. అప్పటికింకా నేను సినిమాల్లోకి ఎంట్రీ ఇవ్వలేదు. అసలు ఆ ఆలోచనే లేదు. పెళ్లి చేసుకునేటప్పుడు కట్టుకుందామని ఆ చీర దాచుకున్నాను. కొనేళ్లకు అనుకోకుండా 'ప్రేమమ్'తో నటిని అయ్యాను. 'ఫిదా'తో మంచి పేరొచ్చింది. ఏదో ఒక రోజు తప్పకుండా ఒక ప్రతిష్టాత్మక అవార్డు కూడా అందుకుంటాననే నమ్మకం వచ్చింది. అందుకే.. జాతీయ అవార్డు అనేది నిజంగా నాకొస్తే.. అప్పుడు మా మామ్మ ఇచ్చిన చీర కట్టుకొని ఆ అవార్డు అందుకోవాలి అని నిశ్చయించుకున్నా. నిజంగా అవార్డు వచ్చినా, రాకపోయినా.. ఆ చీర ధరించే వరకూ ఆ ఒత్తిడి మాత్రం నన్ను వదలదు.' అంటూ చెప్పుకొచ్చింది సాయిపల్లవి. నిజానిక్కూడా ఈ దఫా సాయిపల్లవికి నేషనల్ అవార్డు పక్కా అని పలువురి అభిప్రాయం. 'అమరన్'లోని ఆమె నటనకు తప్పకుండా అవార్డు వస్తుందని చాలామంది నమ్ముతున్నారు. అదే జరిగితే సాయిపల్లవి ఒత్తిడీ తీరుతుంది. అభిమానుల ఆకాంక్షా నెరవేరుతుంది.

# మరో ఘనతను దక్కించుకున్న అలియాభట్

బాలీవుడ్ క్యూట్ బ్యూటీ అలియాభట్‌కు మరో ఘనత సాధించింది. ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రతిభావంతమైన హీరోయిన్ల జాబితాలో రెండో స్థానంలో నిలిచారు. ఇన్‌ఫ్లుయెన్సర్ మార్కెటింగ్ ప్లాట్‌ఫామ్ హైప్ ఆడిటర్ తాజాగా విడుదల చేసిన నివేదికలో అలియా సెకెండ్ ప్లేస్ సొంతం చేసుకుంది. జెన్నిఫర్ లోపెజ్ వంటి అంతర్జాతీయ నాయికలను వెనక్కినెట్టి అలియా టాప్‌లో ఉండడం ప్రత్యేకత సంతరించుకుంది. ఈ సందర్భంగా అభిమానులు ఆమెను విష్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో అలియాకు ఉన్న ఫాలోయింగ్ గురించి తెలిసిందే! ఇన్‌స్టాగ్రామ్‌లో ఆమెను 8 కోట్ల మందికి పైగా ఫాలో అవుతున్నారు. ఎప్పుడూ తన సినిమా, వ్యక్తిగత విశేషాలను అలియా ఫ్యాన్స్‌తో పంచుకుంటుంటారు. ఫొటోషూట్‌లతో ఆకట్టుకుంటారు. గతేడాది కూడా టైమ్స్ మ్యాగజైన్ విడుదల చేసిన '100 మోస్ట్ ఇన్‌ఫ్లూయెన్షియల్ పీపుల్ ఆఫ్ 2024' జాబితాలోనూ చోటు దక్కించుకుంది అలియా. గత ఏడాది ఆమె 'జిగ్రా'తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఆ చిత్రం మిశ్రమ ఫలితాలకు పరిమితమైంది. తాజాగా అలియాకు సంబంధించిన వార్తలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ప్రభాస్, హనురాఘవపూడి కాంబినేషన్‌లో రానున్న ఫౌజీ సినిమాలో అలియా యువరాణి పాత్రలో కనిపించనున్నట్లు టాక్ నడుస్తోంది. నాగ్ అశ్విన్ సినిమాలోనూ ఆమె నటించనున్నట్లు వారలు వస్తున్నాయి. ఈ వార్తలో ఎంత వరకు నిజం ఉంది అనేది అధికారిక ప్రకటన వస్తే తప్ప తెలియదు.



Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656